సాహితీ... గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు

fb.com/vaartha Digital

Published from Guntur, Ongole, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

22-6-2026 సోమవారం సంపుటి: 32 సంచిక: 142 పేజీలు: 12 వెల: 6.50

## సీఫుడ్స్‌లో అమ్మోనియా గ్యాస్ లీక్: ఏడుగురి మృతి

9లో

## సొలిసిటర్ జనరల్‌గా తుషార్ మెహతా పునర్నియామకం

# శత్రువును నిర్జించే 3 భారీ యుద్ధనౌకలు

### నావికాదళంలోకి ప్రవేశపెట్టిన ప్రధాని మోడీ

### పూర్తి స్వదేశీ సాంకేతికతతో రూపకల్పన

### దేశీయ రక్షణ సామర్థ్యానికి నిలువెత్తు నిదర్శనం: ప్రధాని



ఆదివారం కోల్‌కతాలోని శ్యాంప్రకాష్ ముఖర్జీ పోర్టులో మూడు నౌకలను కమిషనింగ్ కార్యక్రమంలో ప్రధాని మోడీ, నేవీ చీఫ్ కృష్ణ స్వామినాథన్, గవర్నర్ రవి, సిఎం సువేందు అధికారి

**కోల్‌కతా, జూన్ 21:** భారత రక్షణ రంగంలో చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆత్మనిర్భర్ భారత్ సంకల్పంతో పూర్తి స్వదేశీ సాంకేతికతతో తయారైన మూడు అత్యాధునిక యుద్ధనౌకలు ఒకేసారి భారత నౌకాదళంలోకి అడుగుపెట్టాయి. దేశీయ రక్షణ సామర్థ్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన ఐఎన్ఎస్ దూనగిరి, ఐఎన్ఎస్ సంశోధక్, ఐఎన్ఎస్ అగ్రయ్ యుద్ధనౌకలను ప్రపంచ హైడ్రోగ్రఫీ దినోత్సవ సందర్భంగా కోల్‌కతాలోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పోర్టులో ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేతుల మీదుగా వైభవంగా కమిషనింగ్ చేశారు. ఈ మూడు నౌకలు యుద్ధ, సర్వే, జలాంతర్గామి నిరోధక కార్యకలాపాల్లో నౌకాదళ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచనున్నాయి. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ బెంగాల్ గడ్డపై ప్రశంసల జల్లు కురిపించారు. భారతదేశ ఆలోచనలకు కొత్త దిశానిర్దేశం చేసి, దేశ పునరుజ్జీవనానికి ఊతమిచ్చిన గొప్ప భూమి బెంగాల్ అని కొనియాడారు. శతాబ్దాలుగా సముద్ర మార్గం ద్వారా భారతదేశాన్ని ప్రపంచంతో అనుసంధానించడంలో ఈ ప్రాంతం కీలక పాత్ర పోషించిందన్నారు. స్వయంసమృద్ధ, సురక్షి తమైన, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో ఇదొక మైలురాయని ఆయన అన్నారు. జూన్ 21న ప్రపంచ హైడ్రోగ్రఫీ దినోత్సవం రోజే, దేశంలోనే అత్యంత అధునాతన హైడ్రోగ్రఫీ నౌక ఐఎన్ఎస్ సంశోధక్‌ను నౌకాదళంలోకి ప్రవేశపెట్టడం ఒక అద్భుతమైన కాకతాళీయమని మోడీ చెప్పుకొచ్చారు. కొన్నేళ్ల క్రితం ఐఎన్ఎస్ విక్రాంత్‌ను జాతికి అంకితం చేసినప్పుడు సముద్ర శక్తిలో భారత్ కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిందని గుర్తుచేశారు. ఐఎన్ఎస్ విక్రాంత్ >>2



ఆదివారం కోల్‌కతాలో జరిగిన యోగా దినోత్సవంలో పాల్గొన్న ప్రధాని మోడీ - '2'లో



ఆదివారం విజయవాడలో జరిగిన యోగా దినోత్సవంలో రామ్‌దేవ్ బాబాతో కలిసి యోగాసనాలు వేసిన సిఎం చంద్రబాబు

# గ్రామాల్లో యోగా మందిరాలు

- సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం
- ఆగస్టు 15 నుంచి రాష్ట్రమంతా సంజీవని
- భారత్ శక్తిని ప్రపంచానికి చాటుతున్న ప్రధాని మోడీ
- తిరుపతిలో యోగాంధ్ర 2027
- అంతర్జాతీయ యోగా దినోత్సవంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్ 21,ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికత, యోగా సాధనతో హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ప్రధాని చొరవతో 190 దేశాల్లో యోగా దినోత్సవం నిర్వహిస్తున్నారని చెప్పారు. ప్రపంచానికి భారత్ విశ్వగురు ప్రపంచానికి మార్గనిర్దేశం చేయగలిగేది భారత్ అని వ్యాఖ్యానించారు. యోగా దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో సిఎం చంద్రబాబు యోగాంధ్ర లోగో ఉన్న చొక్కా ధరించి పాల్గొన్నారు. సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌తో ప్రముఖ యోగా గురు రామ్ దేవ్ బాబా వివిధ ఆసనాలు వేయించారు. ప్రాణాయామం, అనులోమ, విలోమ పద్ధతుల్లో సిఎం చంద్రబాబు >>2



# బోయపాడు చేపల మృతిపై విచారణ జరపండి

### డి.సిఎం పవన్ ఆదేశం

**విజయవాడ జూన్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** అనకాపల్లి జిల్లా బోయపాడు తీర ప్రాంతంలో చేపలు మృతి చెందినట్లు వచ్చిన సమాచారంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాన్ వాకబు చేశారు. ఈ ఘటనపై విచారణ చేపట్టి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఎపి కాలుష్య నియంత్రణ మండల సభ్య కార్యదర్శిని ఆదేశించారు. చేపల మృతికి గల కచ్చితమైన కారణాలను అన్వేసించేందుకు శాస్త్రీయ పరిశోధనలు చేపట్టాలని కాలుష్య నియంత్రణ మండలి, మత్స్య శాఖ అధికారులు, మెరైన్ సైంటిస్టులకు సూచించారు. దీనిపై నిపుణులతో క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. చేపలు మృతి చెందిన ప్రాంతంలో నీటి నమూనాలు, మృతి చెందిన చేపల శాంపిల్స్ సేకరించి ఇప్పటికే పరీక్షల నిమిత్తం పంపారు. సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో విచారణ పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి దిశానిరేద్శం చేశారు. సముద్ర జీవ వైవిద్యంన, పర్యావరణ సమతుల్య పరిరక్షణ, మత్స్యకారుల జీవనపోధి సంరక్షణ. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత అంశాలుగా ముందుకు తీసుకువెళ్తుందని తెలిపారు. బోయపాడు తీరంలో పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తుందని శాస్త్రీయ నివేదికలు అందిన వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



# ప్రశాంతంగా 'నీట్'

### 185 కేంద్రాల్లో పరీక్ష రాసిన విద్యార్థులు

**విజయవాడ, జూన్ 21,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నీట్ యూజీ పునఃపరీక్షకు ఆదివారం ప్రశాంతంగా ముగిసింది.రాష్ట్రవ్యాప్తంగా 27 పట్టణాల్లోని 185 కేంద్రాల్లో నీట్ రీఎగ్జామ్ నిర్వహించారు.. ఈ పరీక్షకు 65,790 మంది అభ్యర్థులు హజరు కావాల్సి ఉంది. అయితే దాదాపు అంతా పరీక్షకు హాజరైనట్లు భావిస్తున్నారు. సాధారణ అభ్యర్థులకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5.15 వరకు, దివ్యాంగ అభ్యర్థులు సాయంత్రం 6.20వరకు పరీక్ష రాసేఅవకాశంకల్పించారు. విజయవాడలో అత్యధికంగా 31 కేంద్రాల్లో నీట్ పరీక్ష నిర్వహించారు.. విశాఖలో18, కర్నూలులో16, గుంటూరులో 14, కాకినాడలో 11 కేంద్రాలు, తిరుపతి, రాజమహేంద్రవరం, నెల్లూరులో 9, కడపలో 8, అనంతపురంలో 7, విజయనగరం, ఒంగోలు, ఏలూరులో 6 చొప్పున నీట్ పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా. అన్ని చోట్ల కట్టుదిట్టమైన ఏర్పాట్లు నడుమ పరీక్ష జరిగింది.

# బ్రహ్మానాయుడుపై మరో కేసు నమోదు

**వినుకొండ రూరల్.21 ప్రభాతవార్త:** అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించిన వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుపై పోలీసులు కేసు నమోదు చేశారు. హైదరాబాదులోని గండిపేటలో నకిలీ పత్రాలు సృష్టించి ఉన్నత అధికారుల సంతకాలు ఫోర్జరీ ప్రభుత్వ నకిలీ జీవోలు సృష్టించి ,సుమారు 1500 కోట్ల విలువైన ,పది ఎకరాల ప్రభుత్వ భూమిని, స్వాహా చేశారని ఆరోపణల నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే, కోర్టులో బ్రహ్మానాయుడుని హాజరపరచగా 14రోజులు రిమాండ్ అనంతరం బ్రహ్మానాయుడుని షర తులతో కూడిన బెయిల్‌పై >>2

# రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్టులు

### నేటి నుంచి కీలకాంశాలపై నివేదికలు విడుదల

### 4 అంశాలపై స్వయంగా రిలీజ్ చేయనున్న సిఎం చంద్రబాబు



ఆదివారం ప్రోగ్రెస్ రిపోర్టుల విడుదలపై మంత్రులు, అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష జరుపుతన్న దృశ్యం

**విజయవాడ, జూన్ 21,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ప్రజా ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రగతి నివేదిక 2024-26పేరుతో విడుదల చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు మంత్రులు, అధికారులను ఆదేశించారు. 2024లో అధికారం చేపట్టిన వెంటనే గత ప్రభుత్వ పాలనలో జరిగిన విధ్వంసంపై ఇచ్చిన 7 శ్వేత పత్రాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టులా ఈ ప్రోగ్రెస్ రిపోర్టులు ఉండాలన్నారు. 7 శ్వేత పత్రాలతో పాటు... మరో 3 ముఖ్యమైన అంశాలపై ప్రోగ్రెస్ రిపోర్టుల విడుదల చేయాలని నిర్ణయించారు. ప్రోగ్రెస్ రిపోర్టుల విడుదలపై మంత్రులు, అధికారులతో క్యాంపు కార్యా లయంలో ఆదివారం ముఖ్యమంత్రి >>2

# సాయికృష్ణ అదృశ్యంపై విచారణకు సిట్

### టీమ్ చీఫ్‌గా ఐజి రవిప్రకాష్

### టాస్క్‌ఫోర్స్ పోలీసుల పాత్రపై దర్యాప్తు బృందం దృష్టి

### మాజీ సిఐ నాగరాజు అరెస్టుకు రంగం సిద్ధం



**విజయవాడ క్రైం,జూన్ 21,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన సాయికృష్ణ అదృశ్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సిఐ నాగరాజు కేసు విచారణ నిమిత్తం ప్రత్యేక సిట్ బృందాన్ని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం టాస్క్‌ఫోర్స్ పోలీసులు సింగ్‌నగర్‌లోని ఆయన నివాసంలో నాగరాజును ప్రశ్నిస్తున్నారు. పలువురు నుండి ఈ బృందం ఇప్పటికే స్టేట్‌మెంట్‌లు రికార్డు చేసింది. సంఘటనకు సంబంధించి పలు కీలకమైన సిసి ఫుటేజిలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. సిట్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. సిట్ చీఫ్‌గా ఐజీ రవిప్రకాష్,సభ్యులుగా పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి,అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్గర్, బాపట్ల జిల్లా అదనపు ఎస్పీ ఎల్.సుధాకర్‌లను దర్యాప్తు అధికారులుగా నియమించారు. ఇదిలా ఉండగా ఇప్పటికే మహిళా స్టేషన్‌ఎసిపి దైవప్రసాద్ ఈ కేసుకు సంబంధించి ఫిర్యాదురాలైన >>2

# ఎగసిన 'కాపు' సెగ!

### ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్

### పవన్ వ్యాఖ్యలపై బొత్స ఫైర్

### పాదయాత్ర చేస్తా: అంబటి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి,జూన్21,ప్రభాతవార్త:** కాపుల కోటలో పాగా వేసేందుకు వైఎస్ఆర్సిపి పావులు కదుపుతోంది.కూటమి 15 ఏళ్ల పాటు పాలన అంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేస్తున్న వ్యాఖ్యలతో రేగుతున్న అలజడిని నుంచి వైసిపి ప్రత్యామ్నాయ వ్యూహం పన్నుతోంది.రానున్న స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఇది మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. అండగా ఉన్న కాపు ఓటు బ్యాంకు కాపాడుకునేందుకు కాపు సామాజిక వర్గ వైసీపీ నేతలు సమయుత్తమవుతున్నారు. అందులో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వెంకటాయపాలెంలో లంచ్ బేటీ నిర్వహించారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆధ్వర్యంలో నిర్వహించిన వైసీపీ కాపు నేతల రౌండ్ టేబుల్ సమావేశం సుదీర్ఘంగా చర్చించింది. అందులో భాగంగా కాపు సామాజిక వర్గానికి సంబంధించి పలు తీర్మానాలను చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాపుసామాజిక వర్గానికి అండగా వుంటామని ప్రకటిస్తూ కూటమి ప్రభుత్వంపై దుమ్మెత్తి పోశారు. భవిష్యత్తు కార్యాచరణను కాపు సామాజిక వర్గ నేతలు ప్రకటించారు.రాష్ట్రంలో మరో రెండు ప్రాంతాల్లో కూడా సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. అందులో భాగంగా తిరుపతి, విశాఖలలో సమావేశాలు నిర్వహిస్తామని ప్రకటించారు. కాపు కార్పొరేషన్ 9000 కోట్లు రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేస్తూనే మరోపక్క సంచలనం రేగిస్తున్న సాయి కృష్ణ అదృశ్యంపై నేరుగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సంఘటనపై సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. టాస్క్ ఫోర్స్ పేరుతో మూడు బృందాలను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుచేసి కాపు సామాజిక వర్గానికి అండగా నిలవాలని సమావేశం తీర్మానించింది. రౌడీలంటూ పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై బొత్స ఫైరయ్యారు. పాలకులు జాగ్రత్తగా మాట్లాడాలని రౌడీ షీట్ >>2

# ఇటు శాంతి.. అటు వార్నింగ్

- అమెరికా, ఇరాన్ మధ్య స్విట్జర్లాండ్‌లో కొనసాగుతున్న శాంతి చర్చలు
- మాట వినకపోతే గట్టి దెబ్బ కొడతానంటూ ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక
- హర్ముజ్‌ను అధీనంలోకి తీసుకొంటామని హుంకరింపు
- మళ్లీ ఉద్రిక్తతలు పెరగడంపై ప్రపంచ దేశాల ఆందోళన





**స్విట్జర్లాండ్, జూన్ 21:** స్విట్జర్లాండ్ వేదికగా అమెరికా, ఇరాన్ మధ్య శాంతి చర్చలు ఒక వైపు కొనసాగుతుంటే, మరోవైపు ట్రంప్ ఇరాన్‌కు తీవ్ర స్థాయిలో వార్నింగ్ ఇచ్చారు. లెబనాన్‌లో ఇరాన్ ప్రాక్సీ హిజ్బుల్లాను వెంటనే ఆపాలని, లేదంటే గత వారం చేసినట్లే, ఈ సారి మరింత తీవ్రంగా ఇరాన్‌ను దెబ్బతీస్తామని హెచ్చరించారు. చర్చలు విఫలమైతే ఇరాన్‌లో విధ్వంసం సృష్టిస్తామని, హార్మజ్‌ను ఆధీనంలోకి తీసుకుంటామని ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. ట్రూత్ సోషల్ మీడియాలో ఆయన ఈ పోస్ట్‌చేశారు. ప్రాంతీయ భద్రత, హోర్ముజ్ జలసంధి, ఇరాన్ అణు కార్యక్రమం, పలు రంగాలలో కాల్పుల విరమణలపై విస్తృత చర్చలు నడుస్తున్న సమయంలో ఈ హెచ్చరికలు రావడం గమనార్హం. ప్రస్తుతం చర్చలు లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడులపైనే ఆధారపడి ఉన్నాయి. ఇరాన్, పాకిస్తాన్, ఖతార్‌లతో జరిగిన చర్చల అనంతరం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మాట్లాడుతూ లెబనాన్‌లో కాల్పులవిరమణ పరిరక్షించేందుకు ట్రంప్ ప్రభుత్వం పురోగతి సాధించిందని, పరిస్థితి ఇప్పటికీ >>2

# టెన్త్ ఉత్తీర్ణులకు సీపెట్‌లో ప్రవేశాలు

**విజయవాడ జూన్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెట్రో కెమికల్స్ ఇంజినీరింగ్, టెక్నాలజీలో మూడేళ్ల వ్యవధి గల డిప్లొమా ఇన్ ప్లాస్టిక్స్ టెక్నాలజీ, డిప్లొమా ఇన్ ప్లాస్టిక్స్ మౌల్డ్ టెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశాలకు అవకాశం కల్పిస్తున్నట్లు సీపెట్ డైరెక్టర్ శేఖర్ తెలిపారు. ఈ కోర్సులకు ఫీజు రియింబర్స్‌మెంట్ సదుపాయం ఉందని కోర్సులు పూర్తి చేసిన వారికి ప్లాస్టిక్స్ రంగంలో బహుళజాతి సంస్థలు, అనుబంధ కంపెనీల్లో ఉద్యోగాలు లభిస్తాయని వెల్లడించారు. నెలకు >>2



మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో యోగాలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము



గువాహటి యోగా కార్యక్రమంలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్



యోగాసనాలు వేస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్




ఆదివారం విజయవాడలో జరిగిన యోగా దినోత్సవంలో రామ్‌దేవ్ బాబా, మంత్రి లోకేష్ యోగాసనాలు తిలకిస్తున్న సిఎం చంద్రబాబు

>> యోగాభ్యాసం చేశారు. అలాగే యోగాభ్యాసంలో భాగంగా వివిధ ఆసనాలను సిఎం చంద్రబాబు సునాయాసంగా వేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఐజిఎం స్టేడియం విద్యార్థి, యువతీ, యువకులతో నిండిపోయింది. వివిధ స్థాయిల్లోని అధికారులు, ఉద్యోగులు, ప్రజలు అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్నారు. యోగాసనాలు వేశారు. ఉదయం ఐదు గంటల నుంచి రామ్ దేవ్ బాబా ప్రజలతో యోగ సాధన చేయించారు. సమాజహితం కోసం బాధ్యతతో వ్యవహరిస్తామని ప్రజలతో సిఎం చంద్రబాబు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రశాంత వాతావరణంలో యోగా గురువు రామ్ దేవ్ బాబాతో కలిసి యోగాభ్యాసం చేయడం ఎన్నటికీ మరువలేం. యోగాకు ప్రపంచస్థాయి గుర్తింపు తెచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు. ప్రధాని మోడీ ప్రపంచానికి భారతదేశ శక్తిని చాటుతున్నారు..దేశాన్ని అగ్రభాగాన నిలుపుతున్నారు. ప్రధాని చొరవతో 190 దేశాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నారు. ప్రపంచానికి భారత్ విశ్వగురు... ప్రపంచానికి మార్గనిర్దేశం చేయగలిగేది భారతదేశం. ఫిజికల్, మెంటల్ ఫిట్ నెస్ పెంచేది యోగానే. యోగాను ప్రజలకు దగ్గర చేసిన రామ్ దేవ్ బాబా కృషి అమోఘం. సాంకేతికత.. ఆధ్యాత్మికత కాంబినేషన్‌తో వెళ్తేనే భవిష్యత్. ఆధ్యాత్మికత, యోగా సాధనతో హెల్తీ, వెల్తీ హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధ్యం. ఆధ్యాత్మికాంధ్రప్రదేశ్ సాధించేందుకు కృషి చేద్దాం."అని ముఖ్యమంత్రి చెప్పారు.ప్రశాంత వాతావరణంలో యోగా గురువు రామ్ దేవ్ బాబాతో కలిసి యోగాభ్యాసం చేయడం ఎన్నటికీ మరువలేను.యోగాకు ప్రపంచస్థాయి గుర్తింపు తెచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు.అన్నారు.పధాని మోడీ ప్రపంచానికి భారత దేశ శక్తిని చాటుతున్నారు... దేశాన్ని అగ్రభాగాన నిలుపుతున్నారు. సాంకేతికత.. ఆధ్యాత్మికత కాంబినేషన్‌తో వెళ్తేనే భవిష్యత్.

# గ్రామాల్లో యోగా మందిరాలు

ఆధ్యాత్మికత, యోగా సాధనతో హెల్తీ, వెల్తీ హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధ్యం.ఆధ్యాత్మికాంధ్రప్రదేశ్ సాధించేందుకు కృషి చేద్దాం.యోగాంధ్ర2025లో విశాఖలో నిర్వహించి రికార్డులు సృష్టించాం.పధాని మోదీ సమక్షంలో గిన్నిస్ రికార్డులు, ప్రపంచ రికార్డులు సాధించాం.
వచ్చే ఏడాది తిరుపతిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తాం.1.33 లక్షల సెంటర్లల్లో కోటి మందికి పైగా యోగా సాధన చేస్తున్నారు. స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల్లో శాశ్వత యోగా మందిరాలు నిర్మిస్తాం.యోగా కార్యక్రమాల పర్యవేక్షణకు జిల్లా, మండల స్థాయి అధికారులను నియమిస్తాం.స్టాండర్డ్ యోగా ప్రోటోకాల్స్ రూపొందించేందుకు నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేస్తాం.యోగాంధ్ర కోసం ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేస్తాం. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాం. రసాయన రహిత ఆహారాన్ని స్వీకరిస్తే అనారోగ్యం దరి చేరదు.రాష్ట్రంలో పచ్చదనాన్ని 50 శాతానికి పెంచుతాం.సంజీవని ప్రాజెక్టును ఆగస్టు 15వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తాం.వైద్య నిపుణులను ప్రజలకు చేరువ చేస్తాం.సంజీవనిలో యోగాను చేరుస్తాం.రోజుకో గంట యోగా, ధ్యానం, ప్రాణాయామం చేయాలి.. ఆస్పత్రికి వెళ్లాల్సిన అవసరమే రాదు. కార్యక్రమం అనంతరం వ్యసన ముక్త భారత ప్రచార యాత్ర వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యోగా ప్రాధాన్యత,ఇతరంశాలను వివరించే సంపుటిని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. పలువురు కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నగర వాసులు పెద్ద ఎత్తున యోగా కార్యక్రమానికి హాజరయ్యారు.

**>>యోగా కోసం ప్రత్యేక పోర్టల్..**

చంద్రబాబు ఈ కార్యక్రమంలో తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ యోగాంధ్ర2025లో విశాఖలో నిర్వహించి రికార్డులు సృష్టించాం. ప్రధాని మోడీ సమక్షంలో గిన్నిస్ రికార్డులు, ప్రపంచ రికార్డులు సాధించాం. నేను 30 ఏళ్ల నుంచి యోగా అభ్యాసం చేస్తాను. ప్రతి రోజూ బిజీగా ఉంటాను.. రకరకాల సమస్యలను ఫేస్ చేయాల్సి వస్తుంది. కానీ యోగాసాధన చేయడం వల్ల అన్ని ఇబ్బందులను అధిగమించగలుగుతున్నాను. టెక్నాలజీకి ఆధ్యాత్మికతత తోడైతే అన్ స్టాపబుల్. నేటి తరం టెక్నాలజీని అడాప్ట్ చేసుకున్నట్టే... యోగాను.. ఆధ్యాత్మికతను అడాప్ట్ చేసుకోవాలి."అని సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో మొత్తం 1.07 కోట్లమంది పౌరులు, 2.5 లక్షల మంది శిక్షకులు యోగాలో పాల్గొన్నందుకు రెండు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ దక్కాయి. వాటిని అధికారులు వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కేంద్రమంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాస వర్మ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర మంత్రులు సత్య కుమార్ యాదవ్, కందుల దుర్గేష్, అచ్చెన్నాయుడు, సవిత, పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మంతెన సత్యనారాయణ రాజు, మున్సిపల్ వ్యవహారాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్, ఆయుష్ డైరెక్టర్ కేవీఎన్ చక్రధర్ బాబు, జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, పతంజలి ఆయుర్వేద సహవ్యవస్థాపకులు ఆచార్య బాలకృష్ణ, వివిధ కార్పొరేషన్స్ చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నగర వాసులు పెద్ద ఎత్తున ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో యోగాసనాలు ఆచరించడంతోపాటు పెద్దఎత్తున కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# అంతా 'యోగముద్ర'లోనే

## ప్రపంచ వ్యాప్తంగా 12వ అంతర్జాతీయ యోగాడే

## కోల్‌కతా వేడుకల్లో పాల్గొన్న ప్రధాని మోడీ

## వివిధ రాష్ట్రాల్లో 'యోగా' చేసిన గవర్నర్లు, సిఎంలు

**న్యూఢిల్లీ,జూన్ 21:** ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించే 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఆదివారం అట్టహాసరంగా జరిగింది. భారత్‌తోపాటు ప్రపంచదేశాల్లోకూడా ఈ 12వ యోగాడేను సంపూర్ణ ఆరోగ్యజీవితానికి యోగా అన్న సందేశంతో నిర్వహించారు. ఐక్యరాజ్యసమితి, టైమ్స్ స్క్వేర్, చైనాలోని బీజింగ్ ఇతర ముఖ్యనగరాల్లోకూడా యోగాడే నిర్వహించారు. అంతేకాకుండా ప్రపంచదేశాల్లోని భారతీయ రాయబార కార్యాలయాల ఆవరణల్లో కూడా 12వ గ్లోబల్ యోగాడేను ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది భారతదేశపు ప్రధాన జాతీయ వేడుకకు పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని చారిత్రక రెడ్ రోడ్ వేదికైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ సభకు స్వయంగా హాజరై, వేలాది మంది ఉత్సాహవంతులైన ప్రతినిధులు, సాధారణ ప్రజలతో కలిసి సామూహిక యోగాసనాల కార్యక్రమంలో పాల్గొన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలతోపాటు గవర్నర్లు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు.
ఈ సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 'ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా' అనే ప్రత్యేక నినాదంతో (థీమ్) నిర్వహించారు. వయసుతో సంబంధం లేకుండా శారీరక చలనశీలత, మానసిక ప్రశాంతత, రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవడంలో యోగా ఎంతగానో దోహదపడుతుందని ఈ సందర్భంగా ప్రధాని నొక్కిచెప్పారు. రెడ్ రోడ్‌పై ఏర్పాటు చేసిన భారీ బహిరంగ వేదిక నుంచి మోడీ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ యోగా అనేది ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని అనుసంధానించే ఒక గొప్ప సామూహిక శక్తిగా ఎదిగిందని కొనియాడారు. మనం 20 ఏళ్ల వయసులో ఉన్నప్పటి కంటే 40 ఏళ్ల వయసు వచ్చేసరికి మరింత శారీరక ఫ్లెక్సిబిలిటీని సాధించడమే మన లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు.
కోల్‌కతా నగరం ఈ ప్రధాన జాతీయ కార్యక్రమానికి ఆతిథ్యం ఇవ్వడం ఇదే తొలిసారి కావడంతో, నగరవ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ వేడుకల సన్నాహకంగా నగరంలో ముందస్తుగా దౌడ్ సే ధ్యాన్ (పరుగు నుండి ధ్యానం వైపు) మారథాన్, డ్రోన్ ప్రదర్శనలు నిర్వహించారు. ముఖ్యంగా గంగానదిపై 500 పడవల్లో ఒకేసారి యోగాసనాలు వేసి గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించేందుకు చేసిన ప్రయత్నం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సహా పలువురు ఉన్నతాధికారులు రాజకీయాలకు అతీతంగా పాల్గొని యోగా విశిష్టతను చాటారు. భారతదేశం ప్రతిపాదించిన ఈ యోగా సంస్కృతి ప్రపంచవ్యాప్తంగా డిజిటల్, భౌతిక రూపాల్లో విస్తరించింది. విదేశాల్లోని దాదాపు 210 భారతీయ దౌత్య కార్యాలయాల సమన్వయంతో అంతర్జాతీయంగా 2,500కి పైగా ప్రధాన నగరాలు, సాంస్కృతిక కేంద్రాలలో యోగా ఉత్సవాలు జరిగాయి. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం కూడా ఈ దినోత్సవాన్ని ప్రత్యేకంగా నిర్వహించింది.
దేశంలోని కర్ణాటక, ఢిల్లీతో పాటు అన్ని రాష్ట్రాల్లోనూ స్వచ్ఛత, ఫిట్‌నెస్ కార్యక్రమాలతో ముడిపెట్టి సామూహిక యోగా సెషన్లను ఏర్పాటు చేశారు. ఖరీదైన పరికరాలు అవసరం లేకుండా, కేవలం శ్వాసపై నియంత్రణ, శారీరక సమతుల్యత ద్వారా ఒత్తిడిని తగ్గించి, నిద్రలేమి సమస్యలను దూరం చేసే యోగా విధానం ప్రస్తుత ఆధునిక వేగవంతమైన ప్రపంచంలో మానవాళికి ఒక సంజీవనిలా మారుతుందని ఆరోగ్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఇదిలా ఉంటే బెంగళూరు జైలులో 4000 మంది ఖైదీలు యోగా డే కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశ సర్వోన్నత న్యాయస్థానంలో కూడా పలువురు న్యాయవాదులు, సిబ్బంది, న్యాయమూర్తులు 12వ అంతర్జాతీయ యోగా డేలో పాల్గొన్నారు. చీఫ్‌జస్టిస్ సూర్యకాంత్‌తోపాటు పలువురు సీనియర్ న్యాయమూర్తులుకూడా యోగాభ్యాసాలుచేసారు. ఆసియా,యూరోప్‌దేశాలు కూడా భారతీయ యోగా సంస్కృతికి ప్రాధాన్యతనిచ్చాయి. జపాన్, చైనా, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో 12వ అంతర్జాతీయ యోగా డేను యోగా ఆచరణాత్మకంగా నిర్వహించడం గమనార్హం.

# మరో కేసు నమోదు

>> విడుదలయ్యారు. శనివారం నరసరావుపేట నుండి వినుకొండ వస్తుండగా వితంరాజుపల్లివద్ద పోలీసులు మాజీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడుని అడ్డుకున్నారు. ఈ సందర్భంలో వైయస్సార్ పార్టీ కార్యకర్తలకు పోలీసులకు కొంత వాగ్వాదం జరిగింది, మాజీఎమ్మెల్యే సుమారు గంటలపాటు అంతరాయం జరిగింది. ఈక్రమంలో బొల్లాపైఅను మతిలేని ర్యాలీ, గుంపులుగుంపులుగా కార్యకర్తలు రోడ్లపైరావడంతో, పోలీసులు కేసు నమోదు చేసి నట్లువినుకొండపట్టణ సిఐ ప్రభాకర్ తెలిపారు.

# సీపెట్‌లో ప్రవేశాలు

>> రూ.18 వేల నుంచి రూ.25 వేల వరకు జీతం అందేలా ఉద్యోగ అవకాశాలను సీపెట్ కల్పిస్తుందని తెలిపారు. పరిమిత సీట్లు మాత్రమే ఉన్నాయని, ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు ఇతర వివరాలకు 93985 35697 నంబరును సంప్రదించాలని సూచించారు.

## వారం - వర్జ్యం

22-06-2026, సోమవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
నిజ జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, ఆరుద్ర కార్తె
అష్టమి మ.3.45
ఉత్తరఫల్గుణి ఉ.10.25
వర్జ్యం : రా.7.21-రా.9.03
దు.మ.12.35-మ.1.27
(2)మ.3.12-సా.4.04
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** స్త్రీ సంతాన విషయమై విశేషంగా శ్రమించి సత్ఫలితాలు సాధిస్తారు. సాంకేతిక విద్యలపై ఆసక్తి. బంధువుల కలయిక.

**వృషభం:** మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు. విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు.

**మిథునం:** అనుకోని ఆహ్వానాలు అందు కుంటారు. దీర్ఘకాలిక సమస్యలు తీర తాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**కర్కాటకం:** సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పొందుతారు. ఋణాలు తీరి ఊపిరి పీల్చుకుంటారు. వాహన సౌఖ్యం.

**సింహం:** శ్రేయోభిలాషుల సూచనమేరకు నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. మీ వారికి సహాయసహకారాలు అందిస్తారు.

**కన్య :** లీజులు, అగ్రిమెంట్లు పొడిగింపునకు ప్రయత్నం చేస్తారు. ఇంటియందు శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది.

**తుల :** ఉద్యోగులు ఉన్నత పదవులు పొందుతారు. పారిశ్రామిక రంగాలలోని వారికి విదేశీ పర్యటనలు పొందుతారు.

**వృశ్చికం:** ప్రయాణాలలో వస్తుభద్రతకు ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వండి. కొన్ని సందర్భాలలో తప్పని వృధా ప్రయాణాలు.

**ధనుస్సు:** రిజిస్ట్రేషన్స్, ఇన్సూరెన్స్, లైసెన్స్‌ల పునరుద్ధరణ వంటివి సజావుగా సాగిపోతాయి. బంధువుల కలయిక.

**మకరం:** కొద్దిపాటి మానసిక ఆందోళనకు గురిచేసినా, ఆచరణలో చెడుఫలితాలను ఇవ్వదు. స్పెక్యులేషన్ మధ్యస్థంగా ఉంటుంది.

**కుంభం:** ముఖ్యమైన జటిలమైన సమస్యలు పరిష్కారమవుతాయి. మీమీద నమ్మకమును, గుడ్‌విల్‌ను ఋజువుచేసుకుంటారు.

**మీనం :** రాజకీయ విభేదములకు ఆస్కార మున్నది, జాగ్రత్తవహించండి. స్వంత విషయములలో ఇతరుల జోక్యమును రానీయకండి. వాహన సౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 3 భారీ యుద్ధనౌకలు

>> కేవలం కొత్త యుద్ధ నౌకలది మాత్రమే కాదని, పెరుగుతున్న భారత స్వావలంబన ప్రయాణం అని ఆయన అభివర్ణించారు. "ఏ దేశానికైతే బలమైన సముద్ర శక్తి ఉంటుందో, ఆ దేశానికి బలమైన ఆర్థిక, వ్యూహాత్మక ప్రభావం ఉంటుంది. ఈ వాస్తవాన్ని భారత్ బాగా అర్థం చేసుకుని, అందుకు తగ్గట్టుగా సిద్ధమవుతోంది," అని మోడీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నేవల్ స్టాఫ్ చీఫ్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్, పశ్చిమ బెంగాల్ గవర్నర్ ఆర్ఎన్ రవి, రాష్ట్ర ముఖ్యమంత్రి సువేందు అధికారి తదితరులు పాల్గొన్నారు. జిఆర్ఎస్ఇ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అయిన కమోడోర్ పిఆర్ హరి (రిటైర్డ్) కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అడ్మిరల్ స్వామినాథన్ తన ప్రసంగంలో, గతంలో నావికాదళానికి అప్పగించిన అదే తరగతికి చెందిన ఫ్రిగేట్ (యుద్ధనౌక)తో పోలిస్తే, ఐఎన్ఎస్ దునగిరి నిర్మాణానికి 33 శాతం తక్కువ సమయం పట్టిందని పేర్కొన్నారు. అలాగే, ఐఎన్ఎస్ అగ్రయ్ వంటి యుద్ధనౌకల నిర్మాణంలో ప్రైవేట్ షిప్‌యార్డ్‌లు పోషించిన పాత్రను ఆయన అభినందించారు.

**మూడు నౌకల ప్రత్యేకతలు**

**దూనగిరి:** ఇది అత్యాధునిక స్టెల్త్ యుద్ధ నౌక. బ్రహ్మోస్ క్షి పణులు, మధ్యశ్రేణి గగనతల క్షి పణి వ్యవస్థ వంటి శక్తిమంతమైన ఆయుధాలు, సెన్సార్లతో దీన్ని తీర్చిదిద్దారు. సుదీర్ఘ సముద్ర కార్యకలాపాలకు అనువుగా, బహుముఖ ఆధిపత్యం ప్రదర్శించేలా దీనిని రూపొందించారు.

**సంశోధక్:** ఇది ఒక భారీ సర్వే నౌక. తీరప్రాంత, లోతైన సముద్ర జలాల్లో హైడ్రోగ్రాఫిక్ సర్వేలు నిర్వహించడానికి, రక్షణ, పౌర అవసరాల కోసం సముద్ర గర్భ డేటాను సేకరించడానికి ఇది ఉపయోగపడుతుంది. అటానమస్ అండర్‌వాటర్ వెహికల్స్, రిమోట్లీ ఆపరేటెడ్ వెహికల్స్ వంటి అధునాతన వ్యవస్థలు ఇందులో ఉన్నాయి.

**అగ్రే:** ఇది అర్నాల తరగతికి చెందిన జలాంతర్గామి విధ్వంసక నౌక. తీరప్రాంత జలాల్లో శత్రు జలాంతర్గాములను గుర్తించి, నాశనం చేసేందుకు దీన్ని రూపొందించారు. తేలికపాటి టార్పెడోలు, స్వదేశీ రాకెట్ లాంచర్లు, అత్యాధునిక సోనార్ వ్యవస్థలు దీని ప్రత్యేకతలు.

# ప్రోగ్రెస్ రిపోర్టులు

>> సమీక్షించారు. రెండేళ్ల క్రితం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, పోలవరం ప్రాజెక్టు, రాజధాని అమరావతి, విద్యుత్ రంగం, శాంతి భద్రతలు, మైనింగ్, ఎక్సైజ్ రంగాలపై ముఖ్యమంత్రి శ్వేత పత్రాలు విడుదల చేశారు. గత ప్రభుత్వంలో విధ్వంసమైన రాష్ట్రాన్ని రెండేళ్లలో వికాసం వైపు ఎలా తీసుకెళ్లింది... రాష్ట్రం అన్ని రంగాల్లో ఎంతలా పురోగతి సాధించింది... వంటి అంశాలను తాజా ప్రోగ్రెస్ రిపోర్టులో పొందుపరచాలని ముఖ్యమంత్రి చెప్పారు. రెండేళ్లలో చాలా శాఖల్లో ఎన్నో మార్పులు తీసుకువచ్చామని, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, గవర్నెన్స్‌లో తెచ్చిన సంస్కరణలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వాన్ని ఎలా గాడిలో పెట్టామో చెప్పడంతో పాటు ఫేక్ న్యూస్‌కు చెక్ పెట్టడమే ప్రోగ్రెస్ రిపోర్టుల ఉద్దేశమన్నారు. నాటి 7 శ్వేత అంశాలతో సహా ఈసారి కొత్తగా డెవలప్మెంట్, గవర్నెన్స్, వెల్ఫేర్ అంశాలపైనా రిపోర్టులు విడుదల చేయాలని సిఎం స్పష్టం చేశారు. అగ్రికల్చర్, ఇండస్ట్రీస్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, టూరిజం అంశాలతో డెవలప్మెంట్ ప్రోగ్రెస్ రిపోర్ట్... ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్తగా తెచ్చిన పాలసీలు, అనుసరించిన విధానాలు, చేపట్టిన సంస్కరణలతో గుడ్ గవర్నెన్స్ ప్రోగెస్ రిపోర్ట్... సంక్షేమం, పి4 వంటి వాటితో వెల్ఫేర్ - ఎంపవర్మెంట్ ప్రోగ్రెస్ రిపోర్ట్ ఈసారి విడుదల చేయనున్నారు. వీటిలో ఫైనాన్స్, డెవలప్మెంట్, వెల్ఫేర్, గవర్నెన్స్... ఈ 4 అంశాలకు సంబంధించిన ప్రోగ్రెస్ రిపోర్టును ముఖ్యమంత్రి విడుదల చేస్తారు. 6 పేపర్లు మంత్రులు రిలీజ్ చేసిన తర్వాత... మిగిలిన 4 పేపర్లు ప్రజల ముందుంచాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. జూలై 18కల్లా మొత్తం అన్ని రిపోర్టులు విడుదల చేసేలా ప్రణాళికను సిద్ధం చేయాలని సిఎం సూచించారు. ఇవన్నీ విడుదల చేసిన తర్వాత... అన్నీ కలిపి పుస్తక రూపంలో తీసుకురావాలని సిఎం ఆదేశించారు. ప్రతీ ఏడాది ప్రోగ్రెస్ రిపోర్టులు తప్పనిసరిగా ఇవ్వాలని ఈ సందర్భంగా చెప్పారు. ప్రోగ్రెస్ రిపోర్టులో ముందుగా సోమవారం విద్యుత్ రంగంపై ప్రోగ్రెస్ రిపోర్ట్ విడుదల చేయనున్నారు. మంత్రులు పయ్యావుల కేశవ్, పొంగూరు నారాయణ, అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, గొట్టిపాటి రవికుమార్, నిమ్మల రామానాయుడు, కొల్లు రవీంద్ర, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, పలువురు అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. సీఎస్ సాయి ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు.

# ఇటు శాంతి.. అటు వార్నింగ్

>> సున్నితంగానే ఉందని చెప్పారు. విస్తృత ప్రాంతీయ సంధిని సాధించడానికి ట్రంప్ కట్టుబడి ఉన్నారని, లెబనాన్ కాల్పుల విరమణ ఒక పరిష్కారం దిశగా కీలకమైన అడుగుగా భావిస్తున్నట్లు వాన్స్ చెప్పారు. అమెరికాను చిరాకు పరిచే విధానాలను ఇరాన్‌విడిచిపెడితే, ఆ దేశంతో కొత్త అధ్యాయం ప్రారంభించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగాఉన్నట్లు ప్రకటించారు. అయితే, ఇరాన్ షరతులు నెరవేరితే తప్పా, చర్చల తదుపరి దశకు వెళ్లేందుకు సిద్ధంగా లేదు. కీలకమైన చర్చల్లో అణు కార్యక్రమానికి సంబంధించిన అంశాలు, లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడుల్ని ఆపడం కీలకంగా మారాయి. ఇజ్రాయిల్, హిజ్బుల్లా మధ్య దాడులు ఆపడంతో అమెరికా విఫలమైందని ఇరాన్ నేతలు ఆరోపిస్తున్నారు. మరోవైపు, ప్రపంచ చమురుకు కీలకంగాఉన్న హార్ముజ్ జలసంధిపై నియంత్రణ సాధించేందుకు ఇరాన్ ప్రయత్నిస్తుండటం చర్చల్ని సంక్లిష్టంగా మార్చాయి.

**స్విట్జర్లాండ్‌లో శాంతి చర్చలు షురూ...**

శాంతి ఒప్పందానికి సంబంధించి తుది, సాంకేతిక అంశాలపై చర్చించేందుకు అమెరికా ఇరాన్‌లు రెడీ అయిన సంగతి తెలిసిందే. స్విట్జర్లాండ్ (స్విస్) వేదికగా జరగనున్న ఈ చర్చల కోసం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఆదివారం స్విట్జర్లాండ్ చేరుకున్నారు. మిగతా అమెరికా ప్రతినిధులైన స్టీవ్ విట్‌కాఫ్, జారెడ్ కుష్నర్ ఇప్పటికే స్విస్‌లో ఉన్నారు. ఇరాన్ ప్రతినిధులు కూడా స్విట్జర్లాండ్ చేరుకున్నారు. ఈ చర్చల్లో ఇరాన్, అమెరికాతోపాటు మధ్యవర్తిత్వం వహిస్తున్న పాకిస్తాన్, ఖతార్ కూడా పాల్గొంటున్నాయి. ఈ చర్చల్ని సాంకేతికపరమైన అంశాలుగా పేర్కొంటున్నారు. ఆదివారమే ఈ చర్చలు జరిగే అవకాశం ఉంది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ఇరాన్ చర్చలకు నిరాకరించింది. చర్చలు సానుకూలంగా సాగుతాయని ఆశిస్తున్నట్లు జేడీ వాన్స్ చెప్పారు. ఇరాన్ అణుకార్యక్రమంతోపాటు ప్రాంతీయ భద్రత ప్రధానంగా ఈ చర్చలు జరుగుతాయి. ఇరాన్‌లోని అణుకేంద్రాలను ఐక్యరాజ్యసమితి కమిటీ తనిఖీ చేసేందుకు అనుమతించాలని అమెరికా డిమాండ్ చేస్తోంది. ఖతార్‌లో నిలిపివేసిన ఆరు బిలియన్ డాలర్ల ఇరాన్ నిధులను తీసుకునేందుకు అమెరికా అంగీకరించనుంది. ఈ నిధుల్ని ఇరాన్ మానవతా అవసరాల కోసమే వాడాలని అమెరికా షరతు. ఈ డబ్బులతో ఆహారం, మందులు వంటివి మాత్రమే ఇరాన్ కొనుగోలు చేయాలి. హార్ముజ్ జలసంధి నిర్వహణ విషయంలో స్పష్టత రావాల్సి ఉంది. ఇదే సమయంలో లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు ఆపాలని ఇరాన్ డిమాండ్ చేస్తోంది. వీటిన్నింటిపై ఈ రోజు చర్చలు జరిపి, సాంకేతికంగా ఒక ఒప్పందానికి రావాల్సి ఉంది.

# ఎగసిన 'కాపు' సెగ!

>> వుంటే చంపేస్తారా అలా చేయమని రాజ్యాంగం చెప్పిందా అని బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. కాపు నేతలను రౌడీలు అనడం సరికాదని ఒకవేళ ఆ పదాన్ని వాడాలనుకుంటే పవన్ కల్యాణ్‌కే వర్తిస్తుందని పేర్కొన్నారు.
కాపు, తెలగ, బలిజ, ఒంటరి, మున్నూరు కాపు వర్గాలకు అండగా నిలిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా మూడు ప్రాంతీయ టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. బాధితులకు తక్షణ ఆర్థిక సాయం అందించేందుకు అధునాతన క్లౌడ్ ఫండింగ్ విధానాన్ని తీసుకురావాలని తీర్మానించారు. కార్పొరేట్ వ్యాపారులకు కొమ్ముకాస్తూ, సామాన్య మరియు ఆక్వా రైతులను అప్పులపాలు చేస్తున్న ప్రభుత్వ వైఖరి మార్చుకోకపోతే సహించేది లేదని స్పష్టం చేశారు.ఈ ఆత్మీయ కలయిక కేవలం ఒక ప్రాంతానికే పరిమితం కాదని, రాబోయే రోజుల్లో భారీఎత్తున కాపు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించి కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాకోర్టులో తేల్చుకుంటామని నేతలు ప్రతిజ్ఞ చేశారు. రాష్ట్రంలో సాగుతున్న రెడ్ బుక్ రాజకీయం,కాపు సామాజికవర్గాన్ని లక్ష్యంగా చేసుకుని సాగుతున్న అణచివేతపై వైకాపా కాపు ప్రజాప్రతినిధులు,ముఖ్య నేతలు వ్యూహాత్మక సమరశంఖం పూరించారు.వైకాపా పాలనలో ఖకాపు నేస్తంఖ కింద మహిళల ఖాతాల్లో రూ.2,000 కోట్లు జమ చేసిన ఉదంతాన్ని గుర్తు చేస్తూ.. నేడు మహిళా సాధికారతను కూటమి ప్రభుత్వం గాలికొదిలేసిం దని ఆరోపించారు. ఈ సమావేశానికి రాష్ట్రవైసీపీ ముఖ్య నాయకులు అంబటి రాంబాబు, పేర్ని నాని గుడివాడ అమర్నాథ్, కురసాల కన్నబాబు, తోట నరసింహం,కదిరి బాబురావు, ధర్మ శ్రీ, జ్యోతుల చంటిబాబు, సుంకర పావని, అంబటి మురళి, కొట్టు సత్యనారాయణ,జక్కంపూడి రాజా, రౌతు సూర్య ప్రకాష్, జి ఎస్ రావు, మాకినీడి శేషు కుమారి, బిహెచ్ రావు,,వంగా గీత, వంటెద్దు వెంకన్నాయుడు

# సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులకు చిక్కిన ఆన్‌లైన్ ట్రేడింగ్ నేరగాళ్లు

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరిట అమాయకులను ముంచుతూ అందినంత దోచుకుంటున్న ఓ ముఠాను సైబరా బాద్ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 26.57 లక్షల రూపాయల నగదును జప్తు చేశారు. దీనికి సంబ ంధించిన వివరాలను సైబరాబాద్ సైబర్ క్రైం ఎసిపి రవీందర్ రెడ్డి ఆదివారం మీడియాకు వెల్లడించారు. సైబరాబాద్ పరిధిలో నివసించే శ్రీకా ంత్ రెడ్డి అలియాస్ సురేష్ రెడ్డికి గుర్తు తెలియని వ్యక్తులు ఎలెరా క్యాపిటల్ డెస్క్ పేరిట వాట్సాప్ సందేశాలు పంపి ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో దం డిగా లాభాలు వస్తాయని నమ్మించారు. అనంతరం అతడిని తెలివిగా మోసం చేసి విడతలవారిగా 95 లక్షల రూపాయలను కాజేశారు. మొదట గా 46 లక్షల రూపాయలు పెట్టుబడిగా తీసుకుని రెండు లక్షల నాలుగు వేల రూపాయల లాభం చూపారు. అయితే ఇదంతా సెల్‌ఫోన్ స్క్రీన్ పై కనిపించినా దానిని డ్రా చేసుకునే అవకాశం ఇవ్వలేదు. అనంతరం మరోదఫా 49 లక్షల రూపాయలు వసూలు చేసి బోర్డు తిప్పేశారు. దీని పై బాధితుడి ఫిర్యాదు మేరకు సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేబట్టగా ఇది ఆన్‌లైన్ ట్రేడింగ్ మోసంగా తేలి ంది. దీనిపై విచారణ చేయగా వైజాగ్‌లోని గాజువాకకు చెందిన ఒక ముఠా ఈ గోల్‌మాల్‌కు పాల్పడినట్లు తేలింది. ఈ ఏడుగురు ఇతర ప్రాంతాలలో వుండే బడా సైబర్ నేరగాళ్లకు మ్యూల్ ఖాతాలు ఇచ్చినట్లు తేలింది. ఈ నేరానికి పాల్పడిన వారిని రపర్తి గౌతం (ఇతను ఎ8 నిందితు డు), సేనాపతి పెంటయ్య (ఇతను ఎ9 నిందితుడు), బొడాల సాయికుమార్ (ఇతను ఎ10 నిందితుడు), మురపాకుల కుమార్ (ఇతను ఎ11 నిం దితుడు), విజ్జిపు సత్యనారాయణ (ఇతను ఎ13 నిందితుడు), మంత్రి సాయికుమార్ (ఇతను ఎ14 నిందితుడు) ఊట నారాయణ (ఇతను ఎ15 నిందితుడు)గా గుర్తించారు. ఈ ముఠా మనీలాండరింగ్‌కు పాల్పడు తున్నట్లు తేలింది.

# సాయికృష్ణ అదృశ్యంపై విచారణకు సిట్

>> విజయలక్ష్మి ఆమె బంధువుల స్టేట్‌మెంట్‌లను రికార్డు చేసారు. అంతేకాక తొలుత సాయికృష్ణను తీసుకువచ్చిన టాస్క్‌ఫోర్స్ ఎసిపిని కూడా విచారించారు. కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో సంఘటన జరిగినప్పుడు ఉన్న కానిస్టేబుళ్ళను కూడా విచారించినట్లు సమాచారం.అంతేకాక కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో నేరారోపణలు ఎదుర్కొంటున్న వారిపై థర్డ్ డిగ్రీ అమలు పర్చడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఏర్పాట్లను కూడ ఆయన పరిశీలించారు. సదరు స్టేట్‌మెంట్ల ట్యాంపరింగ్‌కు అవకాశం లేని విధంగా కేంద్ర హోంశాఖ రూపొందించిన 'ఈ సాక్ష్య' టూల్ ద్వారా విచారించిన వారి వాంగ్మూలాలను వీడియో రికార్డు చేశారు. అయితే ఘటన జరిగినప్పుడు పాలుపంచుకున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న కొంత మంది కానిస్టేబుళ్లు మాత్రం సెలవులో వెళ్లినట్లు తెలియవచ్చింది. సిట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిన నేపథ్యంలో అవసరమైతే అదనపు సిబ్బంది,సాంకేతిక సహాయం,ఫోరెన్సిక్ మద్దతు తదితర వనరులను ఇతర విభాగాల నుండి తీసుకునే స్వేచ్ఛను ప్రభుత్వం కల్పించింది. రాష్ట్రంలోని అన్ని శాఖలు,ఫోరెన్సిక్ సంస్థలు,సంబంధిత అధికారులు సిట్‌కు పూర్తి సహకారం అందించాలని ప్రభుత్వం ఆదేశించినట్లు సమాచారం.

**విద్యుత్ దహన వాటికలో రికార్డుల స్వాధీనం**

సాయికృష్ణను విద్యుత్ దహన వాటికలో తగులబెట్టారని ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో అక్కడ కూడ పటమట సిఐ పావన్ కిషోర్ కృష్ణలంకలోని స్వర్గపురికి వెళ్లి కంప్యూటర్‌లో ఆయా తేదీలలో దహనం చేసిన మృతదేహాల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆపరేటర్ భాషా,కాటికాపరి శివ సెల్‌ఫోన్‌లను సైతం స్వాధీనం చేసుకున్నారు. వారిని విచారిస్తున్నారు. మే 23 నుండి 26 వరకు రాత్రి 8 గంటల సమయంలో రెండు అనాథ మృతదేహాలను పోలీసులు స్వర్గపురికి తెచ్చారని ఈ సందర్భంగా సిబ్బంది తెలిపినట్లు సమాచారం. వాటిని అక్కడ ఉంచేందుకు తొలుత నిరాకరించడంతో డివిజన్ శానిటరీ ఇనస్పెక్టర్ సిఫార్సుతో ఫ్రీజర్‌లో ఉంచి 24 మధ్యాహ్నం దహనం చేసినట్లు తెలిపినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో సిఐ నాగరాజుకు శానిటరీ ఇనస్పెక్టర్‌కు మధ్య ఈ విషయంపై వాదనలు జరిగినట్లుగా పోలీసు అధికారులకు వారు చెప్పినట్లు సమాచారం. ఇదిలా ఉండగా సిఐ నాగరాజు ఇంటికి వెళ్లి పోలీసులు ఆయన వాంగ్మూలాన్ని రికార్డు చేస్తున్నారు. బందరు రోడ్డులోని రమేష్ హాస్పటల్ సమీపంలో ఉన్న ఒక హోటల్‌లో సిఐ నాగరాజు పేరున 23వ తేదీన రూం తీసుకున్నట్లుగా ఈ బృందం విచారణలో తేలడంతో దాని గురించి కూడ మాజీ సిఐ నాగరాజును ప్రశ్నించినట్లు తెలియవచ్చింది.మాజీ సిఐ నాగరాజు అరెస్ట్‌కు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

22-6Pg3exHMNWJQE_22-6Pg3exHMNWJQE.qxd 22/Jun/26 12:09 AM Page 1



# నేడు ఈదురుగాలులతో కూడిన వానలు

**విజయవాడ.జూన్ 21, ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమ, దాని పరిసర ప్రాంతాలపై ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఛత్తీస్‌గఢ్ నుండి తెలంగాణ వరకు ద్రోణి కొనసాగుతుందన్నారు.వీటి ప్రభావంతో సోమవారం మేఘవృతమైన వాతావరణంతో పాటు చెదురు మదురుగా మోస్తరు నుంచి భారీ వర్షాలు.. కురిసే అవకాశం ఉందన్నారు. బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకో వాలని సూచించారు. సోమవారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కా పురం, ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు. కురిసే అవకాశం ఉందని తెలిపారు. అలాగే మిగతా జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలిక పాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొ న్నారు. విద్యుత్ వైర్లు తెగిపడి ఉంటే వాటిని గమనిస్తూ వీలైనంత దూరంగా ఉండాలన్నారు. ఆకాశం మేఘావృతమై ఉరు ములు వినిపించిన వెంటనే పొలాల్లో పనిచేసే రైతులు,శ్రామికులు, పశుకాపరులు మరింత అప్రమత్తంగా ఉండి సురక్షిత ప్రాంతాలకు వెళ్లా లన్నారు.ఇక ఆదివారం ఏపీలో కోస్తా,ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు వానలు పడ్డాయి.

# సిఎం చంద్రబాబుకు ముసలితనమే లేదు: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**విజయవాడ,జూన్ 21, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన విజయోత్సవ సభలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడారు. కూటమి ప్రభుత్వ నాయకులు ప్రజలకు సేవ చేయడానికి అంకితభావంతో పనిచేస్తున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువకుడిలా శ్రమిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రశంసించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం అందరూ కలిసి పనిచేస్తామని, రాష్ట్ర అభివృద్ధి కోసం మరో 30 ఏళ్ల ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉండేలా ప్రజలు ఆశీర్వదించాలని ఆయన పిలుపునిచ్చారు. "కష్టం నేను పడతాను" అంటూ సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో కష్టపడుతున్నారని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

చంద్రబాబు నాయుడికి అసలు ముసలితనమే లేదని, ఆయన ఒక నవయువ కుడిలా పనిచేస్తున్నారని కొనియాడారు. ప్రజలకు ఎలాగైనా మంచి చేయాలనేదే మన సీఎం నిరంతర ఆలోచన అని ఆయన స్పష్టం చేశారు.

# తిరుమల సమాచారం



## యోగాభ్యాసంతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం: టిటిడి ఇఒ రవిచంద్ర

**తిరుమల,జూన్ 21ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతిరోజూ యోగాభ్యాసం చేయడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం, ప్రశాంతతను పెంపొందించుకోవచ్చని టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర తెలిపారు. శ్రీవారి సేవలో నిత్యం నిమగ్నమై లక్షలాది మంది భక్తులకు సేవలందించే టిటిడి ఉద్యోగులు యోగను అలవర్చుకుంటే ఆరోగ్యవంతమైన, ఆనందమయమైన జీవితం గడపడంతో పాటు వారి కుటుంబాల్లోనూ సంతోషం వెల్లివిరుస్తుందన్నారు.అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం టిటిడి పరిపాలనా భవనం పరేడ్ మైదానంలో యోగ కార్యక్రమం జరిగింది. టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర యోగ ప్రాముఖ్యతను వివరించారు. గత 14 రోజులుగా క్రమశిక్షణతో యోగ సాధన చేసిన ఉద్యోగులు, సిబ్బందిని ఈవో ప్రత్యేకంగా అభినందించారు. తాను కూడా ఒకప్పుడు బలవంతంగా యోగ ప్రారంభించినప్పటికీ, అది క్రమంగా అలవాటై ఆరోగ్యవంతమైన జీవనశైలికి దారి తీసిందని తన అనుభవాన్ని పంచుకున్నారు. టిటిడి జెఇఒ డాక్టర్ ఎ. శరత్ మాట్లాడుతూ గతంలో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఒక రోజు మాత్రమే నిర్వహించేవారని, ఇఒ ముద్దాడ రవిచంద్ర ఆదేశాల మేరకు జూన్ 7 నుండి 21 వరకు 14 రోజుల పాటు టిటిడి సంస్థల్లో విస్తృత స్థాయిలో యోగ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఉద్యోగులందరూ ఇదే స్ఫూర్తితో యోగను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ధ్యాన మూలమిదం జగత్' సీడీ, పుస్తకావిష్కరణ, స్విమ్స్ వారు రూపొందించిన బ్రోచర్ ను టిటిడి ఈవో ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముందు పూజా కార్యక్రమం, జ్యోతి ప్రజ్వలనతో యోగ దినోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం"ధ్యాన మూలమిదం జగత్","యోగ – ఒక పరిచయం" సీడీ మరియు పుస్తకాన్ని ఈవో ఆవిష్కరించారు. ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన యోగాసనాలను అధికారులు, సిబ్బంది, విద్యార్థులు సమిష్టిగా అభ్యసించారు. గత 14 రోజుల యోగ శిక్షణలో ప్రతిభ కనబరిచిన అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులకు ఇఒ ప్రశంసా పత్రాలు అందజేశారు. టిటిడి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పిఆర్ఒ (ఎఫ్ఏసీ) నీలిమ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఇన్‌చార్జి కార్యదర్శి డాక్టర్ మేడసాని మోహన్, సివిఎస్ఒ కె.వి. మురళీ కృష్ణ, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్వి కుమార్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేన్సర్‌ను పారద్రోలే పవిత్ర యజ్ఞం

## దేశంలోనే పేరొందిన సమగ్ర కేన్సర్ ఆస్పత్రిగా 'బసవతారకం' సేవలు

## హైదరాబాద్‌లో నేడు రజతోత్సవాలు

## హాజరుకానున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, జూన్ 21,ప్రభాతవార్తప్రతినిధి:** క్యాన్సర్ చికిత్సను సామాన్యులకు అందు బాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో ప్రారంభమైన బసవతారకం ఇండోఅమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ 25 ఏళ్ల సేవా ప్రస్థానాన్ని పూర్తి చేసుకుందని మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ తెలిపారు.ఈ మేరకు ఆయన కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. క్యాన్సర్ వ్యాధితో పోరాడుతున్న వారి జీవితాలు మధ్యలోనే ముగిసిపోకూడదన్న ఆలోచనతో దివంగత నందమూరి తారక రామారావు ఆధ్వర్యంలో 1988లో ఈ కార్యక్రమానికి అంకురార్పణ జరిగింది. వైద్య రంగ నిపుణులు, శాస్త్రవేత్తలు, ప్రవాస భారతీయులు, దాతల సహకారంతో ట్రస్ట్ ఏర్పాటుకు పునాదులు పడగా, 2000 సంవత్సరంలో అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయిచే 100 పడకలతో ఆస్పత్రి ప్రారంభమైంది. అనంతరం సేవల విస్తరణకు అనుగుణంగా దశలవారీగా అభివృద్ధి చెందుతూ ప్రస్తుతం 650 పడకల సామర్థ్యంతో దేశంలోనే ప్రముఖ సమగ్ర క్యాన్సర్ చికిత్స, పరిశోధనా కేంద్రంగా ఎదిగింది. గత పాతికేళ్లుగా సేవాభావం, మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందిస్తూ బసవతారకం ఆస్పత్రి దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా వేలాది మంది రోగులు బసవతారకం ఆస్పత్రికి వచ్చి చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ప్రతేడాది 3 లక్షల మందికి పైగా అవుట్‌పేషెంట్లు, సుమారు 90 వేల మంది ఇన్‌పేషెంట్లకు ఆస్పత్రి సేవలందిస్తోంది. ఇప్పటివరకు 8 వేలకుపైగా క్యాన్సర్ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించగా, 86 బోన్ మ్యారో మార్పిడి చికిత్సలు నిర్వహించారు. క్యాన్సర్ చికిత్స కోసం ఆస్పత్రిని ఆశ్రయించే వారిలో 65 శాతం మందికిపైగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారే ఉన్నారు. ఆయా రంగాల్లో ప్రత్యేక నైపుణ్యం కలిగిన సుమారు 250 మంది వైద్యులు, వైద్య సిబ్బంది రోగులకు సేవలందిస్తున్నారు. దాతృత్వం, వైద్య నిపుణుల ప్రతిభ, సమాజం వైపు నుంచి లభించే మద్దతు, ప్రభుత్వ ప్రజారోగ్య కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూ క్యాన్సర్‌పై సమర్థవంతమైన పోరాటం చేయవచ్చని ఈ సంస్థ తన 25 ఏళ్ల ప్రస్థానంతో చాటిచెప్పింది. ఈ వైద్యసంస్థ రజతోత్సవ వేడుకలు సోమవారం సాయంత్రం హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ నోవోటెల్‌లో నిర్వహించనున్నారు. నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సహా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, వైద్య నిపుణులు, దాతలు, ఆస్పత్రి సేవలతో అనుబంధం కలిగిన అతిథులు హాజరు కానున్నారు.

# ఈతకు దిగి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మృతి

**విజయవాడ,జూన్ 21,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీకాకుళం జిల్లా లావేరు గ్రామానికి చెందిన యువ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ పోతిరెడ్డి మురళీ (24) ఉండవల్లి కరకట్ట వద్ద విషాదకరంగా మృతి చెందాడు. విప్రో సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న మురళీ ప్రస్తుతం తన ఇంటి నుండే వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్నారు.తన స్నేహితుడి సోదరికి విజయవాడలో ఆదివారం నీట్ పరీక్ష రాయాల్సి ఉంది. దాంతో తన మిత్రుడు,అతని సోదరితో పరీక్ష రాయించడానికి మురళీ విజయవాడకు వచ్చారు.ఈ క్రమంలో ఆదివారం ఉదయం ఉండవల్లి కరకట్టలోని ఎత్తిపోతల పథకం వద్ద సరదాగా ఈత కొట్టేందుకు నీటిలోకి దిగగా ప్రమాదవశాత్తు గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు గాలింపు చేపట్టగా మురళీ మృతదేహం లభ్యమైంది. తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మురళీ అకాల మరణంతో లావేరు గ్రామంలో మరియు స్నేహితుల వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది.



# వేంకటేశ్వర సుప్రభాతం.. గోవిందనామ స్మరణతో చంద్రబాబు యోగా సాధన

**విజయవాడ, జూన్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించింది. ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్ సమక్షంలో పలువురు యోగాసనాలు సాధన చేశారు. రెండు చోట్ల 7వేల మంది కూర్చొని యోగాసనాలు వేసేలా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మంత్రి లోకేశ్ తదితరులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు మంత్రి లోకేశ్ రాందేవ్ బాబు ప్రాణాయామం చేయించారు. వేంకటేశ్వర సుప్రభాతం గోవిందానమా స్మరణతో సీఎం యోగా సాధన చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రోజు అరగంట వ్యాయానం చేయాలని ప్రతి రోజూ మెడిటేషన్ ప్రాణామాయం చేస్తే ఆసుపత్రికి వెళ్లే అవసరం లేకుండా జీవించవచ్చన్నారు. విజవయాడ అంబేద్కర్ కళావేదికలోనూ యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు, యువతీ యువకులు యోగాంధ్రలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్‌కు రూ.కోటి విరాళం

**తిరుమల,జూన్ 21ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలో నిరుపేద రోగులకు ప్రాణదాతగా సేవలందిస్తున్న వేంకటేశ్వర ప్రాణదానం ట్రస్ట్‌కు దాతలు విరాళాలందిస్తున్నారు. హైదరాబాద్‌లోని షేక్‌పేట్ వేంకటేశ్వరస్వామి ఆలయ వ్యవస్థాపకుడు, చైర్మన్ అన్నే శ్రీనివాసరావు కోటి రూపాయలు విరాళాన్ని అందజేశారు. విరాళానికి సంబంధించిన డిడిని ఆదివారం తిరుపతిలో టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర కు అందించారు. ఈ సందర్భంగా ఎస్వీ ప్రాణదానం ట్రస్ట్‌కు ఉదారంగా కోటి విరాళం అందించిన దాత అన్నే శ్రీనివాసరావును ఇఒ అభినందించి, వారి సేవాభావాన్ని ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు ఎన్. సదాశివరావు, దాత కుటుం బ సభ్యులు పాల్గొన్నారు.

# టిటిడి అదనపు ఇఒ కార్యాలయం తిరుపతికి మార్చండి

## బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి గిరిధరకుమార్

**తిరుపతి,జూన్ 21ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ టిటిడిలో రోజురోజుకూ పెరుగుతున్న ఖర్చులు, ఇతరత్రా వ్యవహారాలతో దర్శనం కోసం కేటాయించిన అదనపు ఇఒ కార్యాలయాన్ని తిరుమల నుండి అలిపిరి (తిరుపతి)కి మార్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ గిరిధరకుమార్ తెలిపారు. ఈ మేరకు సిఎం చంద్రబాబునాయుడుకు, ప్రభుత్వానికి లేఖ రాశారు. ప్రభుత్వ పొదుపు చర్యలకు అనుగుణంగా ఘాట్‌రోడ్డు రద్దీ తగ్గిస్తూ భక్తుల సౌకర్యాన్ని పెంపొందించడం కోసం ఈ ఆలోచన చేయాలన్నారు. తిరుమలలో మరుసటి రోజు దర్శనం కోసం ముందు రోజు సిఫార్సు లేఖలను సమర్పించే ప్రస్తుత విధానానికి సంబంధించి అత్యంత నిర్మాణాత్మకమైన సూచన చేశారు.

ప్రస్తుతం ఈ ప్రక్రియ తిరుమలలోని అదనపు ఇఒ కార్యాలయం తిరుపతికి తరలిం చడం ద్వారా అనేక దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉన్నాయన్నారు.

# ప్రతి ఇంట్లో యోగా సాధన జరగాలి

## యోగాకు ప్రపంచ గుర్తింపు తెచ్చిన ఘనత ప్రధానిదే: మంత్రి నారాయణ



ఆదివారం యోగాడే వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారాయణ

**నెల్లూరు, జూన్ 21, ప్రభాతవార్త-వైద్యం:** యోగాతోనే దేశ ఆర్థికాభివృద్ధి చెందుతుందని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నెల్లూరు గాంధీ బొమ్మ సమీపంలోని స్వతంత్ర పార్క్‌లో అదివారం జరిగిన యోగా వేడుకల్లో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పాల్గొన్నారు. వాకర్స్, కరాటే విద్యార్థులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి అయిన యోగాకు ప్రపంచవ్యాప్తంగా 190 దేశాల్లో గుర్తింపు తేవడం భారతీయులందరికీ గర్వకారణమని, దీనికి కృషి చేసిన ప్రధానమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని సచివాలయాల్లో యోగా వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం చేకూరుతుందని, ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్ర, దేశ ఆర్థికా భివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. 2024 నాటికి అస్తవ్యస్తంగా ఉన్న స్వతంత్ర పార్క్‌ను కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎంపిక చేసిన 45 పార్కుల్లో చేర్చి, పచ్చదనంతో అద్భుతంగా పునరుద్ధరించామని వెల్లడించారు. పార్క్‌ను ఇంత అందంగా తీర్చిదిద్దిన, కమిషనర్‌తో పాటు మున్సిపల్ అధికారులను,స్థానికులకు ప్రతిరోజూ యోగా నేర్పిస్తున్న ట్రైనర్ విక్రమ్‌ను మంత్రి అభినందించారు. ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో రోజూ కొద్ది నిమిషాల పాటు యోగాను భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కమిషనర్ నందన్, అదనపు కమిషనర్ హిమ బిందు,స్థానిక నాయకులు పోకలరవి తది తరులు పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థలో నెల్లూరును నెం.1 చేస్తా: మంత్రి నారాయణ

**నెల్లూరు, జూన్ 21, ప్రభాతవార్త - వైద్యం:** నెల్లూరులో కార్పొరేట్‌ను మించిన రీతిలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయి. విద్యా వ్యవ స్థలో మంత్రి నారా లోకేష్ తెస్తున్న విప్లవాత్మక మార్పుల్లో భాగంగా నెల్లూరు నగరంలోని మూలాపేట బాలికోన్నత పాఠశాలను 20 కోట్ల సీఎస్సార్ నిధులతో డిఎస్సార్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి అంతర్జాతీయ ప్రమాణాలతో అద్భుతంగా తీర్చిది ద్దుతున్నారు. స్కూల్ ఆధునీకరణ పనులను, అత్యాధునిక ప్లే గ్రౌండ్‌ను మంత్రి నారాయణ ఆదివారం స్వయంగా పరిశీలించి, దాతలను అభినందించారు. అనంతరం డిఈఓ బాలాజీరావు, ఉపాధ్యా యులతో అడ్మిషన్లపై సమీక్ష నిర్వహించారు. పాఠశాల నిర్వహణపై పలు సూచనలు ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సొంత నిధులు, సీఎస్ఆర్ ఫండ్స్‌తో ప్రభుత్వ స్కూల్స్ ను ఆధునీకరిస్తుంటే అవినీతి జరిగిపోతోందని వైఎస్ఆర్సిపి నేతలు మాట్లాడటం హాస్యా స్పదమని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం మూసేసిన విఆర్సీ స్కూల్‌ను తెరిపించి 1100 మంది పేద పిల్లలకు కార్పొరేట్ స్థాయి ఉచిత విద్యను అందిస్తున్నామన్నారు.అదే తరహాలో మూలాపేట స్కూల్‌లో తొలి విడతగా 24 వేల చదరపు అడుగుల నిర్మాణం పూర్తి చేసి, ఈ ఏడాది నుంచే నర్సరీ నుండి 10వ తరగతి వరకు తరగతులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. మరో 13 పాఠశాలలను కూడా అభివృద్ధి చేసి విద్యావ్యవస్థలో నెల్లూరును దేశంలోనే నంబర్ వన్‌గా నిలబెడతానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, డిఈఓ బాలాజీ రావు, ఎంఈఓ తిరుపాలయ్య, సర్వశిక్ష అభయాన్ పీడీ సుబ్బయ్య, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబును కలిసిన దర్శకుడు మెహర్ రమేష్

**విజయవాడ,జూన్ 21,ప్రభాతవార్తప్రతినిధి:** చలన చిత్ర దర్శకుడు మెహర్ రమేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసారు. మెహర్ రమేశ్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో కీలక పదవి లభించింది. ఏపీ రాష్ట్ర ఫిల్మ్, టీవీ, థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వైస్ చైర్మన్‌గా ఆయనను ఏపీలోని కూటమి ప్రభుత్వం ఇటీవల నియమించింది. మెహర్ రమేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ భేటీ అనంతరం మెహర్ రమేశ్ సోషల్ మీడియా ద్వారా తన ఆనందాన్ని పంచుకున్నారు. తనకు ఈ అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు.

ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తన పేరును ప్రతిపాదించి, మద్దతు ఇచ్చారని ఆయన పేర్కొ న్నారు. ఈ సందర్భంగా చంద్రబాబును ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రానికి గాడ్‌ఫాదర్ అంటూ మెహర్ రమేశ్ అభివర్ణించారు.రాష్ట్రంలో చలనచిత్ర, టీవీ, నాటక రంగాల అభివృద్ధికి ఈ కార్పొరేషన్ పనిచేస్తుంది. ఈ కీలక బాధ్యతను తనకు అప్పగించడం పట్ల మెహర్ రమేశ్ సంతోషం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో, తన కుమార్తె వివాహానికి హాజరుకా వాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబును ఆయన వ్యక్తిగతంగా ఆహ్వానించారు.



# యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

## కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 21, ప్రభాతవార్త:** శ్వాస మీద ధ్యాస నిలిపి ప్రతి రోజు యోగా చేయండి సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందండని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పిలుపునిచ్చారు. ఆదివారం 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లూరు పట్టణంలోని ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో జేసి మొగిలి వెంకటేశ్వర్లతో కలిసి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పాల్గొన్నారు. యోగా గురువుల సూచనల మేరకు హాజరైన పలువురు ప్రముఖులతో పాటు ప్రజలందరూ యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మనం ఘనంగా జరుపుకుంటున్నాం. ఇది మన రాష్ట్రం, దేశానికే కాక ప్రపంచానికే గర్వకారణం. యోగా అనేది మన భారతీయ సంస్కృతికి ప్రతీక మాత్రమే కాకుండా, ఆరోగ్యానికి మార్గదర్శి అని చెప్పవచ్చునన్నారు. ఆరోగ్య ప్రమాణాలను మెరుగుపరిచే శరీర శుద్ధి, మనస్సు నియంత్రణ, ఆత్మ సాధన అనేవి యోగా సాధనలో ఉన్నాయన్నారు. ఇలాంటి మహత్తరమైన యోగా కార్యక్రమానికి ఈరోజు పెద్ద సంఖ్యలో హాజరైన వారందరినీ అభినందిస్తున్నాను. మీరు చూపిన ఆసక్తి యువతలో చైతన్యం, ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు మార్గం చూపుతుందన్నారు. యోగాను ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో భాగంగా మార్చుకుంటే ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవన్నారు. మీ ఇంట్లోనే ఒక అరగంట యోగ సాధన చేస్తే ఆరోగ్యమే కాక మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందని, ఈ యోగా కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకొని యోగా, ధ్యానం, వాకింగ్ వంటి మంచి అలవాట్లను జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. ఏదైనా కొత్త అలవాటు చేసుకోవాలంటే దానిని కనీసం 21 రోజుల పాటు నిరంతరంగా ఆచరించాలని నిపుణులు చెబుతున్నారు. ధూమపానం వంటి చెడు అలవాట్లను మానుకోవడంలోనూ, యోగా వంటి మంచి అలవాట్లను పెంపొందించుకోవడంలోనూ ఈ విధానం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ నెల 8వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా యోగా కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహిస్తున్నామని, ఇప్పటికే ప్రజల్లో యోగాపై మంచి అవగాహన ఏర్పడిందని చెప్పారు. మరో కొన్ని రోజులు ఇదే ఉత్సాహంతో కొనసాగితే యోగా ప్రజల దైనందిన జీవితంలో భాగమవుతుందని పేర్కొన్నారు.

ప్రస్తుతం ఉదయం వేళల్లో వాకింగ్‌కు వచ్చే అనేక మందిని చూస్తున్నామని, వారిని ఎవరూ బలవంతం చేయకపోయినా అది వారి జీవనశైలిలో ఒక భాగంగా మారిందని చెప్పారు. అదే విధంగా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఏదో ఒక ఆరోగ్యకరమైన శారీరక కార్యకలాపాన్ని తప్పనిసరిగా అలవర్చుకోవాలని సూచించారు. గత 13 రోజులుగా యోగా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంలో అధికారులు, సిబ్బంది విశేష కృషి చేశారని కలెక్టర్ అభినందించారు. ముఖ్యంగా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా సమన్వయం చేస్తూ వివిధ ప్రాంతాల్లో నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. మనం అందరం ప్రతి రోజు యోగా సాధన చేసి ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించుకుందామన్నారు. గత నెల రోజులుగా జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి కలెక్టర్ ధన్యవాదాలు తెలియజేశారు.

**సర్టిఫికెట్ల ప్రధానం:** 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన యోగా పోటీలలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో గెలుపొందిన వారితో పాటు యోగా గురువులను, విన్యాసాలను చేసిన చిన్నారులకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సర్టిఫికెట్లను అందించి, సన్మానం చేశారు.

**ప్రత్యేక ఆయుష్ వైద్య శిబిరాలు ఏర్పాటు:** ఈ సందర్భంగా హోమియోపతి, యునాని, ఆయుర్వేద వైద్య విభాగాల ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలు, అవగాహన స్టాళ్లను సంబంధిత అధికారులు ఏర్పాటు చేశారు. శిబిరాలను సందర్శించిన సుమారు 400 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. అలాగే ఆయుష్ వైద్య విధానాల ప్రాముఖ్యత, ఆరోగ్య ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అంతకు ముందు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో యోగాంధ్ర జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ శ్రీనివాస రాజు, మెప్మా పీడి కిరణ్ కుమార్, డిఎం హెచ్ఓ డా.సుజాత, స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ అబ్దుల్ ఖయూమ్, జిల్లా అధికారులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పవన్ ఓ ప్యాకేజీ స్టార్

## పోలీసులు యమకింకరుల్లా తయారయ్యారు: ఆర్.కె.రోజా



**పుత్తూరు, జూన్ 21 ప్రభాతవార్త :** జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రజల కోసం పార్టీ పెట్టలేదని, ప్యాకేజీల కోసమే పెట్టాడని వైసిపికి చెందిన పర్యాటక శాఖ మాజీ మంత్రి ఆర్.కె.రోజా ఆరోపించారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన కొన్ని సంఘటనల పట్ల పవన్‌కల్యాణ్ స్పందించిన తీరుపై ఆమె తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అసలు పవన్‌కల్యాణ్ రాజకీయాలకే పనికిరాడని పేర్కొన్నారు.

ఆదివారం నియోజకవర్గంలోని వడమాలపేట మండలంలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆమె పవన్‌కల్యాణ్ చేస్తున్న రాజకీయాలను ఎండగట్టారు. విజయవాడ వద్ద కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో కాపు కులానికి చెందిన గాదె సాయికృష్ణను పోలీసులు లాకప్‌డెత్ చేసిన సంఘటనలో పవన్ కల్యాణ్ రెండు నాల్కల ధోరణితో వ్యవహరించారన్నారు. సాయికృష్ణ లాకప్‌డెత్‌పై సిబిఐ విచారణ వేసేంత వరకూ తాము వదిలిపెట్టమని హెచ్చరించారు. జనసేన పార్టీకి చెందిన వాళ్లయినా, తన కులానికి చెందిన వారైనా అన్యాయంగా చనిపోతే తనకు ఏమీ పట్టనట్టుగా వుంటాడన్నారు. ప్రజల కోసం రాజకీయాలు చేయడని, కేవలం ప్యాకేజీల కోసం రాజకీయాలు చేస్తాడని ఎద్దేవా చేశారు. వైసిపి అధినేత వై.ఎస్.జగన్మోహనరెడ్డి గట్టిగా మాట్లాడడం వల్లే సాయికృష్ణ తల్లికి న్యాయం జరిగిందని తెలిపారు. జగనన్న సీన్‌లోకి వచ్చిన తర్వాతే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లాకప్ డెత్ చేసిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజును సస్పెండ్ చేసి, కేసు విచారణకు ప్రత్యేక విచారణ బృందాన్ని నియమించారన్నారు.

22-6pg4_22-6pg4.qxd 21/Jun/26 11:47 PM Page 1



వార్త

చేయక తప్పని పనిలో కూడా జాప్యం చేస్తే కాలం ఆ పనిని నిస్సారంగా మార్చివేస్తుంది.

న- జి.ముర్రే

# గాంధీ సరో'వరం'


భాగ్యనగర అభివృద్ధి చరిత్రలో గాంధీ సరోవర్ ప్రాజెక్టు అత్యంత కీలకంగా మారనుంది. మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమంలో భాగంగా బాపుఘాట్ ప్రాంతంలో ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టుకు దాదాపు ఇకపై ఎలాంటి ఆటంకాలు ఉండబోవు. ఈ ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం సాంస్కృతిక, పర్యావరణ, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని తలపోసింది. తాజాగా అందుకు అవసరమైన 83 ఎకరాలకుపైగా భూమిని బదలీ చేసేందుకు కేంద్ర రక్షణ శాఖ అనుమతించడాన్ని స్వాగతిద్దాం. హైదరాబాద్‌కు అంతర్జాతీయ గుర్తింపు కలిగేలా మూసీనదిని కాలుష్యరహితంగా మార్చి కొత్త పర్యాటక కేంద్రాలను సృష్టించేందుకు ఈ సరోవర్ ప్రాజెక్టు దోహదపడుతుందన్నది ప్రభుత్వ వ్యూహం. ప్రభుత్వ ప్రతిపాదిత ప్రణాళికల ప్రకారం గాంధీ సరోవర్‌లో మహాత్మా గాంధీ నిలువెత్తు విగ్రహం, మ్యూజియం, విజ్ఞాన కేంద్రం, హ్యాండ్లూమ్ శిక్షణ కేంద్రం, ధ్యానసిద్ధి గ్రామం, పర్యాటక విశేష ప్రాజెక్టుగా రూపొందుతుంది. జంటనగరాల ప్రజలకే కాకుండా దేశవ్యాప్త పర్యాటకులకు ఈ ప్రాజెక్టు ద్వారా గాంధీజీ స్ఫూర్తిని మదిలో నింపే ప్రయత్నం మంచి ఆలోచనే. ఈ ప్రాజెక్టును గొప్ప సాంస్కృతిక చిహ్నంగా, వివాదారహితంగా రూపుదిద్దుకోవాలంటే కేవలం కాంక్రీట్ నిర్మాణాల సమాహారంగా కాకుండా హైదరాబాద్ ప్రజల మానస పుత్రికగా మార్చాలి. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, సామాజిక న్యాయం, అనే మూడు అంశాల ప్రాతిపదికగా ఈ ప్రాజెక్టును నిర్మించినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది. ఈ ఆశయాల నేపథ్యంలో సమతుల్యత సాధించాలి. గాంధీ సరోవర్ ప్రాజెక్టును సక్రమంగా నిర్మించి, సజావుగా పూర్తి చేయాలనే చిత్తశుద్ధి పక్కాగా ఉండాలి. ఈ ప్రాజెక్టు పరిసర ప్రాంతాలలో ఉండే కొన్ని నివాస ప్రాంతాలపై ప్రభావం పడుతుంది. వాటి విషయంలో ప్రభుత్వ మానవతా దృక్పథంతో వ్యవహరించి ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయాల్సిన అవసరముంది. నిర్వాసితుల సమస్య ఏర్పడినప్పుడే రాజకీయ అవరోధాలు పుట్టుకొస్తాయి. ఇలాంటి సందర్భంలో స్థానికులు, పౌరసంఘాలు ఆందోళనలు వెల్లువెత్తుతుంటాయి. వీటన్నిటినీ ఎదుర్కొడ్డి పరిష్కారాలు చూపితేనే ప్రజల్లో ప్రభుత్వ పట్ల విశ్వాసం పెరుగుతుంది. ప్రభుత్వ లక్ష్యాలను పరిపూర్ణం చేయవచ్చు. ప్రధానంగా రేపొచ్చే ప్రయోజనాల విషయమై రాజీపడరాదు. పర్యావరణ పరిరక్షణ పేరిట ప్రజల జీవనోపాధిపై ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలి. గోల్కొండ ఆర్టిలరీ పరిధిలోని రూ. 533 కోట్ల విలువైన భూముల బదలాయింపునకు అనుమతితోపాటు వర్క్ పర్మిషన్ ఇస్తూ కేంద్ర రక్షణ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. నిరంతరం మూసీ నదిలో మంచినీరే ప్రవహించాలన్న లక్ష్యంతోపాటు ఆ ప్రాంత పునరుజ్జీవనానికి ప్రభుత్వం నడుంకట్టిన విషయం విదితమే. కొన్ని అవాంతరాలున్నా ముందుకు సాగాలనే సంకల్పంతో ఉంది. నదీ పరీవాహక ప్రాంతాన్ని సంపద సృష్టించే ఆర్థిక నడవాగా, పర్యావరణ, సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దితే భాగ్యనగరం స్వరూపమే మారిపోతుంది. గాంధీ సరోవర్ ప్రాజెక్టుగా చేపట్టి బాపూఘాట్ త్రివేణి సంగమం వద్ద 200ఎకరాల్లో ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేయనున్నది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం బండ్లగూడ గ్రామం, రాజేంద్రనగర్ మండలంలోని హైదర్‌గూడ, గోల్కొండ మండలంలోని ఖిలా మహ్మద్ నగర్ గ్రామాల పరిధిలో నాలుగు విభాగాలుగా విస్తరించి ఉన్న 83.814ఎకరాల భూమి తాజా ఉత్తర్వులలో ప్రభుత్వానికి దఖలు పడనున్నాయి. వర్కింగ్ పర్మిషన్ అందినందున మూసీ నదీ పరీవాహక ప్రాంత అభివృద్ధి సంస్థ భూ సర్వే చేపట్టి పనులు ప్రారంభిస్తుంది. ఈ ప్రాజెక్టులోనే పర్యాటక శాఖకు చెందిన 36 ఎకరాలు న్నందున ప్రాజెక్టు సర్వాంగ సుందరంగా సకలసౌకర్యాలతోనిర్మించి ప్రాజెక్టు చేసేందుకు అన్ని వనరులు దక్కాలన్న లక్ష్యం పూర్తి ప్రాజెక్టుతో హైదరాబాద్ అభివృద్ధిలో అందున గాంధీ సరోవర్ మూసీనదీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంవలన నగరంలో మరిన్ని సౌకర్యాలు ఏర్పడతాయని నగర ప్రజలు ఆనందిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఈప్రాజెక్టు అభివృద్ధిపట్ల చిత్తశుద్ధితో ఉన్నందునే రక్షణశాఖ భూమిని ప్రభుత్వానికి ధారాదత్తం చేయడంలో ఎలాంటి అసౌకర్యం కలగలేదు. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ ప్రక్రియను పూర్తి చేయడంలో చేసిన సహకారానికి ముఖ్యమంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహకారముంటే రాజకీయాలకు అతీతంగా ప్రాజెక్టులుసజావుగా పట్టాలెక్కుతాయనడానికి నేటి క్లియరెన్స్ నిదర్శనం. కేవలం పేరుకే కాకుండా గాంధీతత్వశాస్త్రాన్ని బోధించే అతి పెద్ద మ్యూజియంను ఈప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తారు. పర్యాటకంగా ఈప్రాంతం విశేష అభివృద్ధికి వీలైన అన్ని ప్రణాళికలనూ ఈ ప్రాజెక్టులో చేర్చింది. ఇవన్నీ నగర వాసులకు వరంగానే చెప్పాలి. మూసీ, ఇసా నదుల సంగమస్థలిలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకం చేపడుతున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టు, గుజరాత్‌లోని సర్దార్ సరోవర్ ప్రాజెక్టు స్థాయిలో వెలుగొందగలదు. ఆశయం ఎంత గొప్పదైనా అమలులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొవడం కష్టమేనని ఏ భారీప్రాజెక్టు అయినా వెల్లడిస్తుంది. మహాత్మా గాంధీ అస్థికలు నిమజ్జన ప్రదేశంలో ఈ ప్రాజెక్టు తలపెట్టినందున ప్రాజెక్టుకు సంబంధించిన నామకరణంపై ఇబ్బందులు రావు. మూసీ నిర్వాసితుల వ్యవహారమొక్కటే పకడ్బందీగా పరిష్కరించుకోగలిగితే మూసీ నది ప్రాజెక్టులో జలసిరులు పొంగుతాయి. గాంధేయ విలువలతో ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కేంద్రాన్ని కొత్త తరానికి పరిచయం చేయడం ఎంతో అవసరం.

అంతులేని కోరికలుండడమే పెద్ద దోషం. ఇతరుల గురించి చెడుగా చెప్పడమే పెద్ద పాపం. సత్యంగా ప్రవర్తించడమే నిజమైన తపస్సు.



గురజాడ అప్పారావు

అతి సామాన్యమైన జీవితం గడపడానికి ఆసక్తి, అధికమైన ఆలోచనా శక్తి గొప్పవారి జీవిత సూత్రాలు.



వి. జాన్సన్


# గుర్తొచ్చినప్పుడు 'సర్' చేస్తామంటే ఎలా?

**కొత్తగా ఓటు పొందాలంటే మీరు భారతీయ పౌరులేనని రుజువు చేసుకోవాలని ఎన్నికల సంఘం నిర్దేశించింది. పౌరసత్వం ఏ విధంగా నిరూపించుకోవాలో వివరాలు ఇవ్వలేదు. నిజానికి స్వతంత్ర భారతదేశంలో ప్రత్యేకంగా పౌరసత్వకార్డు విధానమే లేదు. లేని పౌరసత్వాన్ని నిరూపించుకోవాలని ప్రజలను నిర్దేశించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. సహజంగా పాస్‌పోర్టు, పాన్ కార్డు, ఓటరు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డులుగా గుర్తింపు కార్డులుగా చెలామణీ అవుతున్నాయి. అయితే ప్రజలందరికీ అందు బాటులో వున్న ఏకైకకార్డు ఆధార్కార్డు. కానీ ఇది పౌర సత్వకార్డుగా పరిగణించరని కేంద్రప్రభుత్వం ప్రకటించింది. ఈ స్థితిలో ప్రజలు తమ వద్దవున్న కార్డులను ఎన్నికల సంఘం ఉద్యోగులకు చూపిస్తే, ఆ కార్డులను ఎన్నికల సంఘం ఉద్యోగి అంగీకరిస్తే మీకు కొత్తగా ఓటు వచ్చే అవకాశం వుంటుంది. లేదంటే లేదు.**



అన్నవరపు బ్రహ్మయ్య

ఎంతమంది దోషులైన తప్పించుకోవచ్చుకాని, ఒక్క నిర్దోషికి కూడా శిక్షపడకూడదనేది భారతదేశ న్యాయవ్యవస్థ సిద్ధాంతమని చెబుతుంటారు. అదే తరహాలో'అర్హత కలిగిన ఏ పౌరుడుని వదిలేయ కూడదు.. అర్హతలేని ఏ వ్యక్తిని ఓట్ల జాబితా చేర్చకూడదు' అంటూ స్పెషల్ ఇంటెన్సీవ్ రివ్యూ (సర్) సందర్భంగా భారత ఎన్నికలసంఘం ప్రకటన విడుదల చేసింది. కానీ ఆచరణలో పరిస్థితులు ఇందుకు విరుద్ధంగా కనిపిస్తున్నాయి. తరచూ ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి వలస వెళ్లడం, ఒకే వ్యక్తి రెండు మూడు ప్రాంతాల్లో ఓటు కలిగి వుండటం, చనిపోయిన వ్యక్తుల ఓట్లను తొలగించకపోవడం, భారత్లో అక్రమంగా చొరబడిన విదేశీయులు ఓటు కలిగి వుండటం వంటి కారణాలవల్ల ఈ స్పెషల్ ఇంటెన్సీవ్ రివ్యూ అవసరమని ఎన్నికల సంఘం చెబుతోంది. తెలుగు రాష్ట్రాలలో జూన్ 15 నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమం జులై 14వ తేదీ వరకు కొనసాగుతుంది. ఆ తర్వాత జులై 21నుంచి ఆగస్టు 20వ తేదీల మధ్య ఓటర్లు నుంచి అభ్యంతరాలు తెలియ చేయవచ్చు. చివరకు 2026, సెప్టెంబరు 22వ తేదీ ఫైనల్ ఓటర్ల జాబితా ప్రచురితమవుతుంది. స్పెషల్ ఇంటెన్సీవ్ రివ్యూ 1951 నుంచి 2002వ సంవత్సరం వరకు ఎనిమిది సార్లు చేసినట్టు ఎన్నికల సంఘం చెబుతోంది. చివరిగా 2002లో చేసినట్టు పేర్కొంది. ప్రతి ఐదేళ్లకు ఎన్నికలు నిర్వహించినట్టుగా ప్రతి 5లేక 10ఏళ్లకు స్పెషల్ ఇంటెన్సీవ్ రివ్యూచేస్తే బాగుంటుంది. కానీ ఎన్నికల సంఘానికి గుర్తు వచ్చినప్పుడు స్పెషల్ ఇంటెన్సీవ్ రివ్యూ చేయడం, ఓటు కావాలంటే తమపౌరసత్వాన్ని నిరూపించుకోవాలని ప్రజలకు నిర్దేశించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. 21 సంవత్సరాలుగా మౌనంగా వున్న ఎన్నికల సంఘం ఇప్పుడే స్పెషల్ ఇంటెన్సీవ్ రివ్యూ చేయాలని నిర్ణయించడం, దానికి 2002-04 ఎన్నికల ఓటర్ల జాబితా ప్రామాణికంగా తీసుకుకోవడానికి ప్రామాణికత ఏమిటి? స్పెషల్ ఇంటెన్సీవ్ రివ్యూ చేసే ఎన్నికల సంఘం ఉద్యోగి పరిశీలనకు వచ్చినప్పుడు ఒకసాధారణ ఓటర్లు తాను 2002-04వ సంవత్సరంలో ఓటు చేశానని రుజువుచేసుకోవాలి. అలా చేసుకోలేదనుకో ఇబ్బందుల్లో పడ్డట్టే. అంటే ఒక సామాన్య ఓటరు/పౌరుడు 2002-04వ సంవత్సరంలో ఏ నియోజకవర్గంలో నివసించింది, ఏ పోలింగ్ బూత్‌లో ఓటు చేసింది గుర్తు తెచ్చుకోవాలి. సహజంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు పంట పొలాలు, ఇళ్లు వుంటాయి కాబట్టి అక్కడే వుండే అవకాశం వుంటుంది. కానీ పట్టణ, నగర ప్రాంతాల్లో జీవించే ప్రజలలో 80 శాతం మంది ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చినవారే వుంటారు. వారు ఎక్కడ పని దొరికితే అక్కడ, ఎక్కడ చౌకగా ఇల్లు అద్దెకు లభిస్తే అక్కడకు మారుతుంటారు. ఇలా వలసవచ్చిన వారిలో అక్షరాస్యులు కూడా తక్కువగా వుంటారు. కానీ వీరందరూ తమ ఇంటికి ఎన్నికల సంఘం ఉద్యోగులు వచ్చినప్పుడు 2002-04 ఎన్నికల్లో తాము ఓటు చేసింది ఎక్కడో గుర్తుతెచ్చుకొని చెప్పాలి. లేదంటే కష్టాలుతప్పవు. గత ఎన్నికల్లో మీరు ఓటు చేసినప్పటికీ 2002-04 ఎన్నికల ఓటరు లిస్టులో మీరు పేరులేకపోతే మీరు కొత్తగా మరల ఓటరుగా చేరాలి. అయితే కొత్తగా ఓటు పొందాలంటే మీరు భారతీయ పౌరులేనని రుజువు చేసుకోవాలని ఎన్నికల సంఘం నిర్దేశించింది. పౌరసత్వం ఏ విధంగా నిరూపించుకోవాలో వివరాలు ఇవ్వలేదు.




నిజానికి స్వతంత్ర భారతదేశంలో ప్రత్యేకంగా పౌరసత్వకార్డు విధానమే లేదు. లేని పౌరసత్వాన్ని నిరూపించుకోవాలని ప్రజలను నిర్దేశించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. సహజంగా పాస్‌పోర్టు, పాన్ కార్డు, ఓటరు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డులుగా గుర్తింపు కార్డులుగా చెలామణి అవుతున్నాయి. అయితే ప్రజలందరికీ అందుబాటులో వున్న ఏకైకకార్డు.. ఆధార్కార్డు. కానీ ఇది పౌరసత్వకార్డుగా పరిగణించరని కేంద్రప్రభుత్వం ప్రకటించింది. ఈ స్థితిలో ప్రజలు తమ వద్ద వున్న కార్డులను ఎన్నికల సంఘం ఉద్యోగులకు చూపిస్తే, ఆ కార్డులను ఎన్నికల సంఘం ఉద్యోగి అంగీకరిస్తే మీకు కొత్తగా ఓటు వచ్చే అవకాశం వుంటుంది. లేదంటే లేదు. ప్రతి ప్రభుత్వ కార్యకలాపాలకు ఆధార్ను లింక్ చేసే ప్రభుత్వం, ఆధార్ను అధికారికంగా గుర్తించకపోవడం ఆశ్చర్యంకలిగిస్తోంది. బ్యాంకులు మొదలుకొని ఆర్థిక లావాదేవీలు జరిగే ప్రతి కార్యాలయంలోనూ ప్రజలు కె.వై.సి. (నో యువర్ కస్టమర్) ఆధార్‌ను అనుసంధానం చేసుకోవాల్సివుంది. ఎన్నికల సంఘం కూడా ఆధార్‌కార్డు తమ అనుసంధానం చేసుకోమని గతంలో పిలుపు నిచ్చింది. కానీ ఇప్పుడు స్పెషల్ ఇంటెన్సీవ్ రివ్యూకు మాత్రం ఆధార్‌ను పరిగణలోకి తీసుకోలేమని చెప్పడం ప్రభుత్వ ద్వంద్వ విధానాన్ని బహిర్గతం చేస్తోంది. చీఫ్ ఎలక్టోల్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ ఎలక్టోల్ ఆఫీసర్, ఎలక్టోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు ముందుగా గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలసి ఈ స్పెషల్ ఇంటెన్సీవ్ రివ్యూ విధానాన్ని వివరించాలి. ఆయా రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవల్ ఏజంట్లకు శిక్షణ ఇవ్వాలి. బూత్ లెవెల్ ఏజంట్లు ప్రజల నుంచి రోజుకి 50 అప్లికేషన్ల వరకు సేకరించి ఎన్నికల అధికారులకు సమర్పించవచ్చు. ఈ నేపథ్యంలో ఓటర్ల నమోదు, సమీక్షలో రాజకీయపార్టీల ప్రతినిధులు ప్రమేయం కీలకం అయ్యే అవకాశం వుంది. ఓటర్ల నమోదు, సమీక్ష జరిగిన తర్వాత ఎన్నికలసంఘం ఓటర్ల జాబితా ప్రకటిస్తుంది. జాబితాలో మీరు పేరు లేకపోతే జిల్లా కలెక్టరు/డిస్ట్రిక్ట్ ఎలక్టోల్ ఆఫీసర్కు ఫిర్యాదు చేయాలి. అక్కడ కూడా మీకు ఓటు లభించకపోతే చీఫ్ ఎలక్టోల్ ఆఫీసర్కు ఫిర్యాదు చేసి ఓటుపొందవచ్చు. అయితే బూత్ లెవెల్ అధికారి ఓటు తిరస్కరించిన తర్వాత ఓటర్లు ఎవరికి వారు సొంతగా ఫిర్యాదుచేసి ఓటు పొందడం అంత తేలికైన వ్యవహారంకాదు. భారతదేశంలో సగటు అక్షరాస్యత 80.9 శాతం అయినా, గ్రామీణ ప్రాంతాల్లో 77 శాతంగా వుంది. ఈఅక్షరాస్యత శాతం కూడా నిజంకాదు. ఎందుకంటే ప్రజలకు సంతకం చేయడం నేర్పించి అదే అక్షరాస్యతగా రికార్డు చేస్తున్నారు. అక్షరాస్యత అంటే ఏదైన ఒక అంశాన్ని పూర్తిగా సొంతగా చదవకలిగి, ఆపైన విశ్లేషణ చేయగల సామర్థ్యం వున్నప్పుడు మాత్రమేదాన్ని అక్షరాస్యతగా భావించాలి. కంప్యూటర్ అక్షరాస్యత వచ్చి 12 నుంచి 25 శాతం మాత్రమేనని రికార్డులు చెబుతున్నాయి. ఈ స్థితిలో ప్రజలు తమ ఓటు హక్కును 2002-04ఎన్నికల ఓటర్ల జాబితాకు మ్యాచ్ చేయాలని నిర్దేశించడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అప్రస్తుతమైన ఈ సందర్భంగా ఒక విషయం చెప్పాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఓటర్ల జాబితా విషయంలోనే కాదు, ప్రజల పరిజ్ఞానాన్ని పరిగణలోకి తీసుకోకుండానే అనేక ప్రభుత్వశాఖల తమ సేవలను ఆన్లైన్‌లోకి మార్పు చేశాయి. కార్యాలయాలను కంప్యూటరైజేషన్ చేసినప్పుడు అందులో పనిచేసే సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ప్రజలకు మాత్రం ఎటువంటి శిక్షణ వుండదు, కానీ ఆన్లైన్లోనే పనులు చేసుకోమని చెబుతారు. ఆన్లైన్ చేయడం వల్ల అంతంత మాత్రపు చదువుకున్న సామాన్య ప్రజలు ఎక్కడలేని ఇబ్బందులకు గురవుతున్నారు. ఉదాహరణకి గతంలో రైలు ప్రయాణం కోసం స్టేషన్‌కు వెళ్లి డబ్బుతీసుకొని అడిగిన రిజర్వేషన్ టిక్కెట్ ఇచ్చేవారు. ఇప్పుడు కంప్యూటరైజేషన్ వల్లసామాన్య మానవులెవ్వరూ టిక్కెట్ పొందలేరు, తప్పనిసరిగా మధ్యవర్తిని ఆశ్రించవలసిందే. అదే విధంగా రిజిస్ట్రేషన్ కార్యాయాలు, ఆర్టీవో కార్యాలయాలలో చేతిరాతతో పనులు జరిగేవి, ఇప్పుడు కంప్యూటరైజేషన్ చేయడం వల్ల మధ్యవర్తులకు వేల రూపాయలు ఖర్చుచేయవలసి వస్తోంది. ఇదే సమయంలో ప్రభుత్వాలు మధ్యవర్తులను ఆశ్రించవద్దు అంటూ పెద్దపెద్ద బోర్డులు పెడతాయి. ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు, ప్రజలతో సంబంధం లేకుండా చేస్తున్న కంప్యూటరైజేషన్ చూస్తుంటే తెలుగునాట వున్న 'చదువుకోక ముందు కాకర కాయ అని, చదువుకున్న తర్వాత కీకర కాయ అని పలికినట్టు' అనే నానుడి గుర్తుకు వస్తోంది. •

# ప్రతీకార దాడులతో ప్రయోజనమేమిటి?

కనుమ ఎల్లారెడ్డి

రష్యా, ఉక్రెన్ యుద్ధం ఎడతెగక సాగుతోంది. రెండు దేశాలు ప్రతీకార దాడులతో రెచ్చిపోతున్నాయి. ఇటీవల రష్యా రాజధాని మాస్కోపై ఉక్రెయిన్ కనివినని రీతిలో దాడులు చేసింది. రష్యాలోని ఒక రిఫైనరీలో తీవ్ర దాడి జరిగింది. ఇది ఆగ్నేయ మాస్కోలో ఉంది. ఇది అత్యంత పెద్ద రిఫైనరీ. దీని పైనే ఉక్రెయిన్ కన్నేసింది. దీన్ని దెబ్బ తీస్తే రష్యా ఆర్థిక మూలాలు దెబ్బ తింటాయానే ఉద్దేశంతో కపోట్నా జిల్లాలో వున్న రిఫైనరీ పైనే మూడు సార్లు దాడి చేసింది. ఈసారి జరిగిన దాడిలో ఆ రిఫైనరీలో మంటలు ఉవ్వెతున్న ఎగసిపడ్డాయి. ఆ దాడికి ఆకాశమంతా దట్టమైన పొగలతో నిండిపోయింది. ఈ దాడితోరష్యా ఆగ్రహం ప్రకటించింది. మేము అనుకున్న విధంగానే రష్యాను దెబ్బ తీశామని ఉక్రెయిన్ కూడా ప్రకటన గుప్పించింది. ఉక్రెయిన్‌ను దెబ్బతీస్తే, మాస్కోను కూడా తీవ్రంగా దెబ్బ తీస్తామని, ఈసారి మా దాడి అత్యంత భయకరంగా ఉంటుందని, ఇక యుద్ధం ముగిపు పలికే సమయం ఆసన్నమైందని, దౌత్య పరంగా రష్యానే యుద్ధంకు ముగింపు పలకాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని జెలెన్ స్కీ అభిమతంగా ఉంది. కానీ రష్యా అందుకు సుముఖం గా లేదు. ఇదిలా ఉంటే రష్యా ప్రకటన మరో విధంగా ఉంది. ఉక్రెయిన్‌కు చెందిన దాదాపు వెయ్యి డ్రోనులు, నాలుగు క్షి పణులు ధ్వంసం చేశామని రష్యా ప్రకటించింది. ఇలా ప్రతీకార దాడులతో రెండు కూడా సామరస్యంగా ఆలోచించకుండా దాడులతోనే రెచ్చిపోతు న్నాయి. అయితే ఫ్రాన్స్‌లో జరిగిన జి 7దేశాల సదస్సు లో ఐరోపాకు చెందిన సభ్య దేశాలు ఉక్రెయిన్‌కు మద్దతు ప్రకటించాయి. అమెరికా అధ్యక్షులు ట్రంప్ సమక్షంలో ఈ ప్రకటన చేయడం గమనార్హం. ట్రంప్ ఆలోచన వేరేగా ఉంది. యుద్ధాన్ని నివారించడానికి శాంతిపై మనసు పెడ తామని ట్రంప్ ప్రకటించారు. ట్రంప్ ఆరాటం అంతా రెండు దేశాలు శాంతి బాటపట్టాలి అనే తలంపుగా ఉంది. వాస్తవానికి ఇలా ప్రతీకార దాడులతో నష్టం మనకే అనే విషయం రెండు దేశాలు గ్రహించకపోవడం శోచనీయం. ఇంకా ఎన్నాళ్ళు అని ఈదాడులు నివారించలేని అమెరికా, ఇరాన్ యుద్ధమే శాంతితో ముగిసింది. ఇప్పుడు దృష్టి అంతా రష్యా, ఉక్రెయిన్‌పైనే ఉంది. దీని నివారణకు ట్రంప్ ఆలోచనలో ఉన్నారు. చిన్న దేశమైనా ఉక్రెయిన్‌కు ఐరోపా దేశాలు అండగా నిలుస్తున్నాయి. అటు వంటప్పుడు ఉక్రెయిన్‌కే ఈ ఐరోపా దేశాలు నచ్చజెప్ప వచ్చు అనే మీ మాంస ఎదురవుతోంది. చిన్న దేశమైనా ఉక్రెయిన్ దాడిచాలా భీతహంగా ఉంది. రాజీ చర్యలు ఉక్రెయిన్ నుంచే రావాలి అని రష్యా పట్టుదలగా ఉంది. ఇక్కడ యుద్ధం ఆగాలి అంటే ఉక్రెయిన్‌కే ఐరోపా దేశాలు చెప్పాలి. ట్రంప్ కూడా ఉక్రెయిన్‌కే చెబితే యుద్ధం ఆగి పోయే అవకాశాలున్నాయి. ఒకవేళ ఉక్రెయిన్ రాజీకి ఒప్పు కుంటే దాని పునర్ నిర్మాణానికి అంటే రష్యా దాడులతో నష్టపోయిన ప్రాంతాలను, కట్టడాలను రష్యానే నిర్మాణం చేపట్టాలి. మరి ఉక్రెయిన్ దాడితో నష్టపోయిన రష్యాలోని కట్టడాలను ఎవరు పునర్ నిర్మిస్తారు అనే ప్రశ్న ఉదయిస్తుంది. అదే పెద్దసమస్యగా ఉంది. దీనికి ఒక కార్యాచరణ రూపొందించాలి. ప్రతీకార దాడులతో నష్టాన్ని నివారించాలి. రెండు దేశాలకు ఆమోదయోగ్యమైన చర్యలు చేపడితే యుద్ధం నివారణ ఆగిపోగలదు. దీనికి భారత్ కూడా ప్రయత్నం చేయాలి. ట్రంప్, మోడీ కలిసి ఈ యుద్ధానికి

# శాస్త్రీయతతో మూఢ విశ్వాసాలు కరిగిపోతాయా?

దాడిశెట్టి శ్యామ్ కుమార్

మానవుడు జీవనం కొనసాగిస్తున్న దశ నుండి చివరి వరకు ప్రతీదీ అనాదిగా వస్తున్న ఆచారాల వ్యవహారాల్లో ఉండే విశ్వాసాలను ఎక్కువగా అనుసరిస్తూనే ఉంటారు. కొన్నిసార్లు అతివిశ్వాసాలు అనర్థదాయకాలుగా గోచరిస్తుంటాయి. తెలిసి తెలియక పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడం వలన కావచ్చు, కొన్ని అపోహలను కల్పించుకొని సమాజంలో వాస్తవికతకు దూరంగా ఉండడం వలన దైనందిన జీవితంలో అనేక సమస్యలు ఎదురవుతూ ఉంటాయి. ఈ క్రమంలోనే మానవ మేధస్సు ఊహాత్మకమైన మానసిక సంఘర్షణకు లోనుఅయ్యే క్రమంలోనే మూఢ నమ్మకాలు విస్తరిస్తున్నాయేమో అని అనిపిస్తుంది. అట్లాని సమయ సందర్భానుచితంగా కొన్ని విషయాలు నమ్మగలిగే రీతిలో ఉంటే నమ్మకాలు వమ్ము కావేమో. మితిమీరిన మూఢనమ్మకాలు సమాజంలో మానవుల మానసిక వికాసంపై ప్రభావాన్ని చూపిస్తూ ఉంటాయి. నమ్మకాలు ప్రగతిశీలకమైనవిగా ఉండాలి తప్ప సమాజాన్ని అంధకారంలోకి తీసుకుపోయే విధంగా ఉండకూడదు. నమ్మకాలు మానవ జీవన విధానాల్లో క్రియాశీలకంగా ఉంటున్నప్పటికీ, మూఢ నమ్మకాలు మాత్రమే సమాజంలో చాలా సార్లు అనర్థాలను సృష్టిస్తుంటాయి. చేతబడి , దెయ్యాలు, భూతాలు ఇలాంటి పదాలన్నీ కూడా మానవ జీవన విధానాల్లో మూఢ విశ్వాసాలకు దగ్గరగా ఉన్నట్టుకనిపిస్తుంటాయి. మానవ మేధస్సులోకి చొచ్చుకు వస్తున్న అనేక భిన్న ఆలోచనలు మానవుల్లో అనేక సందేహాలు సమస్యలకు కారణం అవుతున్నాయి. సమస్యలు ఎదురైనప్పుడు వాటిని ఎదుర్కోలేని పరిస్థితిల్లో లేనప్పుడు ఈ క్రమంలో కొన్నిసార్లు కొందరు సమస్యలకు వ్యతిరేక శక్తులే కారణం కావచ్చునే సంఘర్షణతో మూఢ విశ్వాసాల వైపు మొగ్గుచూపుతుండడం గమనార్హం. అయితే మూఢనమ్మకాలు మానవ జీవన విధానాలకు అవరోధాలుగా మిగిలిపోకూడదు. మనోవిజ్ఞాన శాస్త్ర ప్రకారం మానవుడు తన చుట్టూ ఉన్న పరిసరాల్లో తిలకించే ప్రతి విషయాన్ని అవగాహన చేసుకుని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత ఎందుకు, ఏమిటి ,ఎలా అనే ప్రశ్నలకు వేసుకుని సమాధానం దొరికినప్పుడే దానికి సరిగా స్పందించే తీరు నమ్మకమైనదిగా ఉంటుందని అనిపిస్తుంది. నిర్దిష్టమైన సరైన విశ్వాసం మనిషి ఆత్మ స్థైర్యానికి ప్రతీకగా నిలుస్తుంది ఇదే గనుక వ్యతిరేకంగా స్పందిస్తే అది మరో రూపం దాలుస్తుంది. చివరకు అచేతన స్థితిలోకి నెట్టి వేయబడుతుంది. ఇది మానవునిఆలోచన ధోరణిని బట్టి మారుతూ ఉంటుంది. సాంకేతికపరమైన అభివృద్ధి ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న శాస్త్రాన్ని సాంకేతికతను ఆధ్యాత్మికంతో జోడించే విధానం తరచుగా గోచరిస్తూ ఉంటుంది. అంతరిక్ష ప్రయోగాల నుండి మొదలు మానవుని దైనందిన జీవితం వరకు జీవితంలో నిర్ణీతమైన మంచి ఘడియలు, పంచాంగాల లాంటి వాటి పరిమితిలోనే పనులు చేయడం అనేది చూస్తుంటాం. చాలావరకు ముహూర్తాలను పెట్టుకుని పనులను ప్రారంభిస్తుంటారు. ప్రేతాత్మలు ఉంటాయని వాటిని



నిలువరించేందుకు పరమాత్మ స్వరూపాన్ని నమ్ముకోవడం చేసిన పనులు సక్రమంగా జరగడానికి విఫలం కాకుండా ఉండడానికి పూజలను నిర్వహించడం వ్యతిరేక భావనలను దుష్టశక్తులను అధిగమించడానికి దైవం అనే అంశం ముందుకు తీసుకురావడం ఇలాంటి ఎన్నో విషయాలు గమనిస్తే కొన్నిసార్లు మానవ మేధస్సు ఎంత ఉన్నతమైందో అంత భయం భక్తితో కూడుకున్నదని అనిపిస్తుంటుంది. గారడి విద్యలు లాంటివి ఎన్నో వినోదాత్మకంగా చాలావరకు అందరినీ రంజిపచేస్తుంటాయి. ఇలాంటి గారడీ విద్యలే మోసగాళ్ల చేతిలోకి వెళ్లి సమాజంలో మూఢవిశ్వాసాలను అధికంగా నమ్మేవారిని మోసం చేయడానికి దోహదపడతాయి. సాధ్యమైనంత వరకు భౌతికపరంగా వాస్తవికతను గుర్తించి నిజాన్ని కళ్ళతో చూసినప్పుడే విశ్వాసాలను నమ్మాలి కానీ ఏదో చెప్తే ఊహ ప్రపంచంలో కెళ్ళి చెప్పింది నమ్మితే అది నిజం కాదు. అలాంటప్పుడు అతి విశ్వాసాలు కూడా మితిమీరితే ఉపద్రవాలే వస్తాయి. విశ్వాసం ఉంటేనే మనిషి బతుకు జీవన విధానంలో అనుకున్నది సాధించగలరు. అదే మూఢవిశ్వాసాలు అయితే మానవ జీవన విధానాలు అనేక రకమైనటువంటి సమస్యలు తెచ్చి పెడుతుంటాయి . గతంతో పోలిస్తే సైన్స్ బాగా అభివృద్ధి చెందినప్పటికీ ఇప్పటికి ఎక్కువ శాతం మూఢవిశ్వాసాలపైన ఆసక్తి కనబరుస్తున్న వారులేకపోలేదు. కొందరు జన్మనామాన్ని, రాశులు నక్షత్రల ప్రామాణికంగా జాతకాలను సరిపోల్చుకుంటారు . చంద్రగ్రహణం సూర్యగ్రహణం ప్రభావాలను సైన్స్ దృష్టితో సరిచూడని వారు ఇప్పటికీ లేకపోలేదు. ఇలాంటివి ఎన్నో విషయాలు మానవ సమాజంలో అడపా దడపా గోచరిస్తుంటాయి. ఆధునిక యుగంలో కూడా మూఢవిశ్వాసాలపై ఆసక్తి అధికంగానే చూపిస్తున్న వారు ఎక్కువగానే ఉంటున్నారు. తద్వారా కొంతమంది వీటిని ఆసరా చేసుకుని సొమ్ము చేసుకోవడానికి వివిధ అవతారాలు ఎత్తి ప్రజలను నమ్మబలికి వారి నమ్మకాలను చివరికి వమ్ము చేసి మోసం చేస్తున్న మోసగాళ్లు మూఢవిశ్వాసాల పేరు మీద లక్షలాది రూపాయలు వసూలు చేసి పారిపోతున్నారు. నమ్మకాలు కూడా కొన్నిసార్లు అర్థరహితంగా మారుతుంటాయి. ఒక విషయంపై లోతుగా ఆలోచించే విధానం మానవ సమూహాల మధ్య ఒకేవిధంగా ఉండదు. ఏదైనానష్టం కలిగిస్తుందని మనసుకు అనిపిస్తే సరైన రీతిలో మానవ మేధస్సుకు జవాబు దొరకని పరిస్థితుల్లో మూఢవిశ్వాసాలకు దగ్గరవుతుంటారు. కొన్నిసార్లు సమాజంలో చేతబడి చేస్తున్నారనే నెపంతో కొన్ని ప్రాంతాల్లో అనాగరికంగా అనుమానితులపై దాడులు కూడా జరుగుతున్నాయి. సమాజంలో కొంతమంది మనిషి మానసిక బలహీనతను ఆసరాగా చేసుకుని మంత్రగాళ్లుగా కొత్త అవతారాలు ఎత్తుకొని మోసం చేసే రీతిలో ఏవో కట్టుకథలు చెప్పి డబ్బును దోచుకుపోతున్నారు. కారణాలేవైనా మనసు బలహీనంగా ఉన్నప్పుడే మూఢ విశ్వాసాలను బలంగా నమ్ముతారు. అలాంటి మానసిక బలహీనతల నుండి బయటపడేందుకు వాటిపై అవగాహన కలిగినటువంటి బోధకులు ఆధ్యాత్మిక గురువులు మానసికవేత్తలు శాస్త్రవేత్తలు సామాజిక స్పృహ కలిగిన వారందరూ నిరంతరం సమాజంలో మూఢవిశ్వాసాలపై సమాజానికి స్పృహ కలిగే విధంగా వివరణాత్మకమైన సందేశాలను మరింతగా సమాజంలో విస్తృతపరచాల్సి ఉంటుంది. •

# ప్రజావాక్కు



### సాంకేతికత మానవాళికి సేవకుడిగానే ఉండాలి

**కృత్రిమ** మేధస్సు అనే సాంకేతికవిప్లవం, హరిత ఇంధన పరివర్తన అనే పర్యావరణ ఉద్యమం ఈ ఇరవై ఒకటో శతాబ్దపుఅత్యంత కీలకమైనమార్పులు. కృత్రిమ మేధస్సు లేనిప్రపంచంలో స్వచ్ఛమైన ఇంధనంవైపు సాగే ప్రయాణం సరళంగా అనిపించవచ్చు, కానీ అలా చేయడం వల్ల ఉత్పాదకత, ఆవిష్కరణలు, సామర్థ్యాలలో లభించే అపారమైన ప్రయోజనాలను కోల్పోతాము. కృత్రిమ మేధస్సు శాస్త్రీయపరిశోధనలను వేగవంతం చేయగలదు, విద్యుత్ గ్రిడ్‌లనుసమర్థవంతంగా నిర్వహించగలదు, వనరుల వినియోగాన్ని మెరుగుపరచగలదు. ఇది ఆరోగ్యరక్షణను పటిష్టంచేస్తూ, వాతావరణమార్పులకుఅనుగుణంగా మారుతూ హరిత పరివర్తనను మరింత వేగంగా, ప్రభావవంతంగా మారుస్తుంది. సాంకేతికత ఎల్లప్పుడూ మానవాళికి సేవకుడిగానే ఉండాలి తప్ప యజమాని కాకూడదు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రమాదకరంగా గ్రామీణ రోడ్డు ప్రయాణాలు

**వాతావరణ**మార్పులతో ఇటీవలకాలంలో తీవ్రమైన ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడుతుండడంతో గ్రామీణ రోడ్ల వెంటప్రయాణాలు ప్రమాదకరంగా మారుతున్నాయి. తరుచుగా చెట్ల కొమ్మలు విరిగి రోడ్లపై పడుతుండడం, విద్యుత్‌స్తంభాలు విరిగి పడుతుండడంతో కరెంట్ తీగలుతెగి రోడ్లు ప్రమాదకరంగా మారుతున్నాయి. గ్రామస్థాయిలో అధికారులు వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండి ఇలాంటి పరిస్థితులలో వెంటనే రోడ్లపై ఉన్న చెట్లను తొలగించే విధంగా చర్యలు చేపట్టాలి. విద్యుత్ శాఖవారు విద్యుత్ వైర్లు తెగినచోట ప్రమాదాలు జరగకుండా తగిన హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేసి మరమ్మత్తులు చేయాలి. రోడ్లు బాగా దెబ్బతిన్న చోట సంబంధిత అధికారులు మరమ్మత్తులు చేసే విధంగా చర్యలు చేపట్టాలి.

- తోట యోగేందర్, నల్లగొండ జిల్లా

### ఇండ్ల స్థలాలలో మరుగుదొడ్ల నిర్మాణం

**తెలంగాణ** రాష్ట్రంలోని మండల కేంద్రాలలో ఇండ్ల స్థలాలలో అగ్రవర్ణాల వాళ్ళు అక్రమంగా భూ కబ్జాలు చేసి మరుగుదొడ్లు నిర్మించారు. అడిగితే దాడులు, దౌర్జన్యాలు చేస్తున్నారు. పోలీస్, రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసి నా పట్టించుకోవడం లేదు. అక్రమంగా మరుగుదొడ్లు నిర్మిం చిన వారిపై 1989 ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి. రెవిన్యూ రికార్డులు పరిశీలించి మాదిగలకు న్యాయం చేయాలి.

- కదురు శ్రీనివాస్, వరంగల్

### బాబాలందరూ ఒకటే..మోసగాళ్ళు

**పూణేలో** ఒక మహిళా భక్తురాలిని 15ఏళ్లుగా బంధించి అత్యాచారం జరిపిన రాధామోహన్ మిశ్రాబాబా లాంటివారే బాబాలందరూ. ఒక్కొకడు ఒక్కోరకం. ఒకడు మహిళలను లొంగదీసుకుంటాడు. ఇంకొకడు దిట్టమైన మొగవాళ్ళను ఆకర్షిస్తాడు. మరొకడు ప్రభుత్వభూములు ఆక్రమించి ఆశ్రమం నిర్మిస్తాడు. ఇంకొకడు హత్యలు, మరొకడు అత్యాచారాలు, మాదకద్రవ్యాల అమ్మకాలు ఇంకొకడు, కల్తీసరుకులు, కల్తీమందులు విక్రయిస్తుంటారు. ఇలాంటి బాపతులు దేశమంతా ఉన్నారు. వీరంతా దొంగలే. ఐతే తమాషా ఏమిటంటే వీరికి మన ముఖ్య మంత్రులు, ప్రధానులు సన్మానాలు చేస్తారు. గురుపూజోత్సవం రోజు శాలువాలు కప్పుతారు. సహజంగా బాబాల వద్ద మహిమలు, మహత్యాలు ఉన్నాయని ముఖ్యమంత్రులే భావిస్తారు. మహిమలు మహత్యలు ఎవరివద్ద లేవు. మోసం, అబద్ధం అది ప్రకృతి సూత్రాలకు విరుద్ధం. మరి ఎందుకు ఇలాంటి వారిని అరెస్ట్ చేసి జైళ్లలో పెట్టకుండా ఈసన్మానాలు ఏంటీ?

- నార్నెవెంకట సుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### చేసిన మేలు మరువరు

**కేంద్ర** ప్రభుత్వం 2014లో ప్రారంభించిన స్వచ్ఛ భారత్ కొత్తదేమీ కాదు. ఇందిరాగాంధీ హయాంలోను ఈ పథకం ఉంది. పరిసరాల శుభ్రతకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చిన వారు ఇందిరాగాంధీ. ఈవిషయంలో మొట్టమొదట ప్రజలలో చైతన్యం తెచ్చినవారు ఇందిరాగాంధీ. ఇప్పుడు మన్ కి బాత్ అంటు ప్రధాని మోడీ రేడియో ద్వారా తన మనసులోని భావాలనుప్రజలతో పంచుకుంటున్నట్లుగానే ఆనాటి ప్రధాన మంత్రులు, కేంద్రమంత్రులు, ప్రకృతి వైపరీ త్యాలు, పొరుగు దేశాలతో యుద్ధం వంటివి వచ్చినప్పుడు రేడి యోలో తమ సందేశం వినిపించేవారు. ప్రజలను వ్యక్తి గతంగా కలుసుకుని ధైర్యం చెప్పేవారు. కొండంత చేసినా గోరంత ప్రచారం చేసుకొనేవారు. మహనీయులను మరువరాదు.

- ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### మండలాల పునర్విభజన అవసరం

**జనాభాలో** భారత దేశం ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంది. దేశంలో లోక్‌సభ, రాజ్యసభ, అసెంబ్లీ స్థానాలా సంఖ్య త్వరలో పెరగనున్నాయి. అదే తరహాలో తెలంగాణ రాష్ట్రంలో 10జిల్లాలున్న వాటిని 33 జిల్లాలుగా ఏర్పాటు చేయడం జరిగింది. పరిపాలన సౌలభ్యం కొరకు రవాణా సౌకర్యం, విద్య, వైద్యం, మార్కెట్, ప్రభుత్వ కార్యా లయంలో పనులను దృష్టిలో పెట్టుకొని మండలాల పునర్విభజన చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

అమరావతి వార్త



# నేను ఏ తప్పు చేయలేదు

## రాజకీయ ప్రతీకారంలో భాగంగానే నన్ను జైలుకు : మాజీ ఎమ్మెల్యే బొల్లా

నరసరావుపేట జూన్ 21(ప్రభాతవార్త) తాను ఏ తప్పు చేయలేదని, ఫిర్యాదు లేకుండానే రాజకీయ కక్షతో అక్రమంగా నన్ను అరెస్టు చేశారని వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. నరసరావుపేటలోని తన స్వగృహంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.లోకేష్, రెడ్ బుక్ రాజకీయాల వల్లే నా అరెస్టు జరిగిందన్నారు. నేను ఎక్కడా దోపిడీలకు పాల్పడలేదని, అలాంటి అవసరం తనకు లేదన్నారు. సాయికృష్ణ మరణం ఈ ప్రభుత్వ పోలీసు వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనమన్నారు నా నిజాయితీ గురించి ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుకే బాగా తెలుసునన్నారు. విజ్ఞాన్ సంస్థల భూ ఆక్రమణలపై సర్వే చేయిస్తే నిజాలు బయటపడతాయన్నారు. నేను కోట్ల రూపాయల జీఎస్టీ, ఆదాయపు పన్నులు చెల్లిస్తున్నాన్నారు. ప్రభుత్వ ఆస్తులు కొల్లగొట్టింది ఎంపీ కుటుంబమే, నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. వైయస్ఆర్‌సీపీని ఉపయోగించుకుని ఎదిగిన వ్యక్తి లావు శ్రీకృష్ణదేవరాయలేనన్నారు ఎంపీ ఎప్పుడు పిలిచినా బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నానన్నారు.జగన్ చెప్పిందే చేసాను, చేసింది చెబుతాను అన్నారు. చంద్రబాబు, టీడీపీ నాయకులు ప్రజలపై ప్రతీకార రాజకీయాలు చేస్తున్నారని, రానున్న ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి సంక్షేమ పథకాలు కనిపించడం లేదన్నారు. రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి ప్రజలకు మంచి చేయాలని కోరారు. కక్షసాధింపు చర్యలు ఆపి ప్రజా సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు. ఇటీవల బెయిల్‌పై విడుదలైన ఆయనను నరసరావుపేటలోని స్వగృహంలో మాజీ మంత్రి విడదల రజని, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పార్టీ నేత గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డి లు బ్రహ్మనాయుడిని పరామర్శించి సంఘీభావం తెలిపారు. అండగా నిలిచిన అందరికీ కృతజ్ఞతలు... మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడునాకు అండగా నిలిచిన పార్టీ అధినేత వైయస్ జగన్, మా పార్టీ నాయకులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, విడదల రజని, నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఘనంగా పారిశ్రామికవేత్త తులసి రామచంద్ర ప్రభు, తులసి కృష్ణ చైతన్య జన్మదిన వేడుకలు

, గుంటూరు జూన్ 21,ప్రభాత వార్త ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ తులసి రామచంద్ర ప్రభు, ఆయన కుమారుడు తులసి కృష్ణ చైతన్య ల జన్మదిన వేడుకలు ఆదివారం నాడు రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు, అభిమానుల సమక్షంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఏటుకూరులోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో తులసి రామచంద్ర ప్రభు, తులసి కృష్ణచైతన్యల జన్మదిన వేడుకలు టీడీపీ సీనియర్ నాయకులు ఉగ్గిరాల సీతారామయ్య ఆధ్వర్యంలో ఎంతో వైభవోపేతంగా జరిగాయి.గుంటూరు నగరమంతా రామచంద్ర ప్రభు ఫ్లెక్సీలతో కళకళలాడింది . 80 కేజీల భారీ



కేకును కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ , కూటమి నాయకులు మరియు ఏటుకూరు గ్రామ ప్రజల సమక్షంలో తులసి రామచంద్ర ప్రభు కట్ చేసారు.పాఠశాల విద్యార్థులు యోగాసనాలు, భరతనాట్యం ప్రదర్శించారు. రామచంద్ర ప్రభు చేస్తున్న సేవలను డాక్టర్ పెమ్మసాని కొనియాడారు . జిల్లా పరిషత్ హైస్కూల్ లో నూతనంగా నిర్మించిన అసెంబ్లీ హాలును డాక్టర్ పెమ్మసాని , తులసి రామచంద్ర ప్రభు ప్రారంభోత్సవం చేసారు. స్థానిక అరండల్ పేట లోని యోగి భవన్ లో వివిధ పార్టీల నాయకులు ,కార్యకర్తలు పాల్గొని ప్రభుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నేతలు వారిని పూలదండలతో, పుష్పగుచ్ఛాలతో , దుశ్శాలువాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. తొలుత ప్రభు భరతమాత చిత్రపటానికి పూలమాలను అర్పించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన తులసి రామచంద్ర ప్రభు గారి అభిమానులకు, శ్రేయోభిలాషులకు, తులసి గ్రూప్ సిబ్బందికి అల్పాహారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తులసి రామచంద్ర ప్రభు మాట్లాడుతూ ఆత్మీయుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకంగా ఉందన్నారు. పేద ప్రజల అభ్యున్నతికి తులసి సంస్థలు బాసటగా నిలుస్తాయన్నారు. తులసి గ్రూపు సంస్థల ద్వారా రెండువేల మందికి పైగా ఉపాధి కల్పించామని, పేద విద్యార్థులకు 25 ఏళ్లకు పైగా ఉపకారవేతనాలు అందిస్తున్నామని మరిన్ని ప్రజోపయోగ కార్యక్రమాలు భవిష్యత్ లో కూడా చేస్తామని తెలియజేశారు. అలాగే ఈరోజు అంతర్జాతీయ యోగ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసారు. యోగ చేయడం వలన వచ్చే ప్రయోజనాలను వివరించారు. ఒత్తిడిని తట్టుకుని ఎలా జీవించాలనేది యోగ చేయడం ద్వారా మాత్రమే సాధ్యపడుతుతుందని తెలియజేసారు .

అరండల్ పేటలోని తులసి సంస్థల కార్యాలయంలో, ఫ్యాక్టరీలలో సంస్థ ఉద్యోగులు, తులసి అభిమానుల సమక్షంలో తులసి రామచంద్ర ప్రభు, తులసి కృష్ణ చైతన్య జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా తులసి సంస్థలను నమ్ముకుని కష్టపడి పనిచేసే వందలమంది ఉద్యోగులు వున్నారని వారి నమ్మకమే తులసి గ్రూపు సంస్థల అభివృద్ధికి కారణమని శ్రీ ప్రభు అన్నారు. ప్రతి ఉద్యోగి కష్టపడి పనిచేస్తే అది దేశ ప్రగతిలో భాగం అవుతుందని, త్వరలో మరికొన్ని సంస్థలను స్థాపించి మరింత మందికి జీవన భృతిని కల్పించగలమని తమ ఉద్యోగులను ఉద్దేశిస్తూ ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో జే ఎస్జి పి జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, టీడీపీ నేతలు వడ్రాన్నాం హరిబాబు నాయుడు, దేగల ప్రభాకర్ , కార్పొరేటర్లు పోతురాజు సమత , యర్రంశెట్టి పద్మావతి, దాసరి లక్ష్మి దుర్గ, వాసు, డాక్టర్ కోటినాగయ్య , కృష్ణార్జునరావు , బళ్ళ నరేంద్ర , వ్యాపారవేత్త మలిశెట్టి సుబ్బారావు, సుప్రీమ్ సర్జికల్స్ జవహర్ తోటకూర సుబ్బారావు, దళవాయి సుబ్రహ్మణ్యం, కనకం నరసింహారావు, నాగం అంకమరావు, తోట శ్రీనివాస్, తిరుమలశెట్టి రమేష్, ఉగ్గిరాల సీతారామయ్య మిత్రమండలి, వీరబాబు, రాగం సదా, లక్ష్మిశెట్టి నాని , స్టే రమేష్, ఉగ్గిరాల రాజా, ఉగ్గిరాల కోటేశ్వరరావు,ఎల్ ఐ సి రమణయ్య, ఆంజనేయులు, షేక్ ఖాశిం, శానం రమేష్, బర్మా ప్రసాద్, శిఖా బాలు, మామిడాల రాజేష్, డాక్టర్ చందు అజయ్, అంకమ్మరావు గురూజీ, చైతన్య, అశోక్ , శివమణి , వంశీధర్, శివన్నారాయణ , గుంటూరు జిల్లా పోలీస్ అధికారుల సంఘం వారు తదితరులు పాల్గొన్నారు.

# యోగతో సంపూర్ణ శారీరక,మానసిక ఆరోగ్యోద్యమం

పెడన జూన్21,ప్రభాతవార్త : యోగద్వారా మానసిక శారీరక ధృఢత్వం సాధించవచ్చునని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు.ఆదివారం పెడన పట్టణంలోని దేవాంగ కళ్యామండపంలో జరిగిన అంతరాష్ట్రీయ మోగ దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని యోగాసనాలు గావించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో ఒత్తిడి ప్రభావంతో ప్రజలు అనేక మానసిక శారీరక రోగాలు పాలవుతున్నారని యోగద్వారా ఒల్తిడిని జయించవచ్చని అన్నారు.భారతదేశంలో మన పూర్వీకుల నుంచి నేర్చుకున్న యోగ అనేక ప్రపంచదేశాలకు ఆదర్శం కావడం భారతీయులుగా మనం గర్వించాలని తెలిపారు.ప్రతిఒక్కరూ దైనందిన జీవితంలో యోగని భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అధికారులు,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గాదే సాయికృష్ణ కేసును సిబిఐకి అప్పగించాలి

విజయవాడ, జూన్ 21 (ప్రభాతవార్త) : రాష్ట్రంలో తీవ్ర సంచలనం సృష్టించిన గాదే సాయి కృష్ణ మిస్సింగ్కేసును సిబిఐకి అప్పగించాలని పౌర హక్కులు మరియు మహిళా ఐక్యవేదిక రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సమాజంలో శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసు వ్యవస్థ పాత్ర అత్యంత కీలకమైనదని, న్యాయ వ్యవస్థను, పోలీసు వ్యవస్థను పూర్తిగా గౌరవిస్తామని అదే సందర్భంలో ఇలాంటి ఘటనలు సమాజంలో చోటు చేసుకోవడం తీవ్ర ఆందోళనకరమన్నారు. ఈ కేసు వెనుక ఉన్న పూర్తి నిజానిజాలు నిగ్గుతేలాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ మిస్సింగ్ కేసులో అన్ని కోణాల్లో నిజాలు బయటకు రావడానికి తక్షణమే సిబిఐవిచారణ జరిపించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చట్టాన్ని, రక్షణను మరింత బలోపేతం చేయాలి.బాధిత కుటుంబానికి న్యాయం త్వరగా మరియు నిష్పక్షపాతంగా న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలి.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేయాలి

విజయవాడ తూర్పు, జూన్ 21 (ప్రభాతవార్త): భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేయాలని, ప్రమాద బీమా 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జులై 1న విజయవాడ ధర్నా చౌక్ లో జరిగే ధర్నాకు సంబంధించిన పోస్టర్ ను ఆదివారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ కన్వీనర్ ఎం. రామకృష్ణ ఆవిష్కరించారు. జులై ఒకటిన జరిగే రాష్ట్ర ధర్నాకు భవన నిర్మాణ రంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులోకానికి పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాల అమలు పరచుకోవడంలో కార్మికుల ఐక్యత చాటాలని అన్నారు. 1996 కేంద్ర చట్టం ప్రకారం 2007 సంవత్సరంలో సంక్షేమ బోర్డు కార్మికుల పోరాటం ఫలితంగా ఏర్పడిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో సంక్షేమ బోర్డు పథకాలు పూర్తిస్థాయిలో అమలు కాకుండా కేవలం సహజ మరణానికి రూ. 80 వేలు, వివాహ కానుక మరియు ప్రసూతి క్రింద 20వేలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపు కుంటున్నారని విమర్శించారు. పక్క రాష్ట్రం తెలంగాణలో ప్రమాద బీమా 10 లక్షలు సహజ మరణానికి రెండు లక్షలు ఇస్తుంటే కూటమి ప్రభుత్వం ప్రమాద బీమా నేతివేయటం మిగిలిన పథకాలు నిధులు కేటాయించడం దురదృష్టకరం. ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించకపోయినా రాష్ట్రంలో నిర్మాణరంగం నుంచి వచ్చే ఒక శాతం సెస్ మరియు కార్మికులు బోర్డు కట్టే రుసుము ద్వారా వచ్చే నిధులతో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఇంకా వేల కోట్ల రూపాయలు బోర్డులో మిగిలి ఉంటాయని అన్నారు.

# మంత్రి కొల్లు రవీంద్రకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన శాలివాహన సంఘం నాయకులు

విజయవాడ (గాంధీనగర్) ,జూన్ 21, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గనులు, భూగర్భశాఖ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర జన్మదినోత్సవంసందర్భంగా ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంఘం రాష్ట్ర నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఐలాపురం భాస్కర శ్రీనివాస్, ఏపి మాజీ ఆర్టీఐ కమీషనర్ ఐలాపురం



రాజా మంత్రిని కలిసి ఘనంగా అభినందనలు తెలిపారు. ఈ మర్యాదపూర్వక భేటీలో కుమ్మర (శాలివాహన) సామాజిక వర్గ అభ్యున్నతికి సంబంధించిన పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా గత ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. నెం.లు 274,1076 లను తక్షణమే అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ జి.ఓ.ల అమలు కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కుమ్మర వృత్తిదారులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్నారని, వీటి ద్వారా వేలాది కుటుంబాలకు మేలు జరుగుతుందని నాయకులు వివరించారు.సంఘ నాయకులు సమర్పించిన వినతిపై మంత్రి కొల్లు రవీంద్ర సానుకూలంగా స్పందించారు. ఈ అంశాన్ని పరిశీలించి, సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా అధ్యక్షులు బొమ్మిన శ్రీనివాస్, విజయవాడ సిటీ అధ్యక్షులు దుర్గ ప్రసాద్, ఇతర రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# ఏఎన్‌యులో ప్రశాంతంగా నీట్ రీ-ఎగ్జామ్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూన్21, ప్రభాతవార్త: ఏఎన్‌యులో నీట్ రీ -ఎగ్జామ్ ఆదివారం ప్రశాంతంగా జరిగింది. నీట్ రీ ఎగ్జామ్ సిటి అసిస్టెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.చంద్రమౌళి వివరాలు వెల్లడించారు. పరీక్షకు 2280మంది హాజరుకావాల్సి ఉండగా వారిలో 145మంది గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్ష విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతీ ఒక్క అధికారికి, ఉద్యోగికి, అధ్యాపకులకు ధన్యవాదాలు తెలిపారు. కాగా 11గం.ల నుంచి విద్యార్థులకు అనుమతి ఇచ్చి వారికి కేటాయించిన పరీక్షా కేంద్రాల బ్లాక్‌లకు చేరుకునేందుకు వర్సిటీ మెయిన్ గేట్ నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటుచేశారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. అబ్జర్వర్‌లు, ఛీఫ్ సూపరింటెండెంట్‌లు, ఇన్విజిలేటర్లు, సిబ్బంది, పోలీసులు అందరు పరీక్ష ప్రశాంతంగా జరిగేందుకు సహకరించారు. గతంలో మెయిన్‌గేట్ వద్ద జరిగిన ఇబ్బందులు పునరావృతం కాకుండా పెదకాకాని, మంగళగిరి పోలీసులు, సిఐఎస్ఎఫ్ దళాలు గస్తీ నిర్వహించారు.

# టూరులో ప్రశాంతంగా ముగిసిన నీట్ యూజీ 2026 రీ ఎగ్జామ్

గుంటూరు విద్య మే 3 ప్రభాతవార్త : ఎంబీబీఎస్ బీడీఎస్ బీఎస్సీ నర్సింగ్ ఇతర యూజీ వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో జరిగిన నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రన్ టెస్ట్ నీట్ యుజి 2026 రీ ఎగ్జామ్ ఆదివారం గుంటూరు నగరంలోని వివిధ పరీక్ష కేంద్రాలలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రశాంతంగా జరిగింది. గుంటూరు నగరంలోని ఏసీ కళాశాల, ప్రభుత్వ మహిళా కళాశాల హిందూ కళాశాల తదితర పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు ఓఎంఆర్ సిస్టంలో పరీక్ష రాశారు. ప్రతి కేంద్రంలో కూడా విద్యార్థుల ఆరోగ్య సమస్యల అంశాలలో ముందస్తుగా ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు . ఎక్కడా కూడా ఎలాంటి అవాంతరాలు చోటు చేసుకోకుండా ఉండటానికి జిల్లా యంత్రాంగం సమగ్ర చర్యలను తీసుకుంది. నిర్దిష్ట పరీక్ష ప్రారంభానికి నిమిషం ఆలస్యమైనా పరీక్ష ప్రాంగణంలోనికి అనుమతించే ప్రసక్తే లేదని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ముందుగానే అభ్యర్థులకు నిబంధనలో భాగంగా తెలియజేయడంతో, అభ్యర్థులు ఆయా పరీక్ష కేంద్రాలకు ఉదయం 11 గంటల నుంచి చేరుకోవటం ప్రారంభించారు. మొబైల్ ఫోన్లు ,స్మార్ట్ వాచీలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, క్యాలిక్యులేటర్లు ఇతర కాగితాలను ఎక్కడా కూడా అనుమతించలేదు .ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒకటిన్నర వరకు అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లోనికి అనుమతించారు. ఆఫ్ లైన్ విధానంలో జరిగిన ఈ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల నుంచి బయోమెట్రిక్ విధానంలో హాజరును నమోదు చేశారు. నీట్ అత్యంత ప్రతిష్టాత్మమైన పరీక్ష కావడంతో పోలీసులు కూడా అన్ని పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. ఇంటర్నెట్ సెంటర్లు జిరాక్స్ మిషన్ల షాపులు ఆయా పరీక్ష కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ఉన్న అంశాలలో వాటిని మూసివేయించారు. ఎట్టకేలకు పరీక్ష ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్యులు అందజేత

గుంటూరు విద్య జూన్ 21 ప్రభాతవార్త : గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి వారి కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేస్తూ అనారోగ్యంతో రత్నావళి చనిపోవడంతో వారి కుమార్తె అయినటువంటి కుమారి శీలం క్రాంతి ని గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం బాషా బోయపాలెం డైట్ నందు జూనియర్ అసిస్టెంట్ క్యాడర్లో నియామక ఉత్తర్వులు ఇవ్వటం జరిగినది ఇంత త్వరగా చొరవ తీసుకొని వెంటనే ఉత్తర్వులు అందించిన జిల్లా విద్యాశాఖ అధికారి వారిని స్కూల్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ నాయకులు వజ్ర బాబు మరియు టీవీ శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు జగదీష్ మరియు రాంబాబు పాల్గొన్నారు

# దినచర్యలో భాగంగా యోగా సంపూర్ణ ఆరోగ్యానికి మార్గం

## కృష్ణాజిల్లా కలెక్టర్ డీకె.బాలాజీ

కంకిపాడు జూన్21,ప్రభాతవార్త : యోగాను దినచర్యలో భాగంగా చేసుకోవాలని కృష్ణాజిల్లా కలెక్టర్ డీ.కె.బాలాజీ తెలిపారు.యోగాను ప్రతిఒక్కరూ దినచర్యలో భాగం చేసుకొని ఆరోగ్యవంతమైన జీవనవిధానాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.అంతర్జాతీయ 12వయోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉయ్యూరులోని ఏజీఎస్టీ సిద్దార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల క్రీడా మైదానంలో ఆయుష్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి సామూహిక యోగా కార్యక్రమంలో పాల్గొని యోగ ఆసనాలు గావించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగను నిత్యజీవితంలో



భాగంగా చేసుకుంటే వ ా న ్ న ి క ్ చురుకుదనం,ఏకాగ్రత గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. విద్యార్థులు యోగాను సాధన చేయడంవలన చదువుపై దృష్టి పెరగడంతోపాటు తక్కువ సమయంలో ఎక్కువ విషయాలను అర్థం చేసుకొనే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు.ప్రతిరోజూ ఒక గంట సమయం యోగకు కేటాయిస్తే అదే మీ ఆరోగ్య పంటగా మారుతుందని సూచించారు.వయస్సు పెరిగేకొద్దీ ఆరోగ్య సమస్యలను యోగ ద్వారా నివారించవచ్చని తెలిపారు.విద్యాసంస్థల యాజమాన్యాలుకూడా యోగాను తమ పాఠ్యప్రణాళికలో భాగంగాచేర్చి ప్రతిరోజూ విద్యార్థులతో సాధన చేయించాలని సూచించారు.యోగను జీవితంలో భాగం చేసుకుంటే అన్నిరంగాల్లో విజయం సాధించవచ్చని పెనమలూరు ఎమ్మెల్యే బోడేప్రసాద్ తెలిపారు.ఆరోగ్యమే మనిషికి అత్యంత విలువైన సంపద అని నేటి యువత సెల్‌ఫోన్లతో,మద్యం,డ్రగ్స్‌కోసం సమయాన్ని కేటాయిస్తూ తమ బంగారుభవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అదే సమయం యోగసాధనకు వెచ్చిస్తే జీవితాంతం ఆరోగ్యంగా ఉండవచ్చని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌ను నెలకొల్పవచ్చని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్,పెనమలూరు ఎమ్మెల్యే బోడేప్రసాద్,గౌడ కర్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి,ఏపీ నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ,ఉయ్యూరు ఆర్డీవో ఎస్.కరుణకుమారి,రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.వెంకటేశ్వరప్రసాద్,విశ్వశాంతి అధినేత మాదల సుబ్రహ్మణ్యేశ్వరరావు,యోగ సమన్వయకర్త వాహిని,పర్యాటకశాఖ అధికారి రామ్‌లక్ష్మణరావు,డిప్యూటిడిఈవో పద్మారాణి,యోగశిక్షకులు నాగరాజు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుపై కేసు నమోదు

వినుకొండ రూరల్.21 ప్రభాతవార్త: అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించిన వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పై పోలీసులు కేసు నమోదు చేశారు.హైదరాబాదు లోని గండిపేట లో నకిలీ పత్రాలు సృష్టించి ఉన్నత అధికారుల సంతకాలు ఫోర్జరీ ప్రభుత్వ నకిలీ జీవోలు సృష్టించి ,సుమారు1500 కోట్ల విలువైన ,పది ఎకరాల ప్రభుత్వ భూమిని, స్వాహా చేశారని ఆరోపణల నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే, కోర్టు లో బ్రహ్మనాయుడుని హాజరపరచగా 14 రోజులు రిమాండ్ అనంతరం బ్రహ్మనాయుడుని షరతులతో కూడిన బెయిల్ పై విడుదలయ్యారు. శనివారం నరసరావుపేట నుండి వినుకొండ వస్తుండగా విఠం రాజు పల్లి వద్ద పోలీసులు మాజీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడుని అడ్డుకున్నారు. ఈ సందర్భంలో వైయస్సార్ పార్టీ కార్యకర్తలకు పోలీసులకు కొంత వాగ్వాదం జరిగింది, మాజీ ఎమ్మెల్యే సుమారు గంటల పాటు అంతరాయం జరిగింది. ఈ క్రమంలో బొల్లాపై అనుమతి లేని ర్యాలీ, గుంపులు గుంపులుగా కార్యకర్తలు రోడ్లపై రావడంతో, పోలీసులు కేసు నమోదు చేసినట్లు వినుకొండ పట్టణ సిఐ ప్రభాకర్ తెలిపారు.

# ఏటుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.9 లక్షల వ్యయంతో నిర్మించిన షెడ్ ప్రారంభం

## ఉగ్గిరాల సీతారామయ్య న్యాయకత్వంలో భారీ ర్యాలీ

గుంటూరు, జూన్ 21,ప్రభాతవార్త : ఏటుకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టిడిపి నాయకులు ఉగ్గిరాల సీతారామయ్య ఆధ్వర్యంలో రూ.9 లక్షల వ్యయంతో నిర్మించిన షెడ్‌ను కేంద్ర గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా 250 మందికి పైగా విద్యార్థులకు యోగా మ్యాట్స్, యోగా టీషర్ట్స్ పంపిణీ చేశారు. అనంతరం ప్రముఖ పారిశ్రామికవేత్త, సేవా దృక్పథం కలిగిన తులసి రామచంద్ర ప్రభు గారి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపదను



సంపాదించడం గొప్ప విషయం అయితే, దానిని సమాజానికి తిరిగి ఇవ్వాలనే ఆలోచన మరింత గొప్పది అని అన్నారు. తులసి రామచంద్ర ప్రభు విద్య, ఆరోగ్యం, సామాజిక సేవ రంగాల్లో అందిస్తున్న సేవలు ఎంతో మందికి స్ఫూర్తిదాయకం. వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందిస్తూ సమాజాభివృద్ధికి తోడ్పడుతున్నారు.ఏది అడిగినా కాదనకుండా విద్యా, వైద్య, సామాజిక కార్యక్రమాలకు సహకరిస్తూ సేవా భావాన్ని చాటుతున్నారు.ఉగ్గిరాల సీతారామయ్య ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే నాయకుడు. విద్యార్థుల కోసం రూ.9 లక్షల వ్యయంతో షెడ్ నిర్మించడం, 250 మందికి పైగా విద్యార్థులకు యోగా మ్యాట్స్, యోగా టీషర్ట్స్ అందించడం అభినందనీయం.విద్య, ఆరోగ్యం,



యువత అభివృద్ధికి దోహదపడే కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ ప్రాంత ప్రజలు తెలియజేసిన 22ఏ భూముల సమస్యలు, చెరువుల అభివృద్ధి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , పాఠశాల అవసరాలు వంటి అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తాం.ప్రజలు చూపించిన ప్రేమ, అభిమానం, విశ్వాసానికి తగిన విధంగా ఈ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాం. ఈ కార్యక్రమంలో ఉగ్గిరాల సీతారామయ్య గుంటూరు జిల్లా జనసేన నాయకులు గాదె వెంకటేశ్వరరావు ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ఛైర్మన్ దేగల ప్రభాకర్ , డీసీఎంఎస్ ఛైర్మన్ వడ్రానం హరి బాబు గారు, ప్రత్తిపాడు జనసేన పార్టీ సమన్వయకర్త కొర్రపాటి నాగేశ్వరరావు , కార్పొరేటర్ పోతురాజు సమత , తులసి రామచంద్ర ప్రభు, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గురుకులానికి రోడ్డు లేక విద్యార్ధుల అవస్థలు

యడ్లపాడు, జూన్ 21, ప్రభాతవార్త : మండల పరిధిలోని వంకాయలపాడు పంచాయితీ పరిధిలోని బోయపాలెం సమీపంలోని కొండవీడు కొండల సమీపంలో గత 2017వ సంవత్సరం ఫిబ్రవరి 22వ తేదిన సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలకు అనాటి ప్రభుత్వం శంఖుస్థాపన గావించారు. ఈ పాఠశాల నియోజకవర్గంలోనే ప్రథమం అవుతుందని నాడు తెలిపారు. నాడు అధికారుల తెలిపిన





నమూనాలు నేడు కాలక్రమేణా మార్పులు చెందుతూ కుదిస్తూ నిర్మాణాలు గావించవల్సిన పరిస్తితి వచ్చిఎట్టకేలకు పూర్తి గావించి గత ప్రభుత్వంలో గురుకులాన్ని ప్రారంభించటం జరిగింది.

..ప్రధాన సమస్య రహదారి : అది నుండి గురుకుల పాఠశాలకు రహదారి విషయంలో తర్జన భర్జన పడుతూ మార్గాలను మారుస్తూ చివరికి ఒక రహదారిని ఖాయం చేసి దానిని అందుబాటులోకి తీసుకు రావాలని ప్రయత్నం చేయటం జరిగింది. దీనికి సంబంధించి ప్రధాన రహదారి పనులకు జిల్లా పరిషత్ నుండి అయిదు లక్షల రూపాయల నిధులతో నిర్మాణం మంజూరు చేయించి స్థానిక పంచాయితీ అనుమతులు తీసుకోని కచ్చా రోడ్డు నిర్మాణం గావించటం జరిగింది. తదుపరి ప్రస్తుతం పాఠశాల నుండి 500మీటర్ల మేర సీసీ రోడ్డు సుమారు 50లక్షలతో నిర్మితం చేయటం జరిగింది. ఇది నేడు పరిరక్షణ లేక పిచ్చి కంపతో నిండి పోయింది. కొంత భాగంగా రహదారి మార్గ మధ్యలో అడ్డంకులు కల్పించటం వల్ల రహదారి పూర్తిగా మూసుకు పొయిందని, దీని కారణంగా నిదులు ఖర్చు చేసి వేసిన కొంత రహదారి నిరుపయోగంగా ఉందని, దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి విద్యార్దులు పడుతున్న ఇబ్బందులు గుర్తించి రహదారి ఏర్పాట్లు చేయాలని విద్యార్దుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

..ఈ పాఠశాలను నాబార్డు నిధులు 21.17కోట్ల రూపాయలతో 8.17ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటుకు సిద్దంచేసారు. ఇందులో వెయ్యి మంది విద్యార్దులు ఉండేవిధంగా వసతి గృహం, పాఠశాల బిల్డింగ్, డైనింగ్, కిచన్ వంటివి మూడంతస్తుల నిర్మాణాలు, అదేవిధంగా ఉపాధ్యాయులకు మూడంతస్తుల వంటివి 6 వసతి సముదాయాలు ప్రిన్సిపాల్ వసతి గృహం, త్రాగునీటి అవసరాల నిమిత్తం 65వేల సామర్థ్యం కలిగిన ట్యాంక్ ఏర్పాట్లు చేయటం జరిగింది. భవిష్యత్‌లో ఇంకా ఇంటర్, డిగ్రీ, ఐఐటి వంటి కోర్సులు ప్రవేశపెట్టే అవకాశం ఉందని తెలుపుతున్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకోని భవిష్యత్‌లో గురుకులానికి వెళ్ళే మార్గంకు ఉన్న సమస్యలను తొలగించి విద్యార్దుల అవస్దలను తీర్చాలని కోరుతున్నారు.

# వంకాలయపాడు గ్రామంలో ప్రారంభమైన శ్రీ పోలేరమ్మ అమ్మవారి కొలుపుల జాతర

యడ్లపాడు, జూన్ 21, ప్రభాతవార్త : మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామంలోని గ్రామ దేవత అయిన శ్రీ పోలేరమ్మ అమ్మ వారి గ్రామ కొలుపుల కార్యక్రమం అధివారం ఘనంగా ప్రారంభమైనాయి. ఈ కార్యక్రమాలు అదివారం నుండి 24వ తేది బుధవారం వరకు నిర్వహించటం జరుగుతుందని, చివరి రోజు భారీ అన్న ప్రసాద వితరణ గావించటం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే తొలి రోజు అదివారం అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు, హోమ కార్యక్రమాలను నిర్వహించటం జరిగిందని, ఇందులో దంపతులు పాల్గొని పూజలు నిర్వహించటం జరిగిందన్నారు. కార్యక్రమాలను అలయ అభివృద్ధి కమిటి మరియు గ్రామ ప్రజల పర్యవేక్షణలో నిర్వహించుతున్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

యడ్లపాడు, జూన్ 21, ప్రభాతవార్త : మండల కేంద్రం యడ్లపాడు గ్రామంలోని పిఅర్ విజ్ఞాన కేంద్రం నందు అదివారం అలోకం వెంకాయమ్మ, పెద్దబ్బయ్య చారిటబుల్ ట్రస్టు మరియు అలోకం వెంకాయమ్మ చతుర్ద సంస్మరణోత్సవం సందర్భంగా ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వారి వెంకటలక్షి ్మ నేత్రాలయం కారంచేడు బ్రాంచ్ ఆధ్వర్యంలో సుదీర్ఘ అనుభవం కలిగిన కంటి వైద్యులచే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శుక్లాలు, పొరలు, నీటికాసులు, నల్లగుడ్డు సమస్యలు, మసకలు, కంటి గడ్డలు, బి.పి. మరియు షుగర్ వలన వచ్చే డయాబెటిక్ రెటినోపతి మొదలగు అన్ని రకముల కంటి సమస్యలకు ఉచితముగా వైద్య సంప్రదింపులు అందజేసారు. ఈ వైద్య శిబిరానికి మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి రోగులు భారీగా తరలి వచ్చారు.

## యోగ వ్యాయామం కాదు.. ఆరోగ్య, ప్రశాంత, సంతోషకర జీవన సాధనకు గొప్ప మార్గం : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జూన్ 21, ప్రభాతవార్త: ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబుల పాలన విజయాల రహస్యసాధనాలు.. యోగా, ధ్యానాలే. .. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి ఆరోగ్య సంరక్షణ సంకల్పమే ధ్యేయంగా యోగాంధ్ర కొనసాగుతుంది. .. ప్రజలతో కలిసి యోగా వేడుకల్లో పాల్గొన్న ప్రత్తిపాటి.ఆరోగ్యవంతమైన , ఆనందకరమైన రాష్ట్ర నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు యోగాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భారతీయ ఆరోగ్య సాధన యోగా భాగం కావాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ఆదివారం



ఆయన స్థానిక సీ.ఆర్ కాలనీ పార్క్ లో, సాదినేని చౌదరయ్య పాఠశాలలో, స్థానిక రోటరీ క్లబ్ నిర్వాహకులు ఆధ్వర్యంలో పండరీపురంలో నిర్వహించిన యోగా వేడుకల్లో పాల్గొని విద్యార్థినులు, ప్రజలతో కలిసి యోగాసనాలు వేశారు. కార్యక్రమానంతరం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు. యోగాతో లభించే ఆరోగ్యకర జీవనశైలితో ప్రజలకు సంతోషం, ఉల్లాసం శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రజల ఆలోచనా విధానం మార్చి, వారికి అవగాహన కల్పించేందుకే ప్రభుత్వం యోగా కార్యక్రమ నిర్వహణ చేపట్టిందన్నారు. ఆరోగ్యకర జీవనశైలిని అలవాటు చేసుకుంటే ప్రజలు నిత్యం సంతోషంగా, ఉల్లాసంగా ఉంటారన్నారు. యోగాను కేవలం వ్యాయామంగా చూడకూడదని, ఆరోగ్యవంతమైన శరీరం, ప్రశాంతమైన మనసు, సంతోషకరమైన జీవితానికి అదొక గొప్ప మార్గమనే వాస్తవాన్ని ప్రజలు తెలుసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి ఆరోగ్యరక్షణ సంకల్పమే ధ్యేయంగా యోగాంధ్ర కార్యక్రమం ఏటా రాష్ట్రంలో కొనసాగుతుందని ఆయన చెప్పారు. నిత్యం యోగా, నడక, ఇతర వ్యాయామ ప్రక్రియలను చేస్తుంటానని, అందుకే విరామం లేని కార్యక్రమాల్లో కూడా ఉల్లాసంగా పాల్గొంటున్నానని ప్రత్తిపాటి తెలిపారు. భవిష్యత్ లో యోగాను మరింత ప్రమోట్ చేయాలన్న సదుద్దేశంతో ఉన్న చంద్రబాబు, యోగా గురు బాబా రామ్ దేవ్ సేవల్ని రాష్ట్ర ప్రజలకు మరింత సేవలోవాలనే గొప్పఆలోచ చేస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. చిలకలూరిపేటలోని పార్కులన్నీ ఆహ్లాద, ఆరోగ్య కేంద్రాలుగా మార్చాలని, పట్టణంలోని ఖాళీ స్థలాల్ని సుందరీకరించి, ప్రజా వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు ఇప్పటికే చెప్పడం జరిగిందన్నారు.కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, టీడీపీ నాయకులు గంగా శ్రీనివాసరావు, గట్టినేని రమేష్, తుబాటి శ్రీహరి , మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, డి.ఈ రహీమ్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, క్లబ్ సభ్యులు అడుసుమిల్లి మోహనరావు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## యోగ వ్యాయామం కాదు.. ఆరోగ్య, ప్రశాంత, సంతోషకర జీవన సాధనకు గొప్ప మార్గం : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జూన్ 21, ప్రభాతవార్త: ఆరోగ్యవంతమైన , ఆనందకరమైన రాష్ట్ర నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు యోగాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భారతీయ ఆరోగ్య సాధన యోగా భాగం కావాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ఆదివారం ఆయన స్థానిక సీ.ఆర్ కాలనీ పార్క్ లో, సాదినేని చౌదరయ్య పాఠశాలలో, స్థానిక రోటరీ క్లబ్ నిర్వాహకులు ఆధ్వర్యంలో పండరీపురంలో నిర్వహించిన యోగా వేడుకల్లో పాల్గొని విద్యార్థినులు, ప్రజలతో కలిసి యోగాసనాలు వేశారు. కార్యక్రమానంతరం ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు. యోగాతో లభించే ఆరోగ్యకర జీవనశైలితో ప్రజలకు సంతోషం, ఉల్లాసం శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రజల ఆలోచనా విధానం మార్చి, వారికి అవగాహన కల్పించేందుకే ప్రభుత్వం యోగా కార్యక్రమ నిర్వహణ చేపట్టిందన్నారు. ఆరోగ్యకర జీవనశైలిని అలవాటు చేసుకుంటే ప్రజలు నిత్యం సంతోషంగా, ఉల్లాసంగా ఉంటారన్నారు. యోగాను కేవలం వ్యాయామంగా చూడకూడదని, ఆరోగ్యవంతమైన శరీరం, ప్రశాంతమైన మనసు, సంతోషకరమైన జీవితానికి అదొక గొప్ప మార్గమనే వాస్తవాన్ని ప్రజలు తెలుసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి ఆరోగ్యరక్షణ సంకల్పమే ధ్యేయంగా యోగాంధ్ర కార్యక్రమం ఏటా రాష్ట్రంలో కొనసాగుతుందని ఆయన చెప్పారు. నిత్యం యోగా, నడక, ఇతర వ్యాయామ ప్రక్రియలను చేస్తుంటానని, అందుకే విరామం లేని కార్యక్రమాల్లో కూడా ఉల్లాసంగా పాల్గొంటున్నానని ప్రత్తిపాటి తెలిపారు. భవిష్యత్ లో యోగాను మరింత ప్రమోట్ చేయాలన్న సదుద్దేశంతో ఉన్న చంద్రబాబు, యోగా గురు బాబా రామ్ దేవ్ సేవల్ని రాష్ట్ర ప్రజలకు మరింత సేవలోవాలనే గొప్పఆలోచ చేస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. చిలకలూరిపేటలోని పార్కులన్నీ ఆహ్లాద, ఆరోగ్య కేంద్రాలుగా మార్చాలని, పట్టణంలోని ఖాళీ స్థలాల్ని సుందరీకరించి, ప్రజా వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు ఇప్పటికే చెప్పడం జరిగిందన్నారు.కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, టీడీపీ నాయకులు గంగా శ్రీనివాసరావు, గట్టినేని రమేష్, తుబాటి శ్రీహరి , మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, డి.ఈ రహీమ్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, క్లబ్ సభ్యులు అడుసుమిల్లి మోహనరావు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా తోపుడు బండ్లు అందజేత

చిలకలూరిపేట, జూన్ 21, ప్రభాతవార్త: రోటరీ క్లబ్ పండరీపురం ఆధ్వర్యంలో కొత్త మార్కెట్ యార్డులో 236 తోపుడు బండ్లు చిరు వ్యాపారులకు ఉచితముగా అందజేయడమైనది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రోటరీ జిల్లా 3150 గవర్నర్ డాక్టర్ ఎస్ వి రాంప్రసాద్ గారు మరియు ప్రత్యేక అతిథిగా మన చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారు పాల్గొన్నారు. పి మంగ్లరం జ్యువెల్లర్స్ అధితి సంజయ్ గుల్బాని వారి ఆర్థిక సహకారముతో తోపుడు బండ్లను లబ్ధిదారులకు ఉచితముగా పంపిణీ చేయడమైనది. వీటి విలువ సుమారు 40 లక్షలకు పైగా ఉంటుందని రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురం అధ్యక్షులు బోనం వెంకటేశులు తెలిపారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు బోనం వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా కన్వీనర్ కొల్లా సింగారావు కార్యదర్శి మనోజ్ ఎలెక్ట్ ప్రెసిడెంట్ లంక అదినారాయణ రెడ్డి లంక రఘురామిరెడ్డి , రాజు, మోహన్, ఆదిరెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ రాఘవయ్య ఇంకా అమరావతి రీజియన్ లోని 35 క్లబ్బుల అధ్యక్ష కార్యదర్శులు మరియు రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబు పర్యటనలో ఎమ్మెల్సీ రాజశేఖర్‌కు ప్రత్యేక స్థానం:

చిలకలూరిపేట, జూన్ 21, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిలకలూరిపేట నియోజకవర్గంలో అడుగుపెట్టిన క్షణం నుండి అన్ని కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసుకుని తిరిగి హెలికాప్టర్ ఎక్కే వరకు నాయకులు, శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్‌ని తన వెన్నంటే ఉంచుకోవడం మాకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని మర్రి రాజశేఖర్ అభిమానుల తరపున ప్రకటన విడుదల చేశారు. .అంగన్వాడీ కార్యక్రమం, నియోజకవర్గ పార్టీ శ్రేణులతో సమావేశం, అన్నదాత సుఖీభవ కార్యక్రమం వంటి ప్రతి కార్యక్రమంలోనూ మర్రి రాజశేఖర్‌కి ప్రత్యేక స్థానం కల్పించి, తనతో పాటు పాల్గొనే అవకాశం ఇవ్వడం మాత్రమే కాకుండా, తన ప్రత్యేక వాహనంలోనే మధ్యాహ్న భోజనం, సాయంత్రం అల్పాహారం వంటి సందర్భాల్లో కూడా ఆయనను వెంట ఉంచుకోవడం గౌరవ ముఖ్యమంత్రి అభిమానానికి, ఆప్యాయతకు నిదర్శనమని పేర్కొన్నారు. .అలాగే పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తూ, పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ మరింత సమర్థవంతంగా పనిచేయాలని ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు మర్రి రాజశేఖర్‌కి సూచించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం అందిందని పేర్కొన్నారు.

## యోగా కార్యక్రమం

చిలకలూరిపేట, జూన్ 21, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలో వెంకటేశ్వర యోగా కేంద్ర ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఉదయం ఐదు గంటలకి యోగా కార్యక్రమం నిర్వహించారు అనంతరం యోగ శిక్షకులచే చిలకలూరిపేట పురవీధులలో యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి కాఫీలు టీ మానండి మజ్జిగ తాగండి అనే నినాదాలతో పెద్ద ర్యాలీ నిర్వహించారు

## చిలకలూరిపేట కోర్టు ప్రాంగణంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం: జడ్జి నరేందర్ రెడ్డి

చిలకలూరిపేట, జూన్ 21, ప్రభాతవార్త: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని గౌరవ హైకోర్టు వారి సర్క్యులర్ ఆదేశాల ప్రకారం చిలకలూరిపేట కోర్టు ప్రాంగణంలో యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల న్యాయ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి. నరేందర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా జడ్జి నరేందర్ రెడ్డి గారు మీడియాతో మాట్లాడుతూ క్రింది ముఖ్య విషయాలను పంచుకున్నారు: కోర్టు సిబ్బంది, బార్ అసోసియేషన్ భాగస్వామ్యం హైకోర్టు ఆదేశాల మేరకు కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక యోగా శిబిరంలో కోర్టు సిబ్బంది అందరితో పాటు, బార్ అసోసియేషన్ సభ్యులు (న్యాయవాదులు) కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## దేవాలయ నిర్మాణానికి రూ.1,00,116 అందజేత

రొంపిచర్ల, జూన్ 21 ప్రభాతవార్త : పట్టణంలోని పులుపులవారి వీధిలో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయ సహిత శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయ రాతి నిర్మాణానికి దాతలు ఆదివారం విరాళం అందజేశారు. తిరుమలశెట్టి వేణుగోపాలరావు, లక్ష్మీరాజ్యాం దంపతులు, వారి కూతుళ్లు రూప, మృదుల కుమారుడు రవితేజ, కోడలు దీప్తి ఆదివారం రూ.1,00,116 లను విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని ఆలయ కమిటీ సభ్యులు వనమా సాంబశివరావు, వనమా కృష్ణ, కోవూరు శివ శ్రీనుబాబులకు అందజేశారు. ఈ సందర్భంగా విరాళం అందజేసిన భక్తులకు స్వామివారి దర్శనం తో పాటు తీర్థప్రసాదాలను అందజేశారు.

## వెంకటేశ్వర యోగ సేవ కేంద్రం ఆధ్వర్యంలో యోగా దినోత్సవం.

నరసరావుపేట టౌన్, జూన్ 21 ప్రభాతవార్త :: శ్రీ వేంకటేశ్వరా యోగ సేవా కేంద్రం ఆధ్వర్యంలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. నరసరావుపేట శాఖ ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ నందు అత్యంత వైభవముగా కార్యక్రమం జరిగింది.అత్యంత వైభవముగా యోగా కార్యక్రమాలు గురువు ఆదేశాల ప్రకారం నిర్వహించారు. యోగ సాధన, గురువు అనుగ్రహ భాషణం, యోగ గీతం, తదుపరి శాంతి పాదయాత్ర అత్యద్భుతంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన యోగ సాధకులకు, సహాయగురువులకు వ్యవస్థాపకులు, ప్రధాన యోగాచార్యులు వేంకటేశ్వర యోగి ఈ కార్యక్రమంలో ప్రముఖులు కొల్లి బ్రహ్మయ్య, గంగూరి శ్రీనివాసరావు,శిబిర నిర్వాహక యోగా చార్యులు జల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## బొల్లా బ్రహ్మనాయుడు కు వైకాపాఅండగా నిలుస్తుంది..

నరసరావుపేట, జూన్ 21 ప్రభాతవార్త : వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ను వైసిపి పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి విడదల రజిని, వైసీపీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి లు ఆదివారం పరామర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంతో మాట్లాడి, బొల్లా బ్రహ్మనాయుడుని అన్యాయంగా అక్రమంగా అరెస్టు చేసి 14రోజులు జైల్లో పెట్టారని ఆరోపించారు. ఇందులో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ. ఆంజనేయులు, కొందరు టిడిపి నాయకులు పాత్ర ఉందని చెప్పారు. డబ్బుల పరంగా నష్టపోయి, మోసపోయింది బ్రహ్మనాయుడయితే, నష్టపోయిన వ్యక్తిపై కేసులు మోపి జైల్లో పెట్టడం కూటమి ప్రభుత్వానికే చెల్లిందన్నారు. బ్రహ్మనాయుడు జైల్లో పెట్టేంత వరకు వారికి నిదుర పట్టలేదన్నారు. జైలు నుంచి విడుదల అయిన బ్రహ్మనాయుడుకి సంఘీభావం తెలిపేందుకు వినుకొండ నియోజకవర్గం నుంచి దాదాపు పదివేల మంది హాజరయ్యారని తెలిపారు. దీన్నిబట్టి బ్రహ్మనాయుడు తప్పు చేయలేదని, తప్పు చేయడని నిరూపితమైందన్నారు. కూటమి ప్రభుత్వానికి పతనం ప్రారంభమైందని అన్నారు. మాజీ మంత్రి విడదల రజిని మాట్లాడుతూ కోటిని ప్రభుత్వపు రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ను అరెస్టు చేశారని అన్నారు. బ్రహ్మనాయుడు పై ఎటువంటి ఫిర్యాదులు, ఎటువంటి ఆధారాలు లేకపోయినా కేవలం ఆయనను ఇబ్బంది పెట్టేందుకే కేసులు ఇరికించాలని మండిపడ్డారు. నియోజకవర్గం అభివృద్ధి నిజాయితీగా పనిచేసే బొల్లా బ్రహ్మనాయుడుకి తాము అండగా ఉంటామని పేర్కొన్నారు. మాజీ మంత్రి విడదల రజిని, డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి మాట్లాడుతూ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అరెస్ట్ చేశారన్నారు. బొల్లా బ్రహ్మనాయుడు చిన్న స్థాయి నుంచి వ్యాపారవేతగా అంచలంచలుగా ఎదిగారని, ఎన్నో కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తున్నారని అలాంటి మంచి వ్యక్తిని రాజకీయ సౌలభ్యం కోసం ఇరికించారన్నారు. రానున్న రోజుల్లో మళ్లీ వినుకొండలో బొల్లా బ్రహ్మనాయుడు వైసీపీ జెండా ఎగరేస్తారని, అన్యాయంగా ఇరికించిన వాళ్లకి తగిన గుణపాఠం చెప్తారని తెలియజేశారు.

## సాయికృష్ణ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం విజయవంతం.

నరసరావుపేట టౌన్, జూన్ 21 ప్రభాతవార్త :: సత్తెనపల్లి మండలం రెంటపాళ్ళ గ్రామంలో సాయికృష్ణ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సింగరాజు చారిటబుల్ ట్రస్టు సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఆసుపత్రి ఎండీ డా సింగరాజు సాయికృష్ణ వైద్య శిబిరం విజయవంతమైందన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహానికి ఘన నివాళి అర్పించారు.ఈ శిబిరంలో బీపీ,షుగర్,జ్వరాలు నెమ్ము, ఆయాసం, ఉబ్బసం, జలుబు, దగ్గు, థైరాయిడ్ సమస్యలు, మరియు అన్ని జనరల్ వ్యాధుల కు ఊపిరితిత్తుల వ్యాధులకు ఉచితంగా (ఈసీజీ షుగర్, థైరాయిడ్ ప్రొఫైల్, బ్జీ1ఠ్తి)పరీక్షలు చేసి సుమారు 180 మందికి వైద్య సేవలు అందజేశారు.అలాగే అవసరమైన రోగులకు మందులు ఉచితంగా పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్ సింగరాజు సాయికృష్ణ,డాక్టర్ సింగరాజు విద్య లను రెంటపాళ్ళ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపి దుశాలువాతోసత్కరించారు.కార్యక్ర మంలో టీడీపీ నాయకులు , గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శరీరాన్ని, మనసును ఏకం చేసే సాధనే యోగా జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

నరసరావుపేట జూన్ 21 ప్రభాతవార్త :: స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఆదివారం 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, అధికారులతో సామూహిక యోగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు, జాయింట్ కలెక్టర్ సంజనా సింహా, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. గత 21 రోజులుగా జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాలకు ముగింపు పలికారు. పాఠశాలల్లో నిర్వహిస్తున్న యోగా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ శరీరాన్ని, మనసును, ఆత్మను ఏకం చేసే సాధనే యోగా అని, ఆధునిక కాలంలో పిల్లలు, గృహిణులు ఎదుర్కొంటున్న అనేక శారీరక, మానసిక సమస్యలకు యోగాతో ఉపశమనం లభిస్తుందన్నారు. కనీసం 20 నిమిషాలు ప్రతిరోజూ పిల్లలు యోగా చేయడం ద్వారా ఏకాగ్రత పెరుగుతుందన్నారు. యోగా కేవలం ఆరోగ్యం మాత్రమే గాక జీవితంలో గొప్ప విజయాలకు బాట వేస్తుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా నరేంద్ర మోడీ లాంటి అత్యంత విజయవంతమైన నాయకులు రోజుకు 45 నిమిషాల పాటూ యోగా చేస్తారన్నారు. మన దేశంలో పుట్టిన యోగాతో ఉన్న ప్రయోజనాల కారణంగా నేడు 190 కి పైగా దేశాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని, ప్రజలందరూ తమ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, జాయింట్ కలెక్టర్ సంజనా సింహా లు మాట్లాడుతూ గత 21 రోజులుగా జిల్లా వ్యాప్తంగా కోటప్పకొండ, నాగార్జున సాగర్, అమరావతి స్థూపం వంటి ప్రాంతాల్లో సామూహిక యోగా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. యోగాను అందరూ సాధన చేయడం ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం, సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## యోగా ఆరోగ్యానికి దగ్గర ఒత్తిడికి దూరం

క్రోసూరు( జూన్ 21 ప్రభాతవార్త ): యోగా అనేది భారతీయ సంస్కృతి ప్రపంచానికి అందించిన గొప్ప వరమని , ప్రతి రోగానికి ప్రతి ఆసనం సంజీవినిలా పనిచేస్తుందని యోగ ఆంధ్ర 2026 కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అన్నారు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా "యోగా ఆంధ్ర 2026" కార్యక్రమంలో భాగంగా ఆదివారం పల్నాడు జిల్లా క్రోసూరు మండలం కోసూరు జిల్లా పరిషత్ హై స్కూల్ లో యోగా ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ ప్రతిరోజు యోగా సాధనం చేయడం ద్వారా శరీరంలో అద్భుతమైన మార్పులు చోటు చేసుకుంటాయని, ప్రస్తుతం మారుతున్న జీవన శైలిలో మానసిక ఒత్తిడి, ఆందోళనలు, అనారోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో యోగా సాధన ప్రతి ఒక్కరికి అవసరం అన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ యువత యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని , యోగ సాధన వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మండల అభివృద్ధి అధికారి రమణ నేతృత్వం వహించారు. శిక్షకులకు యోగ అభ్యసమును ఉపాధ్యాయులు కే లక్ష్మణరావు నిర్వహించారు అభ్యాసకులకు సూక్ష్మ వ్యాయామాలు, వృక్షాసనం తడాసనం త్రికరణ ఆసనం పవనముక్త ఆసనం వజ్ర ఆసనం తదితర ఆసనాలు గురించి శిక్షణ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పెరుమాళ్ళ కోటయ్య, మన్నెం శ్రీనివాసరావు, హెడ్మాస్టర్ దుగ్గి బాబురావు, గార్లపాటి దాసు, నారు శ్రీనివాసరెడ్డి , జండా సత్తార్, ఎం నరసింహారావు, కే రామయ్య, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు, కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## 75త్యాళ్లూరు పిఎం శ్రీ హైస్కూల్లో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవము.

పెదకూరపాడు , జూన్ 21 ప్రభాతవార్త ): 75త్యాళ్ళూరు పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పాఠశాలకు చెందిన 25 ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ విద్యార్థుల ఆధ్వర్యంలో "అంతర్జాతీయ యోగ దినోత్సవంను" ఘనంగా నిర్వహించారు.యోగాతో శారీరక,మానసిక,ఆధ్యాత్మిక, ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని,యోగ అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని,శ్వాస వ్యాయామాలతో కూడుకుని,మనుషులలో ఉన్నటువంటి ఒత్తిడిని, ఆందోళనను తగ్గించి,వారిని నిరాశ,నిస్పృహల నుండి బయటకు తీసుకురావడానికి ఉపయోగపడుతుందనీ,యోగా ఒత్తిడిని తగ్గించి ప్రశాంతంగా వుండేట్లు చేస్తుందని, ఆరోగ్యకరమైన జీవితానికి ఎంతో సహాయ పడుతుందని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన యోగాసనాలు, విన్యాసాలు, ఎన్.సి.సి వారు చేసిన ఆసనాలు పలువురిని విశేషంగా ఆకర్షించించాయి.ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాస రెడ్డి,ఎన్‌సీసీ అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్ (తివివీ) ఎస్.కే. నాగుల్ మీరా,పీసి చైర్మన్ జీ.వి హనుమంతరావు,వ్యాయామ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫైనాన్స్ కంపెనీలో 8లక్షల రూపాయల తాకట్టు పెట్టిన బంగారం మాయం పోలీసులను ఆశ్రయించిన బాధితుడు

పత్తెనపల్లి, జూన్ 20, ప్రభాతవార్త: సత్తెనపల్లి మండలం భీమవరానికి చెందిన ఒక వ్యక్తి ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలో తాకట్టు పెట్టిన సుమారు రూ. 8 లక్షల విలువైన బంగారం మాయమైన ఘటన వెలుగులోకి వచ్చింది. 2024 జులైలో 28 గ్రాముల బంగారాన్ని తాకట్టు పెట్టి రూ. 1 లక్ష రుణం తీసుకున్న ఆయన, నవంబర్‌లో మరో రూ. 80 వేలు తీసుకున్నారు. బంగారం తిరిగి తీసుకోవడానికి వెళ్లగా, కంపెనీ అధికారులు గడువు కోరారు. అనంతరం మేనేజర్ ఉద్యోగం మానేసి, సుమారు రూ. 8 లక్షల విలువైన ఆభరణాలు అమ్మినట్లు బాధితుడు ఆరోపించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేసి న్యాయం చేయాలని బాధితుడు ఎస్పీని కోరారు

## యోగాతో ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యం :సీనియర్ సివిల్ జడ్జి విజయ్ కుమార్ రెడ్డి

పత్తెనపల్లి, జూన్ 20, ప్రభాతవార్త: హైకోర్టు ఆదేశాల మేరకు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణం కోర్టు ప్రాంగణంలో యోగా దినోత్సవ వేడుకలను కోర్టు వారు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యోగా మాస్టర్ శాస్త్రి ఆధ్వర్యంలో న్యాయమూర్తులు,న్యాయవాదులు, కోర్టు సిబ్బందితో వివిధ యోగాసనాలు చేయించి యోగా ప్రాముఖ్యతను చాటిచెప్పారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి విజయ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ యోగా అనేది ఆరోగ్యవంతమైన జీవనశైలికి మూలాధారమని పేర్కొన్నారు. ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా అనేక ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు.

## నందిగామలో ఘనంగా యోగ కార్యక్రమం

పత్తెనపల్లి, జూన్ 20, ప్రభాతవార్త: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,పిడి సాంబశివరావు గార్ల ఆధ్వర్యంలో యోగ డే ని ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి సత్తెనపల్లి ఎంపీడీవో బి. శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని,ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు. సూర్య నమస్కారాలు, వివిధ యోగాసనాలు, ధ్యానం వంటి వాటి ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్నిమెరుగుపరుచుకోవచ్చని తెలిపారు.

## వైభవంగా వేణు గోపాల స్వామి ఆలయ పున: ప్రతిష్ట మహోత్సవం

మంగళగిరి, జూన్ 21, ప్రభాతవార్త: మంగళగిరి మండలంలోని ఆత్మకూరు గ్రామంలో ఆదివారం శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయ పున ప్రతిష్ట మహోత్సవం వైభవంగా జరిగింది.ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల జయ సత్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పున ప్రతిష్ట మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. కార్యక్రమంలో

ఆలయ కమిటీ చైర్మన్ మోతుకూరి రవి కుమార్,పార్టీ మండల ఉపాధ్యక్షులు కొమ్మా సుకుమార్, జొన్నకూటి శ్రీనివాసరావు, తాత కోటయ్య, కట్ట కృష్ణ, సోమరౌతు శివ నాగేశ్వరరావు, శానం మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కనపర్తి వారి శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి తిరునాళ్లు ముగింపు

పెదనందిపాడు జూన్ 21 (ప్రభాతవార్త) పెదనందిపాడు మండలం నాగభైరవారిపాలెంలో ఐదు రోజుల నుంచి నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి తిరునాళ్ళు ప్రత్యేక పూజలు అనంతరం ఆదివారం రాత్రి తో ముగిసాయి. తొలుత అమ్మ వారిని అందంగా అలంకరించి గ్రామ విధులలో ఊరేగించారు. జమ్మి కార్యక్రమం అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు రాత్రికి అమ్మవారిని ఆలయ ప్రవేశం చేయించారు. అనంతరం వేలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ తిరుణాలలో కనపర్తి ప్రముఖులు పూర్ణచంద్రరావు. లక్ష్మీ ప్రసాద్. సాంబశివరావు .నాగమల్లేశ్వరరావు రామారావుల నేత్రత్వము ల అమ్మవారి కొలుపులు అత్యంత వైభవంగా జరిగాయి. ఐదు సంవత్సరాలకు వచ్చే ఈ అమ్మవారి తిరునాళ్లు ఐదు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించారు. తిరునాళ్లు చూడడానికి వచ్చే బంధుమిత్రులతో గ్రామం లో ఐదు రోజులపాటు పండగ వాతావరణ నెలకొంది.

## పెదవడ్లపూడిలో రూ.1.34 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మంగళగిరి, జూన్ 21, ప్రభాతవార్త: మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామంలో మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.1,34,725 విలువైన ఆర్థిక సహాయ చెక్కులను మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ ఆదివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు.గ్రామానికి చెందిన సయ్యద్ షబ్బీర్‌కు రూ.49,620, బొర్రా కనకదుర్గకు రూ.40,222, గాలిముట్టి నరసింహారావుకు రూ.25,000, సూర్యదేవర శ్రీకాంత్‌కు రూ.19,883 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. మొత్తం రూ.1,34,725 విలువైన ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జవ్వాది కిరణ్ చంద్ మాట్లాడుతూ, ప్రజలు అనారోగ్యం వంటి అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందన్నారు. మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో మంజూరైన ఈ సహాయం బాధిత కుటుంబాలకు ఊరటనిస్తోందని తెలిపారు. ప్రజా సంక్షేమం, పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా అవసరమైన వారికి సకాలంలో ఆర్థిక సాయం అందించడం ప్రభుత్వ ప్రజాహిత పాలనకు నిదర్శనమని అన్నారు.... ఈ కార్యక్రమంలో యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్ బాబు, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు,చింతల ఏడుకొండలు, కఠారి సాంబయ్య, జాలాది సందీప్, కొండపల్లి కిషోర్, షేక్ ఖాసీం,కూరపాటి వాసు, నున్నం శివయ్య, ప్రసాద్, షేక్ భాష తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యం..

ప్రత్తిపాడు, జూన్ 21, ప్రభాతవార్త : యోగాతో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమని ఎంపీడీవో ఎలీషాబాబు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం పంచాయతీ కార్యాలయ సమావేశ మందిరంలో యోగాసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. భారతదేశం యోగను ప్రపంచానికి అందించిన అత్యంత విలువైన ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వమని పేర్కొన్నారు.

ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, క్రమశిక్షణను పెంపొందించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. యోగా కేవలం వ్యాయామ విధానం మాత్రమే కాకుండా సంపూర్ణ ఆరోగ్యానికి మార్గదర్శకమని, ప్రతిరోజూ కొంత సమయం యోగా సాధనకు కేటాయించడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను నివారించవచ్చని వివరించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చొరవతో అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ లభిస్తోందని వివరించారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ నిత్య జీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో జ్యోతి, ఏవో సురేష్ బాబు, సచివాలయం, మండల పరిషత్, పంచాయతీ సిబ్బంది, సిబ్బంది ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లలో చేయలేని పనులన్నీ రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చేసింది

అమరావతి, జూన్ 21, ప్రభాతవార్త : 100వంద రోజులు,100 గ్రామాలు ముగింపు కార్యక్రమం కూటమి విజయోత్సవ సభను పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆదివారం అమరేశ్వర స్వామి సన్నిధి ఎదురుగా బహిరంగ సభ నిర్వహించారు.ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రులు రామ్మోహన నాయుడు,పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. అమరావతి బస్టాండ్ సెంటర్ నుండి ఆలయం వద్ద నున్న సభా ప్రాంగణం వరకు జరిగిన భారీ ర్యాలీ నిర్వహించారు.రాజ్య సభ అభ్యులు భాష్యం రామకృష్ణ,ఎంపీ కృష్ణదేవరాయలు,ఎమ్మెల్యేలు అరవిందబాబు, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మాట్లాడుతూ పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఒక వినూత్న కార్యక్రమానికి భాష్యం ప్రవీణ్ శ్రీకారం చుట్టారన్న కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమంతో అనేక సమస్యలు పరిష్కరించారని కేంద్ర మంత్రి వివరించారు.

## అమరావతి మహాస్థూపం వద్ద ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు

అమరావతి,జూన్ 21, ప్రభాతవార్త : అమరావతి మహాస్థూపం వద్ద కేంద్ర పురావస్తు శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన యోగా కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, అధికారులు, యోగా గురువులు, వైద్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్తెనపల్లి ఆర్డీవో, అమరావతి తహసిల్దార్, పల్నాడు జిల్లా టూరిజం డెవలప్మెంట్ కౌన్సిల్ సభ్యులు అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, పల్నాడు జిల్లా పర్యాటక శాఖ అధికారి నాయుడమ్మ, కేంద్ర పురావస్తు శాఖ అమరావతి సర్కిల్ సూపరింటెండెంట్ ఆర్కియాలజిస్ట్ దేవేందర్ నాథ్ బోయి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివకుమార్, సూర్యప్రకాశ్, కమల్ హాసన్, అమరావతి ఎంపీపీ మేకల హనుమంతరావు, అమరావతి ఎంపీడీవో పార్వతి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అపూర్వమైన ఆధ్యాత్మిక, ఆరోగ్య సంపద అని పేర్కొన్నారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఒత్తిడి తగ్గి ప్రశాంతమైన జీవనం సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగా ను భాగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఇండియన్ ఆర్మీ అగ్నివీర్ కి సెలెక్ట్ అయిన కళాశాల విద్యార్థులకు సన్మానం.

పెదనందిపాడు జూన్ 21 (ప్రభాతవార్త): యోగతో ఆరోగ్యం - క్రమశిక్షణతో విజయం అనే సందేశాన్ని చాటుతూ ది పెదనందిపాడు కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ సైన్సెస్, పెదనందిపాడులో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు వివిధ ప్రభుత్వ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కళాశాల పాలకవర్గ అధ్యక్షులు . విశ్రాంత విజిలెన్స్ ఎస్పి కాళహస్తి సత్యనారాయణ అధ్యక్షత వహించారు

ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరమని, నేడు ప్రపంచంలోని 190 దేశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించడం మన దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి మరియు ఆధ్యాత్మిక భావన పెంపొందించేందుకు, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఎంతగానో ఉపయోగపడుతుందని సూచించినారు. ప్రఖ్యాత యోగా గురువులు స్వాతి. ఉషారాణి లు విద్యార్థులు, అతిథులతో కలిసి వివిధ యోగా ఆసనాలను ప్రదర్శిస్తూ వాటి ప్రాముఖ్యతను వివరించారు. కళాశాల జాయింట్ సెక్రటరీ నర్రా బాలకృష్ణ యోగా వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ప్రతి రోజు యోగా చేయడం ద్వారా శారీరక దృడత్వంతో పాటు మానసిక వికాసానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.

## మానసిక-ఆధ్యాత్మిక వికాసంపై కూడా దృష్టి పెట్టాలి
### విజ్ఞాన్‌లో ఘనంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

పొన్నూరు, జూన్ 21,ప్రభాతవార్త: ప్రస్తుత కాలంలో యువత శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక, ఆధ్యాత్మిక వికాసంపై కూడా దృష్టి పెట్టాలని క్రియా యోగా ఎక్స్‌పర్ట్, ఆధ్యాత్మిక వేత్త, మోటివేషన్ స్పీకర్, సోషల్ వర్కర్, బ్లడ్ డోనర్ పోలిశెట్టి ఉమా మహేశ్వరరావు సూచించారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డీన్ స్టూడెంట్ అఫైర్స్ కార్యాలయం ఆధ్వర్యంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం, ఎన్‌ఎస్‌ఎస్, విజ్ఞాన్ జూనియర్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ ఏడాది యోగా ఫర్ హెల్తీ ఏజింగ్ అనే ఇతివృత్తంతో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్‌ఎస్‌ఎస్‌తోపాటు 600మందికిపైగా విజ్ఞాన్ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి పోలిశెట్టి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మనిషి జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్ళేది అతని ఆలోచనా విధానం. యువత ఎల్లప్పుడూ ఉన్నతమైన, సానుకూల ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. మంచి ఆలోచనలు వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతాయన్నారు. ప్రతికూల ఆలోచనలు నిరుత్సాహాన్ని కలిగిస్తే, సానుకూల ఆలోచనలు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయన్నారు. యువత మంచి పుస్తకాలు చదివే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. పుస్తకాలు మనిషికి నిజమైన మిత్రులని, అవి విజ్ఞానాన్ని మాత్రమే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి కూడా దోహదపడతాయన్నారు. గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు, ఆధ్యాత్మిక గ్రంథాలు, వ్యక్తిత్వ వికాసం, శాస్త్రీయ, సాహిత్య పుస్తకాలను చదవడం ద్వారా జీవితంపై స్పష్టమైన అవగాహన ఏర్పడుతుందన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత కెరీర్ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకొని, వాటి సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. ప్రస్తుత సమాజానికి సమాచారంతోపాటు వ్యక్తిత్వ పరివర్తన కూడా అవసరమన్నారు. కేవలం తెలుసుకోవడం సరిపోదని, నేర్చుకున్న విషయాలను ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన మార్పు సాధ్యమవుతుందన్నారు. మరో ముఖ్య అతిథి ఆధ్యాత్మిక వేత్త, మానవతావాది మోటివేషనల్ స్పీకర్ గోలి లక్ష్మయ్య మాట్లాడుతూ యోగా వ్యక్తిత్వాన్ని సంపూర్ణంగా తీర్చిదిద్దే జీవన విధానమని చెప్పారు. అమ్మానాన్నలు మన భవిష్యత్తు కోసం ఎన్నో కష్టాలు పడతారని. వారి త్యాగాలను గుర్తించి విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. అనంతరం యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వివిధ విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు ఆయుధంతో సమానం

పొన్నూరు, జూన్ 21,ప్రభాతవార్త: ప్రజాస్వామ్యంలో ఓటు ఆయుధంతో సమానమని, ప్రతి పౌరుడు ఓటు హక్కు కలిగి ఉండాలని మానవ హక్కుల వేదిక కన్వీనర్ జీఎస్ రాయల్ అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా రాయల్ మాట్లాడుతూ ఓటు హక్కు అనేది ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగం కల్పించిన హక్కని చెప్పారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలన్నారు. ఓటు హక్కు పొందడం ద్వారా మంచి నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉంటుందన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వివరాలను అందజేయాలని కోరారు. బిఎల్వోలు, బిఎల్యేలు అర్హులైన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోతోపాటు బిఎల్యేలు గేరా కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యోగాసనాల ద్వారా పరిపూర్ణమైన ఆరోగ్యం పొందవచ్చు

పొన్నూరు, జూన్ 21,ప్రభాతవార్త: ప్రతి నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా పరిపూర్ణమైన ఆరోగ్యం పొందవచ్చని పతంజలి మహర్షి సూచించారని ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.రుక్మిణి సూచించారు. స్థానిక సివిల్ కోర్టులో ఆదివారం జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి రుక్మిణి మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక, ఆధ్యాత్మిక వికాసం కూడా అలవడుతుందన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ఇలాంటి వారు ప్రతి నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా ప్రశాంతత లభిస్తుందన్నారు. యోగా ద్వారా అనారోగ్య సమస్యలు తీరి ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. యోగా గురువులు టి.మోహనసత్యం, టి.జితేంద్ర, టి.లక్ష్మి యోగాసనాలు వేసి, కార్యక్రమంలో పాల్గొన్నవారి చేత వేయించి ప్రతి నిత్యం యోగాసనాలు వేయాలని సూచించారు. కార్యక్రమంలో కోర్టు సూపరింటెండెంట్లు రాజ్యలక్ష్మి, ఏడుకొండలు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజీసాహెబ్, న్యాయవాదులు అంకమ్మరావు, మగ్గులరెడ్డి, పొందుగల చైతన్య, వైఎస్ కృష్ణ, పారా లీగల్ వాలంటీర్లు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 86శాతం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి

పొన్నూరు, జూన్ 21,ప్రభాతవార్త: నియోజకవర్గంలో 86శాతం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమం పూర్తయిందని నియోజకవర్గ ఓటు నమోదు అధికారి, సర్వ శిక్ష అడిషనల్ కోఆర్డినేటర్ ఇడుపులపాటి పద్మావతి చెప్పారు. మొదట్లో కొంత మందకొడిగా జరిగినప్పటికీ ప్రస్తుతం వేగం పుంజుకొందన్నారు. నియోజకవర్గంలో మొత్తం 2,28,214మంది ఓటర్లు ఉండగా ఇప్పటి వరకు 1,95,731మందికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 3,271మందికి సంబంధించిన వివరాలను డిజిటైజ్ చేయడం జరిగిందన్నారు. పెదకాకాని మండలంలో 65,921కి గాను 59,185మందికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. చేబ్రోలు మండలంలో 59,847కి గాను 42,062పంపిణీ జరిగిందన్నారు. పొన్నూరు అర్బన్‌లో 50,587కి గాను 44,676పూర్తి చేశామన్నారు. పొన్నూరు రూరల్ పరిధిలో 51,859కి గాను 49,808మందికి పంపిణీ చేశామన్నారు. నియోజకవర్గంలో అత్యధికంగా పొన్నూరు రూరల్ పరిధిలో 96.05శాతం ఫారాల పంపిణీ జరిగిందన్నారు. అత్యల్పంగా చేబ్రోలు మండలంలో 70.28శాతం పంపిణీ జరిగిందన్నారు. తక్కువ శాతం ఉన్న మండలాల అధికారులను, బిఎల్వోలను వేగవంతం చేయాలని ఆదేశించామన్నారు. డిజిటైజ్‌లో కూడా పొన్నూరు రూరల్ 2.66శాతం పూర్తి చేసి ప్రథమస్థానంలో ఉన్నట్లు చెప్పారు. బిఎల్వోలు ఫారాల పంపిణీ పూర్తయ్యాక వాటిని మళ్ళీ తిరిగి తీసుకొని డిజిటైజ్ చేయాలని ఆదేశించారు. ప్రతి బిఎల్వో వారి పరిధిలో లక్ష్యాలను చేరుకోవాల్సిందేనన్నారు. లక్ష్యాలు చేరుకోనివారిపై చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.

## యోగా శారీరక వ్యాయామం మాత్రమే కాదు

పొన్నూరు, జూన్ 21,ప్రభాతవార్త: యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, అది శరీరం, మనసు, ఆత్మ మధ్య సమన్వయాన్ని పెంపొందించే జీవన విధానమని మునిసిపల్ కమిషనర్ తెలిపారు. స్థానిక డివిసి మినీ స్టేడియంలో ఆదివారం జరిగిన యోగాంధ్ర వేడుకల్లో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలన్నారు. ఆరోగ్యకరమైన జీవితం కోసం యోగా, ధ్యానానికి సమయం కేటాయించాలని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమాజ సవా కార్యక్రమాల్లో పాల్గొనాలని, వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజాభివృద్ధికి కూడా కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువతో ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత పెరగాలని చెప్పారు. యోగా, ధ్యానం, ప్రాణాయామం వంటి సాధనల ద్వారా మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెరుగుతాయన్నారు. చైతన్యానికి మంచిన ఆస్తి లేదన్నారు. జీవితంలో మానవత్వం, విలువలు, మంచి ఆలోచనలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సహనం, క్రమశిక్షణ విజయానికి పునాదులని చెప్పారు.అనంతరం యోగా గురువులు యోగాసనాలను ప్రదర్శించి, యోగాకు హాజరైన ప్రజల చేత యోగాసనాలు వేయించారు. అనంతరం యోగా గురువులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వ్యాపారస్తులు, వివిధ సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల ధ్యేయం

పొన్నూరు, జూన్ 21,ప్రభాతవార్త: రైతుల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ పఠాన్ రిజ్వానా అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ పథకం–2026–27 సంవత్సరానికి సంబంధించిన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రిజ్వానా మాట్లాడుతూ రైతులు వాతావరణ పరిస్థితులను అనుసరించి పంటలను పండించుకోవాలని సూచించారు. టిడిపి ప్రభుత్వం ఎప్పుడు అధికారంలో ఉన్నా రైతుల సంక్షేమమే ప్రధాన ఎజెండాగా పనిచేస్తోందన్నారు. టిడిపి హయాంలోనే అనేక సాగునీటి ప్రాజెక్టులు, ఎత్తి పోతల పథకాలు నిర్మాణం చేయడం జరిగిందన్నారు. దీన్నిబట్టే ప్రభుత్వానికి వ్యవసాయరంగంపై ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందన్నారు. వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ మాదల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులు గత పాత రోజులలో మన పెద్దలు చేసిన వ్యవసాయ పద్ధతులు ఆచరించే పరిస్థితులు వచ్చాయన్నారు. రైతులు రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలని సూచించారు. వ్యవసాయ సహాయ సంచాలకురాలు వి.రామకోటేశ్వరి మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్ 2026–27లో మొదటి విడతగా నియోజకవర్గంలోని మూడు మండలాలకు గాను పొన్నూరు 8,731మంది రైతు కటుంబాలకు, చేబ్రోలు మండలంలో8,276 రైతు కుటుంబాలకు, పెదకాకాని మండలంలో 4,625రైతు కుటుంబాలకు మొత్తం 21,632 కుటుంబాలకు మొత్తం రూ.13.85కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. లాంఫారమ్ శాస్త్రవేత్త గోపాల్‌స్వామి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎల్‌నినో వలన పంటల సాగు దెబ్బతింటుందని, రైతులు గమనించి స్వల్పకాలిక పంటరకాలను ఎంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పొన్నూరు, చేబ్రోలు మండల వ్యవసాయాధికారులు రాజవరపు వెంకటేశ్వరరావు,పి. ప్రియదర్శని, మండల వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్, పెదకాకాని ఎంపిపి శిరీష, ఎస్సీ కార్పోరేషన్ డైరెక్టర్ బండ్లమూడి బాబూరావు, నాయకులు మైలా వెంకటరామరాజు, వీరంకి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను సద్వినియోగం చేసుకోండి

పొన్నూరు, జూన్ 21,ప్రభాతవార్త: ప్రతి ఓటరు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న సర్ కార్యక్రమంలో ఇంటింటికి తిరిగి బిఎల్వోలు అందజేస్తున్న ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఓటరు తమ ఓటును సక్రమంగా ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. టిడిపి నాయకుడు దుర్గయ్య మాట్లాడుతూ ప్రతి ఓటరు బిఎల్వోలు అడిగిన విధంగా ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి అందజేయాలన్నారు. ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించేందుకు ఎన్నికల కమిషన్ ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. బిఎల్వోలు ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరికీ ఫారాలను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబటి వెంకటేశ్వరరావు, పల్లికల శ్యామ్, టిడిపి, వైకాపా బిఎల్యేలు ఉన్నారు.

## ప్రజలకే జీవితం అంకితం:మంత్రి అనగాని

రేపల్లె, జూన్ 21, ప్రభాతవార్త:ప్రజల ఆశీస్సులతో రెండేళ్ళ కూటమి ప్రభుత్వ పాలనలో రేపల్లె నియోజకవర్గానికి రూ.1845 కోట్ల నిధులను మంజూరు చేయించి అభివృద్ధి,సంక్షేమాన్ని ప్రతి ఇంటికీ



అందేలా బాధ్యతగా భావిస్తూ ముందుకు సాగుతున్నానని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.రేపల్లె ప్రాంత చరిత్రలో తాను చేస్తున్న అభివృద్ధి నిలిచిపోవడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రేపల్లె నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకువెళ్తానని తెలిపారు.తన జీవితం రేపల్లె ప్రాంత ప్రజలకే అంకితమని ఆయన స్పష్టం చేశారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

కారంపూడి, జూన్ 21 ప్రభాతవార్త: స్థానిక బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగాడే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు యోగాసనాలతో అందరినీ ఆకర్షించారు. అనంతరం లువురు మాట్లాడుతూ యోగా అనేది కేవలం వ్యాయామం కాదు.. అది శరీరం, మనసు, ఆత్మను ఒకే తాటిపై నడిపించే జీవన విధానం అన్నారు. ప్రతిరోజూ కొన్ని నిమిషాలు యోగ సాధన చేస్తే శారీరక ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతాయన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆరోగ్యకరమైన జీవితానికి తొలి అడుగు వేద్దామన్నారు. యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి, యోగా అలవాటు చేసుకోండి, ఆనందంగా జీవించండి అంటూ నినాదాలతో స్థానిక చెక్‌పోస్టు సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలతోపాటు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## కల్తీ పాలకేంద్రాలపై అధికారుల దాడులు

మాచర్ల, జూన్ 21 ప్రభాతవార్త: పట్టణంలోని పలు కల్తీ పాల కేంద్రాల దుకాణాలపై జిల్లా యంత్రాంగం ఉక్కుపాదం మోపింది. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, ఫుడ్ సేఫ్టీ, పశు సంవర్ధకశాఖ అదికారులు రంగంలోకి దిగారు. పట్టణంలో ఎనిమిది బృందాలుగా విడిపోయి జల్లెడ పట్టారు. పలు చోట్ల అపరిశుభ్రత, నాణ్యతా లోపం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. పాతూరులోని కన్యకా పరమేశ్వరి దేవాలయం పక్కన ఉన్న వాసవీ మిల్క్ అండ్ స్వీట్స్ దుకాణంలో కనిపించి అపరిశుభ్రత, కల్తీ తంతు చూసి అధికారులు నివ్వెరపోయారు. ఈ తనిఖీల్ల నిబంధనల ఉల్లంఘనలు తారస్థాయిలో ఉన్నట్లు తేలింది. చిన్నారులు ఎంతో ఇష్టంగా తినే బిస్కెట్లు, చాక్లెట్ల నుంచి పాలు, నెయ్యి, బాదం మిల్క్ వరకు ప్రతిదీ కల్తీమయమేనని ప్రాథమికంగా నిర్ధారించారు. వస్తువులన్నీ కాలం చెల్లినవి, బూజుపట్టి, దుర్వాసన వస్తుండటంతో అధికారులు షాకయ్యారు. సొంత ప్యాకింగ్‌తో విక్రయిస్తున్న నెయ్యి, పిండి పదార్థాలన్నీ నాణ్యతా ప్రమాణాలు ఏమాత్రం లేవని గుర్తించారు. అక్రమాలను గుర్తించిన అధికారులు ఆయా దుకాణాల్లోని అనుమానాస్పద పదార్థాల నుంచి శాంపిల్స్ సేకరించారు. నాణ్యతా పరీక్షల కోసం ల్యాబ్‌లకు తరలించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న యజమానులను ఉపేక్షించే ప్రసక్తే లేదని, పరీక్షా ఫలితాలు వచ్చిన వెంటనే అక్రమార్కులందరిపై కఠినంగా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తనిఖీల్లో మాచర్ల తహశీల్దారు కిరణ్‌కుమార్, జిల్లా పశువైద్యాధికారి బి.శ్రీనివాసరావు, ఒంగోలు ఫుడ్ కంట్రోల్ అధికారి వేణుగోపాల్, పశువైద్యాధికారి పి.శ్రీనివాసు, మాచర్ల పశువైద్యశాల అధికారి డీఎస్ఎం మోహన్‌రెడ్డి, ఫుడ్ సేఫ్టీ అధికారులు నరసింహారావు, వెంకటేశ్వర్లు, ప్రణీత్, సాయి, శివతేజ, పల్నాడు జిల్లా వీఆర్వో సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు, సేల్స్ డ్యూటీ బాష, లైవ్‌స్టాక్ ఆఫీసర్ శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు. తనిఖీలు కొనసాగుతున్న కొద్దీ మరిన్ని అక్రమాలు వెలుగు చూస్తుండటంతో పట్టణంలోని ఇతర వ్యాపారుల్లో వణుకు మొదలైంది. పట్టణంలోని అన్ని దుకాణాల్లో కల్తీ సరకులు, కల్తీ వస్తువులపై కూడా తనిఖీలు జరిపాలని ప్రజలు కోరుతున్నారు.

## యోగాతో నూరేళ్ల ఆయుష్షు: ఎమ్మెల్యే జూలకంటి

మాచర్ల, జూన్ 21 ప్రభాతవార్త: సనాతన భారతీ సంస్కృతిలో మహనీయులు ఆచరించిన యోగాతో నూరేళ్ల ఆయుష్షును పొందవచ్చని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మున్సిపాలిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన యోగాంధ్ర 2026 కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సేవకులతో కలిసి యోగా చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతేడాది సీఎం చంద్రబాబు నేతృత్వంలో కకూటమి ప్రభుత్వం విశాఖ కేంద్రంగా ఏర్పాటు చేసిన యోగాంధ్ర కార్యక్రమం గిన్నిస్ రికార్డు సాధించిందని గుర్తు చేశారు. యోగాను ప్రతిఒక్కరూ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. యోగాతో ఆరోగ్యమే కాకుండా మంచి ఆలోచనలతో సమాజాన్ని తీర్చిదిద్దవచ్చన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, మాచర్ల మార్కెట్ యార్డు ఛైర్మన్ రాజబోయిన మధు యాదవ్, సీనియర్ నాయకులు మద్దిగపు చిన్న వెంకటరామిరెడ్డి, యెనుముల కేశవరెడ్డి, పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, కంభంపాటి అనిల్‌కుమార్, శాంతి, వీరాస్వామి, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేసీపీ ఫ్యాక్టరీలో యోగా దినోత్సవం

మాచర్ల, జూన్ 21 ప్రభాతవార్త: స్థానిక కేసీపీ సిమెంటు కార్మాగారంలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నరసరావుపేట ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ తెనాలి రాజు పాల్గొన్నారు. కేసీపీ యూనిట్ హెడ్ వి.వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కార్మికులు యోగాభ్యాసాలు చేశారు. అనంతరం కేసీపీ ఫ్యాక్టరీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజూ ఒక గంట యోగా చేయడం వల్ల ఆరోగ్యం మెరుగుపడటంతోపాటు మనసు ప్రశాంతంగా, నిర్మలంగా ఉంటుందన్నారు. తెనాలి రాజు మాట్లాడుతూ కేసీపీ యాజమాన్యం ఉద్యోగుల ఆరోగ్య సంక్షేమం కోసం వాకింగ్ ట్రాక్, ధ్యానమందిరం, జిమ్ వంటి సదుపాయాలను ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. కాలనీలోని పరిశుభ్రమైన వాతావరణం, హౌస్‌కీపింగ్ నిర్వహణ, ఉద్యోగుల మధ్య ఉన్న ఐక్యతను ప్రశంసించారు. కార్యక్రమంలో హెచ్ఆర్ హెడ్ కె.ఉదయకుమార్, అన్ని విభాగాల అధికారులు, యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు, కార్మికులు, సమస్థితి మహిళా మండలి కోఆర్డినేటర్ వి.సుశీల, మహిళలు పాల్గొన్నారు.

## మాగాణీ భూములలో వ్యవసాయపనులు ప్రారంభించిన రైతులు

కొల్లిపర,జూన్ 21 ప్రభాతవార్త: వాతావరణం అనుకూలంగా ఉండటంతో మండల గ్రామాలలో ముమ్మరంగా వ్యవసాయపనులు ప్రారంభమయ్యాయి.ముందుగా కౌలురైతులు భూముల కౌలు ధరలు కాయపరచుకుని సాగు సిద్దం అవుతున్నారు.రైతులు పొలాలలో మొక్కజొన్న మోడు ఏరివేయటం,సేంద్రియ ఎరువులైన పశువుల ఎరువులు చిమ్మించటం,దుక్కులు చేయించటం వంటి



పనులతో రైతులు బిజీబిజీగా ఉన్నారు.నాణ్యమైన వరి విత్తనాలు ఎంపిక చేసుకుంటున్నారు.ముందుగా ఈ ప్రాంతంలో భూములకు సూటు అయ్యే మంచి దిగుబడులు సాధించి పెట్టే విత్తనాలను ఎంపిక చేసుకుని కొనుగోలు చేస్తున్నారు.కొందరు రైతులు దూర ప్రాంతాల నుంచి కొత్త వెరైటీలను తెచ్చుకుంటున్నారు.మండలంలోని అత్తోట,కుంచవరం,దంతలూరు, మున్నంగి,వల్లభాపురం, అత్తలూరువారిపాలెం, పిడపర్రు,కొల్లిపర తూములూరు,దావులూరు,జెముదుబాడు గ్రామాల పరిధిలో రైతులు ఎక్కువగా వరిసాగు చేస్తుంటారు.రైతులు కాలవల ద్వారా వచ్చే నీరు కోసం ఎదురు చూస్తున్నారు.ఇదేవిధంగా కొల్లూరు మండలంలోని ఎక్కువ గ్రామాలలో మెట్టపంటలు సాగుబడిలో ఉన్నప్పటికీ చిలుమూరు.ఈపూరు,దోనేపూడి,క్రాప,రావికంపాడు,ముసలిపాడు,అనంతవరం గ్రామాలలోని మాగాణీ భూములలో వెదసాగు చేసేందుకు రైతులు సిద్ధమయ్యారు.

## యోగా చేయండి...ఆరోగ్యంగా ఉండండి

కొల్లిపర,జూన్ 21 ప్రభాతవార్త: యోగా చేయటం వలన ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందవచ్చని తహశీల్ధార్ గుమ్మడి సిద్ధార్ధ అన్నారు.ఆదివారం మండలంలోని గ్రామాల్లో ప్రపంచ యెగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించటంతో పాటు గ్రామీణ ప్రజలకు చైతన్యపరిచేందుకు అధికారులు యెగా నిర్వహించారు,ఈ సందర్భంగా సిద్ధార్ధ మాట్లాడుతూ యెగా అంటే కేవలం శరీరక సంబంధమేకాక మనస్సు..బుద్ది..ఆత్మలను అనుసంధానించే సమగ్ర ప్రక్రియ అన్నారు.ఇన్‌చార్జి ఎంపీడీవో భార్గవ్ మాట్లాడుతూ ఆరోగ్యము..ఆనందమయమైన జీవనం కొరకు మానవాళి దృష్టి యోగాభ్యాసం వైపు మరలుతుందన్నారు.కార్యక్రమంలో ఎంఈవో ఝాన్సిలత,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,వివిధ శాఖాధికారులు..విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యోగా మానవుడి ఆరోగ్య దీపిక

ఎ కొండూరు, జూన్ 21, ప్రభాతవార్త : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎ. కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో జడ్పి హైస్కూల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ గెస్ట్‌గా తె.దె.పా సీనియర్ లీడర్ టిడిపి మండల మాజీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతిఒక్కరు 30 నిముషాలపాటు యోగా చేయడం వల్ల శరీరం ధృఢంగా వుండడంతో పాటు ఒత్తిడి తగ్గి మానసిక ఆరోగ్యం, ప్రశాంతత ఏర్పడుతుందని విద్యార్ధులకు చదువుల్లో ఏకాగ్రత ఏర్పడుతుందని కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెడ్ మిస్ట్రెస్ నిబాత్ సుల్తానా, సిబ్బంది, గ్రామ పంచాయితీ అభివృద్ది అధికారి పి పవన్ కళ్యాణ్, సచివాలయం సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్లు, పాల్గొని విజయవంతం చేశారు.

## ప్రశాంతంగా నీట్ పరీక్ష
### బాపట్ల జిల్లాలో 88.6 శాతం హాజరు
#### రెండు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ వినోద్ కుమార్

బాపట్ల,జూన్21,ప్రభాతవార్త,ప్రతినిధి:బాపట్ల జిల్లాలో నీట్ 2026 ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంత వాతావరణంలో ముగిసింది. చీరాల మున్సిపాలిటీ పరిధిలోని రెండు కేంద్రాల్లో జరిగిన ఈ పరీక్షా సరళిని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల నిర్వహణ కోసం జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, గట్టి పోలీస్ బందోబస్తుతో పాటు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 590 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా 523 మంది (88.6 శాతం) హాజరయ్యారన్నారు. మిగిలిన 67 మంది గైహాజరయ్యారు. హాజరైన వారిలో బాలికలు 392 మంది (74.95 శాతం) కాగా, బాలురు 131 మంది (25.05 శాతం) ఉన్నారన్నారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల: ఇక్కడ 14 గదుల్లో పరీక్ష నిర్వహించారు. మొత్తం 326 మందికి గాను 292 మంది హాజరవగా, 34 మంది ఆబ్సెంట్ అయ్యారన్నారు.

ఎన్ఆర్ పిఎమ్ పురపాలక ఉన్నత పాఠశాల: ఇక్కడ 11 గదుల్లో పరీక్ష జరగ్గా 264 మందికి గాను 231 మంది హాజరయ్యారు, 33 మంది గైహాజరయ్యారు.

సిటీ కోఆర్డినేటర్ ఎ.వెంకట సుబ్బారావు, పరిశీలకులు రఘు, తిలక్ పర్యవేక్షణలో పరీక్షలు విజయవంతంగా ముగిశాయని కలెక్టర్ వివరించారు. ఆయన వెంట చీరాల ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్ డెయిల్ జోసఫ్, తహశీల్దార్ గోపి కృష్ణ, పాఠశాల హెడ్‌మాస్టర్ బి.సల్మాన్, కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు ఉన్నారు

## మే పుష్పం జూన్‌లో వికసించింది

బాపట్ల,జూన్21,ప్రభాతవార్త,ప్రతినిధి: మే పుష్పం జూన్‌లో వికసించింది.బాపట్ల పట్టణంలోని 34వ వార్డులో గల కోటి సుబ్బారావు గృహంలోని పెరటిలో మే పుష్పం అదివారం పూర్తిగా వికసించింది.సాదారణంలో దీని పేరు మే ఈ పుష్పం ఏప్రియల్,మే నెలల మద్య కాలంలో వికసిస్తుంది అందువలననే దీనిని మే పుష్పం అంటారు కాని కొన్ని సందర్భాలలో ప్రత్యేకంగా జూన్ మాసంలో వికసిస్తుంది.దీనిలో బాగంగానే మే పుష్పం జూన్‌లో వికసించింది.

## సూర్యలంక తీరంలో యోగ సాధ!

బాపట్ల,జూన్21,ప్రభాతవార్త,ప్రతినిధి:ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో ప్రతి ఒక్కరూ ఒత్తిడి, ఆందోళనలను దూరం చేసుకునేందుకు యోగ్గాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆయుష్, వైద్య ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో బాపట్ల సూర్యలంక బీచ్ తీరంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో యోగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యేతో కలిసి కలెక్టర్, జిల్లా అధికారులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని యోగాసనాలు వేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాపట్ల జిల్లా పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు.సూర్యలంక బీచ్‌లో పర్యాటకులకు అన్ని రకాల మోలిక సదుపాయాలు కల్పించడం వల్ల మన రాష్ట్రం నుంచే కాకుండా, పొరుగున ఉన్న తెలంగాణ నుండి కూడా పర్యాటకులు భారీగా వస్తున్నారన్నారు. వైజాగ్ బీచ్ తర్వాత రాష్ట్రంలోనే అత్యధికంగా పర్యాటకులు సందర్శించే తీరంగా సూర్యలంక గుర్తింపు తెచ్చుకుందని హర్షం వ్యక్తం చేశారు.ఆరోగ్య ఆంధ్రప్రదేశే లక్ష్యంభారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన సంపద యోగా. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్ష అయిన ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి, ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు యోగా ఎంతో దోహదపడుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు, విద్యార్థులు, మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం అభినందనీయం అన్నారు.

**ఆకట్టుకున్న యోగాసనాలు.. ఘన సన్మానం**

యోగా శిక్షకుల పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకల్లో అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువత ఉత్సాహంగా ప్రాణాయామం, వివిధ ఆసనాలు వేశారు. ముఖ్యంగా పి.వి.పాలెం కేర్ యోగా కళాశాల, హాస్పిటల్ విద్యార్థులు ప్రదర్శించిన అద్భుత యోగాసనాలు హాజరైన వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం యోగా గురువులను, జిల్లా అధికారులను కలెక్టర్, ఎమ్మెల్యే దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించి, మెమెంటోలను అందజేశారు.

**భారీగా తరలివచ్చిన అధికారులు**

ఈ కార్యక్రమంలో డీఆర్వో జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవో హరి కుమార్, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.విజయమ్మ, యోగా నోడల్ ఆఫీసర్ చంద్రశేఖర్, డీఎఫ్‌వో రవిశంకర్, ఆర్టీసీ ఆర్ఎం విమల, డీఆర్డీఏ, మెప్మా, ఐసీడీఎస్, గృహ నిర్మాణ సంస్థల పీడీలు బి.సింగయ్య, ఆనంద సత్యపాల్, రాధామాధవి, వెంకటేశ్వరరావు, డీఈవో శ్రీనివాస్, డీపీవో ఎల్.ప్రభాకర్ రావు, డీఐసీ జీఎం రామకృష్ణ, నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారిణి మాధవి, డీసీహెచ్ఎస్ పద్మావతి పాల్గొన్నారు. అలాగే జిల్లా వ్యవసాయ అధికారిణి లక్ష్మి, పశుసంవర్ధక శాఖ జేడీ వేణుగోపాల్, డీఎస్పీ చంద్రమోళి, డీఎస్ఓ జగన్మోహన్, మున్సిపల్ కమిషనర్ హాసిని, తహశీల్దార్ షేక్ సలీమాతో పాటు వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రేపల్లెలో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

బాపట్ల,జూన్21,ప్రభాతవార్త,ప్రతినిధి: ప్రతి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని ఈ నెల 22వ తేదీ (సోమవారం) రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా అదివారం ఆయన మాట్లాడుతూ రేపల్లె సబ్ డివిజన్ పరిధిలోని, పరిసర ప్రాంతాల ప్రజలు జిల్లా కేంద్రానికి రానవసరం లేకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సోమవారం ఉదయం 10:00 గంటల నుండి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు.జిల్లా కేంద్రంలో యథావిధిగా మరోవైపు బాపట్లలోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సైతం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందన్నారు. అడిషనల్ ఎస్పీ ఆధ్వర్యంలో జరిగే ఈ వినతుల స్వీకరణకు బాపట్ల, చీరాల, పర్చూరు నియోజకవర్గాలకు చెందిన బాధితులు హాజరై తమ సమస్యలను విన్నవించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. తమ పరిధిలోని ప్రజలు ఆయా ప్రాంతాల్లో జరిగే ఈ కార్యక్రమాలను ఉపయోగించుకుని సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు.

## కట్టుదిట్టమైన భద్రత మధ్య.. ప్రశాంతంగా నీట్ రీఎగ్జామ్

బాపట్ల,జూన్21,ప్రభాతవార్త,ప్రతినిధి: బాపట్ల జిల్లాలో నీట్ (యూజీ)2026 పునఃపరీక్ష అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా ముగిసింది. జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు చీరాల పట్టణంలో ఆదివారం నిర్వహించిన ఈ పరీక్షకు పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. చీరాల డీఎస్పీ ఎం.డి. మొయిన్ ప్రత్యక్ష పర్యవేక్షణలో పరీక్షా ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, సజావుగా సాగింది.

**రెండు కేంద్రాల్లో పటిష్ట నిఘా**

చీరాల పట్టణంలోని ఎన్.ఆర్.పీ.ఎం. హైస్కూల్, ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. పరీక్ష రాయడానికి వచ్చిన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చీరాల వన్‌టౌన్, టూటౌన్, ఇంకొల్లు సీఐలతో పాటు ఆరుగురు ఎస్సైలు, 55 మంది పోలీసు సిబ్బందితో కేంద్రాల వద్ద పటిష్ట కాపలా ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద నిఘాను బలోపేతం చేయడంలో భాగంగా నాలుగు డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లను ఏర్పాటు చేశారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి అనుమతించారు. ముఖ్యంగా మహిళా అభ్యర్థుల తనిఖీ కోసం ప్రత్యేకంగా ఉమెన్ ఫ్రిస్కింగ్ టీమ్స్ను (మహిళా పోలీసు బృందాలను) రంగంలోకి దించారు. ఎస్పీ ఆదేశాల మేరకు నిబంధనల ప్రకారం పరీక్షలు సజావుగా సాగేలా ముందస్తు చర్యలు చేపట్టడంతో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు ముగిశాయి.

**ఎస్పీ అభినందనలు**

నీట్ పునఃపరీక్ష బందోబస్తు విధులను అత్యంత సమర్థవంతంగా నిర్వహించిన పోలీసు అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ప్రత్యేకంగా అభినందించారు. అలాగే పరీక్షల నిర్వహణకు పూర్తి స్థాయిలో సహకరించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, విద్యాశాఖ అధికారులకు ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు రేపల్లెలో పోలీస్ పిజిఆర్ఎస్

రేపల్లె, జూన్ 21, ప్రభాతవార్త:పట్టణంలోని పోలీస్ స్టేషన్ వద్ద సోమవారం ఉదయం 10 గంటలకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.రేపల్లె పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని రేపల్లె,వేమూరు నియోజకవర్గాల ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ ఆధ్వర్యంలో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని బాపట్ల,చీరాల,పర్చూరు నియోజకవర్గాలకు చెందిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ ఉమామహేశ్వర్ తెలిపారు.ఇదిలా ఉంటే రేపల్లె పట్టణంలో ఉదయం 8.30 గంటలకు శిరోరక్ష ప్రాణరక్ష అవగాహన కార్యక్రమం,మధ్యాహ్నం 12 గంటలకు ఆపరేషన్ దండాయన కార్యక్రమం నిర్వహణకు సంబంధించి స్థానిక పోలీస్ యంత్రాంగం ఏర్పాట్లు చేసింది.

## యోగా పట్ల ప్రజలలో చైతన్యం:అనగాని శివప్రసాద్

రేపల్లె, జూన్ 21, ప్రభాతవార్త:యోగా పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రజల ఆరోగ్య ప్రమాణాలను దృష్టిలో ఉంచుకుని ఒక ప్రణాళిక ప్రకారం యోగా కార్యక్రమాలు నిర్వహిస్తూ చైతన్యం తీసుకురావడం అభినందనీయమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు,రేపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు అనగాని శివప్రసాద్ అన్నారు.ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా కార్యక్రమాలలో ప్రజలను,ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయడం ప్రశంసనీయమన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజల సంక్షేమానికి అవసరమైన పథకాలను అమలు చేస్తునా న్నరని చెప్పారు. రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారిణి బి.శ్రీదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని యోగాసనాలకు ప్రత్యేక సమయం కేటాయించుకోవాలని చెప్పారు. శరీరానికి శక్తి,మనసుకు ప్రశాంతత లభించాలంటే ప్రాణాయామంతో పాటు యోగాసనాలను వేయాలని సూచించారు.మండల తహశీల్దార్ మోర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ భారతీయ సంస్కృతికి,ప్రపంచానికి అందించిన గొప్ప వరమే యోగా అని అన్నారు.యోగా ప్రాధాన్యత నానాటికీ పెరుగుతున్నదని చెప్పారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదు

నగరం, జూన్ 21, ప్రభాతవార్త:
బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని నగరం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సీఐ మార్టూరి శ్రీరామ్ ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం కొనుగోలు చేసిన వారు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకూడదని, పర్మిట్ రూంలోనే మాత్రమే సేవించాలని తెలిపారు. అనధికారికంగా మద్యం అమ్మకాలు నిర్వహించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఎక్సైజ్ శాఖ నిబంధనల ప్రకారం మద్యం దుకాణం యజమానులు మద్యం అమ్మకాలు జరపాలని ఆదేశించారు.

## యోగాతో మానసిక ప్రశాంతత

నగరం, జూన్ 21, ప్రభాత వార్త: యోగాతో శారీరక మానసిక ప్రశాంతత కలుగుతుందని శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి అన్నారు. ఆదివారం స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ కళాశాలలో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఎన్నో అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని తెలియజేశారు. యోగ నిర్వహణ కోసం కళాశాలలోని ఆడిటోరియం వినియోగించుకోవాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ యోగా అనేది జీవితంలో బాగా కావాలని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా కళాశాలలో యోగా నేర్చుకుని మంచి ఆరోగ్యాన్ని పొందాలని తెలియజేశారు. ప్రస్తుతం ఉన్న ఈ బిజీ ప్రపంచంలో మనిషి అనేక మానసిక ఒత్తిడి కలుగుతాయని ఒత్తిడి నుంచి దూరం చేయడానికి యోగ ఏకైక మార్గమని తెలిపారు. యోగ విశిష్టత నేర్పడానికి నాగేశ్వర్ రెడ్డి విద్యార్థులకు యోగా శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సూపర్డెంట్ అమరేష్ రెడ్డి, కళాశాల సీనియర్ అద్యాపకులు డాక్టర్ పి .శ్రీనివాసరావు, ఆర్ ప్రసన్న బాబు ,సాంబమూర్తి అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

కారంపూడి, జూన్ 21 ప్రభాతవార్త: స్థానిక బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగాడే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు యోగాసనాలతో అందరినీ ఆకర్షించారు. అనంతరం లువురు మాట్లాడుతూ యోగా అనేది కేవలం వ్యాయామం కాదు.. అది శరీరం, మనసు, ఆత్మను ఒకే తాటిపై నడిపించే జీవన విధానం అన్నారు. ప్రతిరోజూ కొన్ని నిమిషాలు యోగ సాధన చేస్తే శారీరక ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతాయన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆరోగ్యకరమైన జీవితానికి తొలి అడుగు వేద్దామన్నారు. యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి, యోగా అలవాటు చేసుకోండి, ఆనందంగా జీవించండి అంటూ నినాదాలతో స్థానిక చెక్‌పోస్టు సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలతోపాటు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.
ఈ వార్తకు ఫొటో ఉంది.

## యోగా వల్ల బహుళ ప్రయోజనాలు

నిజాంపట్నం, జూన్ 21, ప్రభాతవార్తః ప్రతి రోజూ యోగా చేయటం వల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయని యోగా ట్రైనర్ జి మణికుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన నిజాంపట్నం ఎంపిడిఓ కార్యాలయం వద్ద యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక రోగాలకు యోగా మందులా పనిచేస్తుందన్నారు. యోగా వల్ల ప్రశాంతత లభిస్తుందన్నారు. రోజూ కొంత సమయం యోగాకు కేటాయించాలన్నారు. యోగా చేయటం వల్ల మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ నాగలక్ష్మి అధ్యక్షత వహించగా మోపిదేవి హరనాథ్, పంచాయితీ కార్యదర్శి మోడి శ్రీనివాసరావు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా సుదర్శన హోమం

తెనాలి మున్సిపాలిటీ జూన్21(ప్రభాతవార్త): పట్టణంలోని రామలింగేశ్వరపేటలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ నారాయణ సుదర్శన హోమం, ఆదివారం ఐదవ రోజు ఎంతో వైభవముగా నిర్వహించబడింది. వేమూరి విజయభాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న లక్ష్మీనారాయణ సుదర్శన హోమమునందు ఆదివారం సూర్య నమస్కార నవగ్రహ హోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. వైఖానస ఆగమ పండితుల సమక్షంలో ఏడు హోమగుండాలు ఏర్పాటు చేసి తొమ్మిది రోజుల దీక్షగా స్వామివారికి విశేషంగా అగ్నిహోత్రం శాస్త్రత్వంగా నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు. అలాగే జూన్ 25వ తేదీన పూర్ణాహుతి జరుగుతుంది కావున భక్తులందరూ ఈ నాలుగు రోజులు శ్రీ లక్ష్మీ నారాయణ అనుగ్రహానికి పాత్రులు కావలసిందిగా నిర్వాహకులు వేదాంతం వెంకట మూర్తి మరియు వేమూరి విజయభాస్కర్ తెలిపారు

## సెంటినరీ లూథరన్ దేవాలయం,పురుషుల సమాజం వార్షికోత్సవ ర్యాలీ

తెనాలి జూన్21(ప్రభాతవార్త): స్థానిక ఐతానగర్ క్రీస్తు కృపాలయము సెంటినరీ లూథరన్ దేవాలయంలో బి క్లాస్ ప్యారీష్ పురుషుల సమాజం వారి ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆదివారం గురు మండలాధ్యక్షులు రెవరెన్ డాక్టర్ కె ప్రేమ్ కుమార్, ట్రెజరర్ గెడ్డటి జ్ఞానరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘస్తులు పెద్దఎత్తున పాల్గొని రజకచెరువు వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం దేవాలయంలో ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం సంఘ కాపరి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ యేసు బోధనలు ఆచరించినవారికి మేలు జరుగుతుందని, గత ఏడాది ప్రారంభమైన పురుషుల సమాజం ప్రథమ వార్షికోత్సవం నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. స్త్రీలు సమాజం పేరుతో ప్రతి శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నట్లు ప్రతి శనివారం పురుష సమాజానికి సంబంధించిన ప్రార్థనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పురుషులు, యువకులు మేలు పొందుతున్నారని తెలుపారు. ప్రతి ఆదివారం సంఘం తరపున నిర్వహిస్తున్న ప్రార్థనల్లో స్త్రీలు, పురుషులు, సండే స్కూల్ విద్యార్థులు విధి తప్పకుండా హాజరవ్వాలని కోరారు. పట్టణ ప్రజలకు యేసుక్రీస్తు దీవెనలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో పురుష సమాజం, స్త్రీలు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## తెనాలిలో భారీ అంక్షల నడుమ నీట్ పరీక్ష నిర్వహణ

తెనాలి మున్సిపాలిటీ జూన్21(ప్రభాతవార్త): దేశవ్యాప్తంగా నిర్వహించనున్న నీట్ ఎగ్జామ్ ఆదివారం తెనాలి పట్టణంలో రెండు కేంద్రాల్లో భారీ అంక్షల నడుమ ప్రశాంతంగా జరిగింది. దీనికోసం తెనాలి పట్టణంలోని జగడిగుంటపాలెం కేంద్రీయ విశ్వవిద్యాలయంలోనూ మరియు చెంచుపేటలోని కోగంటి శివయ్య మున్సిపల్ హై స్కూల్ నందు నిర్వహించిన నీట్ పరీక్షకు 550 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఇందుకోసం తెనాలి డిఎస్పి బి.జనార్దన రావు పర్యవేక్షణలో, తాహసిల్దార్ కేవీ.గోపాలకృష్ణ మరియు రూరల్ సీఐ నాయక్ రసూల్,ఎస్సై ఆనంద్ ప్రత్యేకంగా పరీక్షా కేంద్రాల కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి జనార్దనరావు మాట్లాడుతూ, పటిష్ట బందోబస్తు మధ్య పట్టణంలోని రెండు పరీక్ష కేంద్రాల వద్ద 30 మంది పోలీసు సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశామని,పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో పెట్టామని,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నామని డిఎస్పి తెలిపారు. తాహసిల్దార్ గోపాలకృష్ణ మాట్లాడుతూ, పోలీసు సిబ్బంది సహకారంతో నీ పరీక్షకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించామని ముఖ్యంగా మహిళ అభ్యర్థులు ఎక్కువగా ఉన్నందున మహిళా పోలీసుల సహకారం కూడా తీసుకున్నామని తెలిపారు. రెండు పరీక్ష కేంద్రాల్లో సుమారుగా 550 మంది అభ్యర్థులు హాజరయ్యారని ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా పరీక్ష పూర్తి అయిందన్నారు. ఆదేవిధంగా చెంచుపేట కొగంటి శివయ్య మున్సిపల్ హై స్కూల్ నందు ఏర్పాటు చేసిన నీట్ పరీక్ష కేంద్రాన్ని త్రీటౌన్ సీఐ సాంబశివరావు ఎస్సై కరీముల్లా పర్యవేక్షించారు.

# సమాజ సేవలో ముందుండే వారిని గౌరవించాలి..

ప్రత్తిపాడు, జూన్ 21, ప్రభాతవార్త : సమాజ సేవలో ముందుండే వారిని గౌరవించడం మనందరి బాధ్యతని కేంద్ర గ్రామీణ అభివృద్ధి మరియు టెలికమ్యూనికేషన్ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. గుంటూరు రూరల్ మండలం, ఏటుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టిడిపి సీనియర్ నాయకులు ఉగ్గిరాల సీతారామయ్య రూ.9లక్షల సొంత నిధులతో నూతనంగా నిర్మించిన యోగా మందిరాన్ని తులసి సంస్థల అధినేత తులసి రామచంద్రప్రభుతో కలిసి పెమ్మసాని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..సేవా దృక్పథంతో సమాజానికి తిరిగి ఇస్తున్న ప్రముఖ పారిశ్రామికవేత్త, తులసి సంస్థల అధినేత, తులసి రామచంద్ర ప్రభు సేవలు ఆదర్శనీయమన్నారు.
సంపదను సంపాదించడం గొప్ప విషయం అయితే, దానిని సమాజానికి తిరిగి ఇవ్వాలనే ఆలోచన మరింత గొప్పదని పేర్కొన్నారు. తులసి రామచంద్ర ప్రభు విద్య, ఆరోగ్యం, సామాజిక సేవా రంగాల్లో అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందిస్తూ సమాజాభివృద్ధికి తోడ్పడుతూ, ఏది అడిగినా కాదనకుండా విద్యా, వైద్య, సామాజిక కార్యక్రమాలకు సహకరిస్తూ తన సేవా భావాన్ని చాటడం చాలా ఆనందించదగ్గ విషయమన్నారు. ఉగ్గిరాల సీతారామయ్య ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, విద్యపై తనకున్న మక్కువతో విద్యార్థుల కోసం రూ.9 లక్షల సొంత నిధులతో జడ్పీ పాఠశాలలో యోగ మందిరాన్ని నిర్మించడంతో పాటు, 250 మందికి పైగా విద్యార్థులకు యోగా మ్యాట్లు, టీషర్టు అందించడం అభినందనీయమని తెలియజేశారు. విద్య, ఆరోగ్యం, యువత అభివృద్ధికి దోహదపడే కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని సూచించారు. ప్రజలు మంత్రి దృష్టికి తీసుకొచ్చిన 22వ భూ సమస్యలు, చెరువుల అభివృద్ధి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పాఠశాల అవసరాలు వంటి అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలు చూపిన ప్రేమ, అభిమానం, విశ్వాసానికి తగిన విధంగా ఈ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ప్రారంభంలో వినీలర్ యువత ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి, బైపాస్ రోడ్ నుండి ఏటుకూరు గ్రామం వరకు ఊరేగింపు, నినాదాలు చేస్తూ ర్యాలీతో గ్రామానికి ఆహ్వానించారు. కార్యక్రమంలో తులసి రామచంద్ర ప్రభు, ఉగ్గిరాల సీతారామయ్య, ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్, డీసీఎంఎస్ చైర్మన్ వడ్రానం హరిబాబు, గాదె వెంకటేశ్వరరావు, కార్పొరేటర్ నాగేశ్వరరావు, మాజీ కార్పొరేటర్లు పోతురాజు సమత, దాసరి లక్ష్మి దుర్గ, ఎర్రంశెట్టి పద్మావతి, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పురపాలకసంఘం ఆధ్వర్యంలో యోగా డే

తెనాలి మున్సిపాలిటీ జూన్21(ప్రభాతవార్త): 12వ జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని, పట్టణంలోని చెంచుపేట మార్కెట్ యార్డులో, పురపాలక సంఘ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యోగా డే కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీరమణి, మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు, పలువురు అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగ సాధకుల సమక్షంలో యోగ సాధన యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీ రమణి మాట్లాడుతూ,మానసిక ఉల్లాసం పాటు శారీరక ఆరోగ్యం పొందవచ్చుని అన్నారు. మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు



మాట్లాడుతూ, ప్రతిరోజు యోగ సాధన చేయడం వలన అనేక వ్యాధులకు దూరంగా ఉండవచ్చని మానసిక ప్రశాంతతను పొందవచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ జాస్తి రామారావు, మున్సిపల్ మేనేజర్ జయకర్, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు,ఎన్ సిసి ఉపాధ్యాయులు బెల్లంకొండ వెంకట్, పలువురు అధికారులు, సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోటరీక్లబ్ ఆధ్వర్యంలో యోగా డే

తెనాలి జూన్21(ప్రభాతవార్త): అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద గల ఈ కన్వెన్షన్ నందు యోగా గురువు మేడూరి ఉదయభాస్కర్ పర్యవేక్షణలో యోగా డే దినోత్సవం నిర్వహించారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు, రోటరీ 3150 అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్, జోనల్ చైర్మన్ డా"ధూళిపాళ్ల రవీంద్రనాథ్, సభ్యులు గుమ్మడి ప్రసాద్, మల్లాది అర్జున్, ఉన్నవ సూర్యనారాయణ, కొల్లి రాజేంద్రప్రసాద్, నూతల పార్టీ నాగేశ్వరావు తదితరులు పాల్గొని యోగా డే శుభాకాంక్షలు తెలియజేశారు.

## రెవెన్యూ డే సందర్భంగా తెనాలి తహశీల్దార్ గోపాలకృష్ణ కు సన్మానం

తెనాలి జూన్21(ప్రభాతవార్త): రెవెన్యూ చట్టాలపై పూర్తి పట్టుతో, ప్రజా సేవలో ఆదర్శంగా నిలిచిన తెనాలి తహశీల్దార్ కేవీ.గోపాల్ కృష్ణ ని రెవెన్యూ డే వేడుకల్లో ఘనంగా సన్మానించారు. శనివారం గుంటూరు లో జరిగిన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ), రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మరియు ఇతర రెవెన్యూ శాఖ ప్రముఖులు, సిబ్బంది పాల్గొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలోను, ప్రజలకు నిస్వార్థ సేవ అందించడంలోతెనాలి మండల తహసీల్దార్ కేవీ.గోపాల్ కృష్ణ




చూపిన చొరవ, అంకితభావం రాష్ట్రంలోని రెవెన్యూ ఉద్యోగులందరికీ ఆదర్శమని వక్తలు కొనియాడారు. రెవెన్యూ చట్టాలు, అధికారాలను సక్రమంగా వినియోగిస్తూ సమస్యలను సత్వరం పరిష్కరించే విధానం ద్వారా ఆయన ప్రజల మన్ననలు పొందారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ చేతుల మీదుగా గోపాల్ కృష్ణ కి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రెవెన్యూ నాయకులు మాట్లాడుతూ, "రెవెన్యూ వ్యవస్థకు వెన్నెముక లాంటి ఉద్యోగులు ఇలాంటి నిబద్ధతతో పనిచేస్తే ప్రజా పాలన మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా ఉంటుంది" అని అభిప్రాయపడ్డారు. పూలమాలలు, అలంకరణలతో సభా ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. సహచర ఉద్యోగులు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై తహశీల్దార్ గోపాలకృష్ణ కి అభినందనలు తెలిపారు.

## అమరావతి మహాస్థూపం వద్ద ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు

అమరావతి,జూన్21(ప్రభాతవార్త): అమరావతి మహాస్థూపం వద్ద కేంద్ర పురావస్తు శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన యోగా కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, అధికారులు, యోగా గురువులు, వైద్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్తెనపల్లి ఆర్డీవో, అమరావతి తహసిల్దార్, పల్నాడు జిల్లా టూరిజం డెవలప్మెంట్ కౌన్సిల్ సభ్యులు అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, పల్నాడు జిల్లా పర్యాటక శాఖ అధికారి నాయుడమ్మ, కేంద్ర పురావస్తు శాఖ అమరావతి సర్కిల్ సూపరింటెండెంట్ ఆర్కియాలజిస్ట్ దేవేందర్ నాథ్ బోయి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివకుమార్, సూర్యప్రకాశ్, కమల్ హాసన్, అమరావతి ఎంపీపీ మేకల హనుమంతరావు, అమరావతి ఎంపీడీవో పార్వతి తదితరులు హాజరయ్యారు.
ఈ సందర్భంగా డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అపూర్వమైన ఆధ్యాత్మిక, ఆరోగ్య సంపద అని పేర్కొన్నారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఒత్తిడి తగ్గి ప్రశాంతమైన జీవనం సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగా ను భాగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. యోగా గురువుల ఆధ్వర్యంలో వివిధ యోగా ఆసనాలు, ప్రాణాయామాలు నిర్వహించగా, పాల్గొన్న వారందరూ ఉత్సాహంగా యోగా సాధన చేశారు. కార్యక్రమం విజయవంతంగా ముగియగా, నిర్వాహకులను అతిథులు అభినందించారు.

## ఐదేళ్లలో చేయలేని పనులన్నీ రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చేసింది

అమరావతి,జూన్21(ప్రభాతవార్త): 100వంద రోజులు,100 గ్రామాలు ముగింపు కార్యక్రమం కూటమి విజయోత్సవ సభను పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆదివారం అమరేశ్వర స్వామి సన్నిధి ఎదురుగా బహిరంగ సభ నిర్వహించారు.ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రులు రామ్మోహన నాయుడు,పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. అమరావతి బస్టాండ్ సెంటర్ నుండి ఆలయం వద్ద నున్న సభా ప్రాంగణం వరకు జరిగిన భారీ ర్యాలీ నిర్వహించారు.రాజ్య సభ అభ్యులు భాష్యం రామకృష్ణ,ఎంపీ కృష్ణదేవరాయలు,ఎమ్మెల్యేలు అరవిందబాబు, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, మాట్లాడుతూ పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఒక వినూత్న కార్యక్రమానికి భాష్యం ప్రవీణ్ శ్రీకారం చుట్టారన్న కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమంతో అనేక సమస్యలు పరిష్కరించారని కేంద్ర మంత్రి వివరించారు. జగన్ వ్యవసాయానికి సాగు నీరు ఇవ్వలేదుగాని లక్ష రూపాయల కల్తీ మద్యం ఇచ్చారన్న కేంద్ర మంత్రి అన్నారు. రెండు సంవత్సరాలలో ఇంత అభివృద్ధి చేసి చూపించామని వచ్చే మూడేళ్ళలో అద్భుతమైన అభివృద్ధి జరుగుతుందన్న కేంద్ర మంత్రి అన్నారు. భాష్యం ప్రవీణ్ కు టిడిపిలో ఉజ్వలమైన భవిష్యత్ ఉందన్న కేంద్ర మంత్రి రామ్మోహన నాయుడు జోష్యం చెప్పారు. మీ ఉత్సాహం చూస్తుంటే నాకు పూనకం వస్తుందని ఎన్నికల సభ కంటే ఉత్సాహంగా రెండేళ్ళ విజయోత్సవ సభ జరిగిందన్న కేంద్ర మంత్రి అన్నారు. బ్రిటీష్ పాలనలో



ఎలాంటి అంధకారం ఉందో అటువంటి అంధకారమో జగన్ పాలనలో ఉందన్న కేంద్ర మంత్రి గుర్తు చేశారు .దేశంలో ఏపిలో మాత్రమే భారీ మెజార్టీతో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని కేంద్ర మంత్రి అన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేసి గొడ్డలి పార్టీ భూస్థాపితం అయ్యే తప్పుడు బటన్ ను జగన్ నొక్కాడన్న కేంద్ర మంత్రి అన్నారు.. మరొక ముప్పై ఏళ్ళపాటు కూటమీ ఉండేలా ఆశీర్వదించాలన్న కేంద్ర మంత్రి రామ్మోహన నాయుడు ప్రజలను కోరారు. ఐదేళ్లలో చేయలేని పనులన్నీ రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చేసిందని 25 ఏళ్ల పాటు భాష్యం ప్రవీణ్ ఎమ్మెల్యేగా కొనసాగాలని ఎమ్మెల్యేలు అరవిందబాబు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కాంక్షించారు. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని చేపట్టి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నా రు.ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రజలు అందించిన ఆశీస్సులతో మరింత ఉత్సాహంతో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. బహిరంగ సభలో సుమారు 8000 మంది పైచిలుకు నియోజకవర్గం నుంచి పాల్గొన్నారని అధికారులు అంచనా వేశారు.

## ఘనంగా తులసి రామచంద్ర ప్రభు, తులసి కృష్ణ చైతన్య జన్మదిన వేడుక

ప్రత్తిపాడు, జూన్ 21, ప్రభాతవార్త : ప్రముఖ పారిశ్రామికవేత్త తులసి సంస్థల అధినేత తులసి రామచంద్ర ప్రభు, ఆయన కుమారుడు తులసి కృష్ణ చైతన్య ల జన్మదిన వేడుకలు ఆదివారం టిడిపి సీనియర్ నేత ఉగ్గిరాల సీతారామయ్య ఆధ్వర్యంలో రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు, అభిమానుల సమక్షంలో ఏటుకూరులోని జడ్పీ పాఠశాలలో ఆదివారం వైభవోపేతంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ 80కిలోల భారీ కేకును కూటమి నాయకులు మరియు ఏటుకూరు గ్రామ ప్రజల సమక్షంలో తులసి రామచంద్ర ప్రభుచే కట్ చేయించారు. రామచంద్ర ప్రభు చేస్తున్న సేవలను డాక్టర్ పెమ్మసాని కొనియాడారు . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..జిల్లా పరిషత్ హైస్కూల్ లో నూతనంగా నిర్మించిన యోగా మందిరాన్ని పెమ్మసాని, రామచంద్ర ప్రభు సంయుక్తంగా కలసి ప్రారంభోత్సవం చేసారు. స్థానిక అరండల్ పేటలోని యోగి భవన్ లో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రభుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నేతలు రామచంద్ర ప్రభును పూలదండలతో, పుష్పగుచ్ఛాలతో , దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. తొలుత ప్రభు భరతమాత చిత్రపటానికి పూలమాలలు అర్పించారు. ఈ సందర్భంగా తులసి రామచంద్ర ప్రభు మాట్లాడుతూ ఆత్మీయుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. పేద ప్రజల అభ్యున్నతికి తులసి సంస్థలు బాసటగా నిలుస్తున్నాయని తెలిపారు. తులసి గ్రూపు సంస్థల ద్వారా రెండువేల మందికి పైగా ఉపాధి కల్పించామని, 25 సంవత్సరాల నుండి పేద విద్యార్థులకు ఉపకారవేతనాలు అందిస్తూ మరిన్ని ప్రజోపయోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, భవిష్యత్ లో కూడా చేస్తామని తెలియజేశారు. అంతర్జాతీయ యోగ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసారు. యోగ చేయడం వలన వచ్చే ప్రయోజనాలను వివరించారు. ఒత్తిడిని తట్టుకుని ఎలా జీవించాలనేది యోగ చేయడం ద్వారా మాత్రమే సాధ్యపడుతుతుందన్నారు.
ఎన్నో ఏళ్లుగా తులసి సంస్థలను నమ్ముకుని కష్టపడి పనిచేసే వందలమంది ఉద్యోగులు వున్నారని వారి నమ్మకమే తులసి గ్రూపు సంస్థల అభివృద్ధికి కారణమని వివరించారు. ప్రతి ఉద్యోగి కష్టపడి పనిచేస్తే అది దేశ ప్రగతిలో భాగం అవుతుందని, త్వరలో మరికొన్ని సంస్థలను స్థాపించి మరింత మందికి ఉపాధిని కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెఎస్పి జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, టీడీపీ నేతలు వడ్రాన్నాం హరిబాబు నాయుడు, డేగల ప్రభాకర్ , మాజీ కార్పొరేటర్లు పోతురాజు సమత , యర్రంశెట్టి పద్మావతి, దాసరి లక్ష్మిదుర్గ, వాసు, డాక్టర్ కోటినాగయ్య , కృష్ణార్జునరావు , బళ్ళ నరేంద్ర , వ్యాపారవేత్త మలిశెట్టి సుబ్బారావు, సుప్రీమ్ సర్జికల్స్ జవహర్, తోటకూర సుబ్బారావు, దళవాయి సుబ్రహ్మణ్యం, కనకం నరసింహారావు, నాగం అంకమరావు, తోట శ్రీనివాస్, తిరుమలశెట్టి రమేష్, ఉగ్గిరాల సీతారామయ్య మిత్రమండలి, వీరబాబు, రాగం సదా, లక్ష్మిశెట్టి నాని, రమేష్, ఉగ్గిరాల రాజా, ఉగ్గిరాల కోటేశ్వరరావు, ఎల్ఐసి రమణయ్య, ఆంజనేయులు, షేక్ ఖాశిం, శానం రమేష్, బర్మా ప్రసాద్, శిఖా బాలు, మామిడాల రాజేష్, డాక్టర్ చందు అజయ్, అంకమ్మరావు గురూజీ, చైతన్య, అశోక్, శివమణి, వంశీధర్, శివన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యం

ప్రత్తిపాడు, జూన్ 21, ప్రభాతవార్త : యోగాతో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమని ఎంపీడీవో ఎలీషాబాబు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం పంచాయతీ కార్యాలయ సమావేశ మందిరంలో యోగాసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. భారతదేశం యోగను ప్రపంచానికి అందించిన అత్యంత విలువైన ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వమని పేర్కొన్నారు.
ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, క్రమశిక్షణను పెంపొందించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. యోగా కేవలం వ్యాయామ విధానం మాత్రమే కాకుండా సంపూర్ణ ఆరోగ్యానికి మార్గదర్శకమని, ప్రతిరోజూ కొంత సమయం యోగా సాధనకు కేటాయించడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను నివారించవచ్చని వివరించారు.
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చొరవతో అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ లభిస్తోందని వివరించారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ నిత్య జీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో జ్యోతి, ఏవో సురేష్ బాబు, సచివాలయం, మండల పరిషత్, పంచాయతీ సిబ్బంది, సిబ్బంది ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పెదవడ్లపూడిలో రూ.1.34 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మంగళగిరి, జూన్ 21, ప్రభాతవార్త: మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామంలో మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.1,34,725 విలువైన ఆర్థిక సహాయ చెక్కులను మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ ఆదివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు.గ్రామానికి చెందిన సయ్యద్ షబ్బీర్‌కు రూ.49,620, బొర్రా కనకదుర్గకు రూ.40,222, గాలిముట్టి నరసింహారావుకు రూ.25,000, సూర్యదేవర శ్రీకాంత్‌కు రూ.19,883 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. మొత్తం రూ.1,34,725 విలువైన ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జవ్వాది కిరణ్ చంద్ మాట్లాడుతూ, ప్రజలు అనారోగ్యం వంటి అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందన్నారు. మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో మంజూరైన ఈ సహాయం బాధిత కుటుంబాలకు ఊరటనిస్తోందని తెలిపారు. ప్రజా సంక్షేమం, పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా అవసరమైన వారికి సకాలంలో ఆర్థిక సాయం అందించడం ప్రభుత్వ ప్రజాహిత పాలనకు నిదర్శనమని అన్నారు.... ఈ కార్యక్రమంలో యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్ బాబు, చిట్టిబొమ్మ వెంకటేశ్వరావు,చింతల ఏడుకొండలు, కఠారి సాంబయ్య, జాలాది సందీప్, కొండపల్లి కిషోర్, షేక్ ఖాసీం,కూరపాటి వాసు, నున్నం శివయ్య, ప్రసాద్, షేక్ భాష తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కనపర్తి పెద్దమ్మ తల్లి తిరునాళ్లు ముగింపు


పెదనందిపాడు జూన్ 21 (ప్రభాతవార్త) పెదనందిపాడు మండలం నాగభైరవారిపాలెంలో ఐదు రోజుల నుంచి నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి తిరునాళ్ళు ప్రత్యేక పూజలు అనంతరం ఆదివారం రాత్రి తో ముగిసాయి. తొలుత అమ్మ వారిని అందంగా అలంకరించి గ్రామ విధులలో ఊరేగించారు. జమ్మి కార్యక్రమం అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు రాత్రికి అమ్మవారిని ఆలయ ప్రవేశం చేయించారు. అనంతరం వేలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ తిరుణాలలో కనపర్తి ప్రముఖులు పూర్ణచంద్రరావు. లక్ష్మీ ప్రసాద్. సాంబశివరావు .నాగమల్లేశ్వరరావు రామారావుల నేత్రత్వము ల అమ్మవారి కొలుపులు అత్యంత వైభవంగా జరిగాయి. ఐదు సంవత్సరాలకు వచ్చే ఈ అమ్మవారి తిరునాళ్లు ఐదు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించారు. తిరునాళ్లు చూడడానికి వచ్చే బంధుమిత్రులతో గ్రామం లో ఐదు రోజులపాటు పండగ వాతావరణ నెలకొంది.

## 75త్యాళ్లూరు పిఎం శ్రీ హైస్కూల్లో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవము

పెదకూరపాడు ,జూన్ 21 (ప్రభాతవార్త): 75త్యాళ్ళూరు పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పాఠశాలకు చెందిన 25 ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ విద్యార్థుల ఆధ్వర్యంలో "అంతర్జాతీయ యోగ దినోత్సవంను" ఘనంగా నిర్వహించారు.యోగాతో శారీరక,మానసిక,ఆధ్యాత్మిక, ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని,యోగ అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని,శ్వాస వ్యాయామాలతో కూడుకుని,మనుషులలో ఉన్నటువంటి ఒత్తిడిని, ఆందోళనను తగ్గించి,వారిని నిరాశ,నిస్పృహల నుండి బయటకు తీసుకురావడానికి ఉపయోగపడుతుందనీ,యోగా ఒత్తిడిని తగ్గించి ప్రశాంతంగా వుండేట్లు చేస్తుందని, ఆరోగ్యకరమైన జీవితానికి ఎంతో సహాయ పడుతుందని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన యోగాసనాలు, విన్యాసాలు, ఎన్.సి.సి వారు చేసిన ఆసనాలు పలువురిని విశేషంగా ఆకర్షించించాయి.ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాస రెడ్డి,ఎన్‌సీసీ అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్ (తివివీ) ఎస్.కే. నాగుల్ మీరా,పీసి చైర్మన్ జీ.వి హనుమంతరావు,వ్యాయామ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగా ఆరోగ్యానికి దగ్గర ఒత్తిడికి దూరం

క్రోసూరు( జూన్ 21 ప్రభాతవార్త ): యోగా అనేది భారతీయ సంస్కృతి ప్రపంచానికి అందించిన గొప్ప వరమని , ప్రతి రోగానికి ప్రతి ఆసనం సంజీవినిలా పనిచేస్తుందని యోగ ఆంధ్ర 2026 కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అన్నారు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా "యోగా ఆంధ్ర 2026" కార్యక్రమంలో భాగంగా ఆదివారం పల్నాడు జిల్లా క్రోసూరు మండలం కోసూరు జిల్లా పరిషత్ హై స్కూల్ లో యోగా ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ ప్రతిరోజు యోగా సాధనం చేయడం ద్వారా శరీరంలో అద్భుతమైన మార్పులు చోటు చేసుకుంటాయని, ప్రస్తుతం మారుతున్న జీవన శైలిలో మానసిక ఒత్తిడి, ఆందోళనలు, అనారోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో యోగా సాధన ప్రతి ఒక్కరికి అవసరం అన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ యువత యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని , యోగ సాధన వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మండల అభివృద్ధి అధికారి రమణ నేతృత్వం వహించారు. శిక్షకులకు యోగ అభ్యసమును



ఉపాధ్యాయులు కే లక్ష్మణరావు నిర్వహించారు అభ్యాసకులకు సూక్ష్మ వ్యాయామాలు, వృక్షాసనం తడాసనం త్రికరణ ఆసనం పవనముక్త ఆసనం వజ్ర ఆసనం తదితర ఆసనాలు గురించి శిక్షణ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పెరుమాళ్ళ కోటయ్య, మన్నెం శ్రీనివాసరావు, హెడ్మాస్టర్ దుగ్గి బాబురావు, గార్లపాటి దాసు, నారు శ్రీనివాసరెడ్డి , జండా సత్తార్, ఎం నరసింహారావు, కే రామయ్య, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు, కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

22-6Pg5F_22-6Pg5F.qxd 22/Jun/26 12:01 AM Page 1



# 3 నౌకల ద్వారా భారత్‌కు చమురు

## మరిన్ని రప్పించేందుకు యత్నాలు



**టెహ్రాన్, జూన్ 21:** భారత సముద్ర వాణిజ్యానికి, ఇంధన భద్రతకు పెద్ద ఊరట లభించింది. వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధిని మూడు భారత జెండా కలిగిన భారీ క్రూడ్ ఆయిల్ ట్యాంకర్లు విజయవంతంగా దాటాయి. 8.6 లక్షల మెట్రిక్ టన్నుల ముడిచమురుతో ఈ నౌకలు ప్రస్తుతం భారత ఓడరేవుల వైపు ప్రయాణిస్తున్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న రాజకీయ, భౌగోళిక ఉద్రిక్తతల కారణంగా కొన్నాళ్లుగా నిలిచిపోయిన ఈ జలమార్గంలో రవాణా తిరిగి ప్రారంభం కావడం భారత్‌కు శుభపరిణామం.

ఈ విషయాన్ని కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ 'ఎక్స్' ద్వారా ప్రకటించారు. 'దేశ్ వైభవ్'. 'దేశ్ విభోర్', 'సన్మార్ హెరాల్డ్' అనే మూడు నౌకలు 94మంది భారత సిబ్బందితో హార్ముజ్ జలసంధిని సురక్షితంగా దాటినట్లు ఆయన తెలిపారు. 'ప్రధాని నరేంద్రమోడీ నిర్ణయాత్మక నాయకత్వంలో భారత ప్రభుత్వం దేశ సముద్ర ప్రయోజనాల పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. మన నావికుల భద్రత, దేశ ఇంధన సరఫరా మార్గాల పరిరక్షణ కోసం మా మంత్రిత్వ శాఖ అన్ని సంబంధిత ఏజెన్సీలతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తోంది' అని సోనోవాల్ తన పోస్టులో పేర్కొన్నారు. అధికారికక వర్గాల సమాచారం ప్రకారం ఈ మూడు నౌకలు జూన్ 24 నుంచి జూలై 1 మధ్య భారత తీరానికి చేరుకోనున్నాయి. 'దేశ్ వైభవ్' జూన్ 24న గుజరాత్‌లోని వాడినార్ పోర్టుకు, 'దేశ్ విభోర్' అదే రోజున సిక్కా పోర్టుకు చేరుకునే అవకాశం ఉంది. ఇక జూన్ 20న హార్ముజ్ జలసంధిని దాటిన 'సన్మార్ హెరాల్డ్' నౌక జూలై 1న ఒడిశాలోని పారాదీప్ పోర్టుకు చేరుకోనుంది. ఈ పరిణామం వెనుక అంతర్జాతీయంగా చోటుచేసుకున్న కీలక దౌత్యపరమైన పరిణామాలు ఉన్నాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించే లక్ష్యంతో అమెరికా, ఇరాన్ మధ్య ఇటీవల ఒక ఒప్పందం కుదరింది. ఇదిలా ఉంటే ఈ నౌకలు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరడం అనేది ఒకవైపు అంతర్జాతీయ దౌత్య విజయాన్ని, మరోవైపు భారత ప్రభుత్వం తన ఇంధన భద్రతకు, సముద్ర ప్రయోజనాలకు ఇస్తున్న ప్రాధాన్యతను సూచిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**హార్ముజ్‌లో టోల్ వసూలు చేస్తాం : డొనాల్డ్ ట్రంప్**

హార్ముజ్ జలసంధిని ఇరాన్ మళ్లీ మూసివేయడంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 60 రోజుల్లో ఇరాన్‌తో తుది ఒప్పందం కుదరకపోతే జలసంధి మార్గంలో టోల్ విధిస్తామని హెచ్చరించారు. పశ్చిమాసియా దేశాలకు యుఎస్ అందించిన రక్షణ సేవలకు గానూ ఆ డబ్బును తీసుకోనున్నట్లు వెల్లడించారు. ఇటీవల కుదిరిన ఒప్పందం ప్రకారం 60 రోజుల పాటు టోల్-రహిత ప్రయాణం ఉండాలన్నారు. మరోవైపు హార్ముజ్ ప్రస్తుతం ఇరాన్ నియంత్రణలో లేదని, రవాణా నిరంతరాయంగా కొనసాగుతోందని యుఎస్ సెంట్రల్ కమాండ్ ప్రతినిధి కెప్టెన్ టిమ్ హాకిన్స్ వెల్లడించారు. పరిస్థితి ఇలాగే ఉండేలా అమెరికా దళాలు చర్యలు తీసుకుంటున్నాయన్నారు.



శనివారం 17 మిలియన్ బ్యారెల్లకు పైగా చమురుతో 55 వాణిజ్య నౌకలు జలసంధిని దాటినట్లు తెలిపారు. కాగా, ఇరాన్‌తో అణు చర్చల నిమిత్తం అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ బృందం స్విట్జర్లాండ్‌కు బయల్దేరింది.

**లెబనాన్‌పై కొనసాగుతున్న దాడులు**

ఒవైపు అమెరికా-ఇరాన్ ప్రతినిధుల మధ్య స్విట్జర్లాండ్‌లో చర్చలు మొదలుకానుండగా.. మరోవైపు ఇజ్రాయెల్ లెబనాన్‌పై దాడులు కొనసాగిస్తోంది. సరిహద్దుల వద్ద పలువురు ఇజ్రాయెల్ ప్రజలు పాలస్తీనీయులపై దాడులు చేసినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. కాల్పుల ఒప్పందాన్ని ఉల్లంఘించి ఇజ్రాయెల్ చేస్తున్న దాడులను ఎదుర్కోవడానికి తాము ఎదురు దాడులు చేయాల్సి వస్తోందని హెజ్‌బొల్లా ఆరోపించింది. శనివారం లెబనాన్‌లోని 100కు పైగా లక్ష్యాలపై వైమానిక దాడులు చేయడంతో పలువురు ప్రాణాలు కోల్పోయారని.. అనేక పౌర నివాసాలు ధ్వంసమయ్యాయని తెలిపింది.



## భారత్- ఇయు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై డిసెంబర్‌లో సంతకాలు


2027 ఫిబ్రవరి-మార్చి నుంచి అమలు

93శాతం వస్తువులు డ్యూటీ ఫ్రీగా ఎగుమతి

కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్

**న్యూఢిల్లీ, జూన్ 21:** భారత్, 27 దేశాల కూటమి అయిన యూరోపియన్ యూనియన్ (ఇయు) మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై డిసెంబర్ నాటికి సంతకాలు జరుగుతాయని, వచ్చే ఏడాది ఫిబ్రవరి-మార్చి నాటికి ఇది అమలులోకి వచ్చే అవకాశం ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఆదివారం తెలిపారు. ఈ ఏడాది జనవరి 27న 'అత్యంత కీలకమైన ఒప్పందం' కోసం చర్చలు పూర్తయినట్లు భారత్, ఇయు ప్రకటించాయి. "ఇప్పుడు, దాదాపు సున్నా సుంకంతో, మొత్తం యూరోపియన్ మార్కెట్ మనకు అందుబాటులోకి రానుంది. ఇయుతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఎ)పై డిసెంబర్ నాటికి సంతకాలు జరుగుతాయి. ఫిబ్రవరి-మార్చి నాటికి అది అమల్లోకి వస్తుంది" అని ముంబైలో చార్టర్డ్ అకౌంటెంట్లతో జరిగిన సమావేశంలో గోయల్ పేర్కొన్నారు. తనతో వాణిజ్య ఒప్పంద చర్చలు జరపడానికి అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమిసన్ గ్రీర్ ఈ వారంలో భారత్‌కు వస్తున్నారని కూడా ఆయన చెప్పారు. "ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోంది" అని మంత్రి అన్నారు. భారత్- ఇయు ఎఫ్‌టిఎ కింద, భారతీయ ఎగుమతులలో సుమారు 93శాతం వస్తువులు 27 దేశాల కూటమికి సుంకం లేకుండా ఎగుమతి చేసే అవకాశం లభిస్తుంది, అదే సమయంలో ఇయు నుండి విలాసవంతమైన కార్లు, వైన్ల దిగుమతి చౌకగా మారుతుంది. భారత్- ఇయు కలిసి ప్రపంచ జిడిపిలో 25 శాతం, అంతర్జాతీయ వాణిజ్యంలో (సుమారు 33 ట్రిలియన్ల డాలర్లు) మూడవ వంతు (సుమారు 11 ట్రిలియన్ల డాలర్లు) వాటాను కలిగి ఉన్నాయి.

## పాఠశాల పుస్తకాల్లో యోగా




**న్యూఢిల్లీ, జూన్ 21:** హర్యానా ప్రభుత్వం పాఠశాలల్లో యోగా విద్యను భారీగా విస్తరిస్తున్నట్లు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రకటించింది. ప్రస్తుత విద్యాసంవత్సరం (2026-27) నుండి 6వ తరగతి పాఠ్యప్రణాళికలో యోగాను చేర్చనున్నారు. వచ్చే ఏడాది దీనిని 3 నుండి 9వ తరగతుల వరకు పొడిగిస్తారు. విద్యార్థుల్లో సంపూర్ణ ఆరోగ్యం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే దీని ముఖ్య ఉద్దేశం. ఈ క్రమంలో ఉపాధ్యాయులకు, శారీరక శిక్షకులకు యోగా ఆసనాలపై ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ ఇవ్వనుంది.

# సీఫుడ్స్‌లో అమ్మోనియా గ్యాస్ లీక్..

### ఏడుగురు మృతి, 74 మందికి తీవ్ర అస్వస్థత

**తిరువళ్లూరు,జూన్ 21:** తమిళనాడులో ఘోర పారిశ్రామిక ప్రమాదం చోటుచేసుకుంది. తిరువళ్లూరు జిల్లాలోని ఓ ప్రైవేట్ సీఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలో అమోనియా గ్యాస్ లీక్ కావడంతో ఏడుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఆరుగురు మహిళలు ఉన్నారు. ఈ దుర్ఘటనలో మరో 74 మందికి పైగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వివరాల్లోకి వెళితే, తిరువళ్లూరు జిల్లా పెరియపాళయం సమీపంలోని కన్నిగైపెట్టై గ్రామంలో ఉన్న రొయ్యల ప్రాసెసింగ్ కంపెనీలో ఈ ప్రమాదం జరిగింది. ఫ్యాక్టరీలో అమోనియా గ్యాస్ ఒక్కసారిగా లీక్ కావడంతో అక్కడ పని



చేస్తున్న కార్మికులు ఊపిరాడక కుప్పకూలిపోయారు. బాధితుల్లో ఎక్కువ మంది ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన వారేనని తెలుస్తోంది. వీరిలో చాలా మంది 24,25 ఏళ్ల వయసున్న యువతులే ఉన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులను సమీపంలోని వేల్స్, వెంకటేశ్వర ఆసుపత్రులకు తరలించారు. వీరిలో 9 మంది పరిస్థితి విషమంగా ఉండటం తో, మెరుగైన చికిత్స కోసం చెన్నైలోని స్టాన్లీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం 11 మంది వెంటిలేటర్లపై ఉన్నారని, మరికొందరికి ఇంట్యూబేషన్ చేశామని వైద్యులు తెలిపారు. కోల్డ్ స్టోరేజ్ యూనిట్‌లోని వాల్వ్ ఫెయిల్ కావడంవల్లే గ్యాస్ లీక్ అయినట్లు ప్రాథమికంగా గుర్తించారు. సమాచారం అందుకున్న తిరు వళ్లూరు జిల్లా కలెక్టర్ ఎస్. కవిత ఘటనా స్థలాన్ని, ఆసుపత్రులను సందర్శించారు. ప్రమాదానికి గల కారణాలపై, కంపెనీలో భద్రతా లోపాలపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించినట్లు ఆమె వెల్లడించారు.

## సొలిసిటర్ జనరల్‌గా తుషార్ మెహతా పునర్నియామకం

### ఐదుగురు అదనపు జనరల్స్ కూడా..

**న్యూఢిల్లీ, జూన్ 21:** సుప్రీంకోర్టులో భారత సొలిసిటర్ జనరల్‌గా సీనియర్ న్యాయవాది తుషార్ మెహతాను మరో మూడేళ్ల కాలానికి పునర్నియమించేందుకు క్యాబినెట్ నియామకాల కమిటీ (సిసిఎ) ఆమోదం తెలిపింది. కేంద్ర సిబ్బంది మరియు శిక్షణశాఖ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, మెహతా కొత్త పదవీకాలం జులై 1, 2026 నుండి అమల్లోకి వస్తుంది. ఈ నియామకం మూడేళ్లపాటు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు (ఏది ముందైతే అది) కొనసాగుతుంది. మెహతా అక్టోబర్ 10, 2018 నుండి సొలిసిటర్ జనరల్‌గా సేవలందిస్తున్నారు. అంతకుముందు, జూన్ 30, 2026 వరకు కొనసాగేలా జులై 1, 2023 నుండి ఆయనను పునర్నియమించారు. సుప్రీంకోర్టులో ఐదుగురు అదనపు సొలిసిటర్ జనరల్స్ (ఎఎస్‌జిల) పునర్నియామకానికి కూడా సిసిఎ ఆమోదం తెలిపింది. సీనియర్ న్యాయవాదులు విక్రమ్‌జిత్ బెనర్జీ, కె.ఎం. నటరాజ్ జులై 1, 2026 నుండి అమల్లోకి వచ్చేలా ఎఎస్‌జిలుగా పునర్నియమించబడ్డారు. సీనియర్ న్యాయవాదులు సూర్యప్రకాష్ వి.రాజు,



ఎన్.వెంకటరమన్, ఐశ్వర్య భాటి జూన్ 30, 2026 నుండి అమల్లోకి వచ్చేలా పునర్నియమించబడ్డారు. వీరి నియామకాలు కూడా మూడేళ్లపాటు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు (ఏది ముందైతే అది) ఉంటాయి. ఢిల్లీ హైకోర్టుకు ఎఎస్‌జిగా సీనియర్ న్యాయవాది చేతన్ శర్మను తిరిగి నియమించడానికి కూడా సిసిఎ ఆమోదం తెలిపింది. శర్మకు 2026 జులై 1 నుండి లేదా తదుపరి ఆదేశాలు వెలువడే వరకు వీటిలో ఏది ముందైతే అప్పటి వరకు మరో ఆరు నెలల పదవీకాలం పొడిగించబడింది.

# కాంగ్రెస్‌లో మళ్లీ లొల్లి



### శశిథరూర్ వర్సెస్ పవన్ ఖేరా

### ప్రధాని మోడీపై థరూర్ ప్రశంసలు

### థరూర్, మోడీపై ఖేరా విమర్శలు

**న్యూఢిల్లీ, జూన్ 21:** కాంగ్రెస్ పార్టీలో మళ్లీ సీనియర్ నాయకుల మధ్య మాటల యుద్ధం మొదలైంది. సీనియర్ ఎంపీ శశి థరూర్ మరోమారు తన సొంత పార్టీలోనే తీవ్ర వివాదానికి కేంద్రబిందువుగా మారారు. జీ7 సదస్సు వేదికగా పశ్చిమాసియా ఉద్రిక్తతల నడుమ భారతీయ వాణిజ్య నౌకల నావికుల భద్రత గురించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలను శశి థరూర్ ప్రశంసించడం ఇందుకు కారణమైంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో జరిగిన బహిరంగ, వ్యక్తిగత సమావేశాల్లో పౌర నావికులను సైనిక దాడుల లక్ష్యాలుగా చేసుకోకూడదనే స్పష్టమైన సందేశాన్ని మోడీ బలంగా వినిపించారని థరూర్ కొనియాడారు. అయితే ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ప్రచార విభాగం కన్వీనర్ పవన్ ఖేరా స్పందిస్తూ శశి థరూర్‌పై సోషల్ మీడియాలో సెటైర్లు వేశారు. విదేశాంగ శాఖ విడుదల చేసిన భారత్-అమెరికా అధికారిక ఉమ్మడి ప్రకటనలో ఒమన్ గల్ఫ్‌లో అమెరికా దళాల దాడి వల్ల ముగ్గురు భారతీయ నావికులు మరణించిన ఉదంతం గురించి ఎక్కడా ప్రస్తావన లేదని స్పష్టం చేశారు. "ప్రధాని మోడీపై శశి థరూర్‌కున్న ఆరాధన భౌతిక ప్రపంచ సరిహద్దులను దాటిపోయింది. అందుకే మోడీ అనని మాటలను కూడా ఆయన వినగలుగుతున్నారు" అంటూ పవన్ ఖేరా ఎద్దేవా చేశారు. దీనికి తోడుగా, విపక్ష నేత రాహుల్ గాంధీ అభిప్రాయాలకు భిన్నంగా థరూర్ ప్రభుత్వం వైపు మాట్లాడటంపై కాంగ్రెస్ శ్రేణులు అసంతృప్తి వ్యక్తం చేశాయి. ఈ పరిణామాన్ని సొమ్ము చేసుకునేందుకు రంగంలోకి దిగిన బిజెపి ప్రతినిధి షెహజాద్ పూనావాలా కాంగ్రెస్ అంతర్గత విభేదాలను ఎండగడుతూ రాహుల్ గాంధీ పుట్టినరోజు నాడే శశి థరూర్ ఆయనకు గట్టి షాక్ ఇచ్చారని వ్యాఖ్యానించారు.

సొంత పార్టీ నుంచే విమర్శలు వెల్లువెత్తడంతో శశి థరూర్ ఎక్స్ వేదికగా దీటుగా బదులిచ్చారు. దేశ పౌరుల ప్రాణాల రక్షణ, నావికుల భద్రత వంటి జాతీయ ప్రాధాన్యం ఉన్న అంశాన్ని కేవలం రాజకీయ లబ్ధి కోసం వివాదంగా మార్చడం అత్యంత విచారకరమని ఆయన అన్నారు. ముగ్గురు భారతీయులు ప్రాణాలు కోల్పోయిన ఈ అంశంలో రాజకీయం చేయడం కంటే పౌరుల క్షేమం కోసం అందరూ ఏకమవ్వాలని హితవు పలికారు. అంతేకాకుండా, తాను మీడియాలో వచ్చిన కథనాలు, గూగుల్ జెమిని సారాంశాల ఆధారంగానే నిజాలు మాట్లాడానని, తన జీవితంలో ఎప్పుడూ వాస్తవాలను వక్రీకరించలేదని శశిథరూర్ సమర్థించుకున్నారు.



## దంపతులపై కత్తులతో దాడి: మహిళ మృతి

**న్యూఢిల్లీ, జూన్ 21:** బైక్ పార్కింగ్ విషయంలో దంపతులు, పొరుగువారి మధ్య గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో పొరుగున నివసించే వ్యక్తులు ఆ జంటపై కత్తితో దాడి చేశారు. కత్తిపోటు వల్ల మహిళ మరణించగా ఆమె భర్త తీవ్రంగా గాయపడ్డాడు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. భార్యాభర్తలైన ఆరతి, విక్కీ బిందాపూర్ ప్రాంతంలో నివసిస్తున్నారు. శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో రోడ్డుపై బైక్ పార్కింగ్ విషయంలో ఆ దంపతులకు, పొరుగువారితో గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో పొరుగింటి వ్యక్తులు కత్తితో వారిపై దాడి చేసి పొడిచారు. ఆరతి, ఆమె భర్త విక్కీ తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన ఆ దంపతులను దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆరతి మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు.

## సంక్షిప్త వార్తలు

### కాంగ్రెస్ ర్యాలీతో నీట్ రాయలేకపోయిన విద్యార్థినులు..



**బెంగళూరు,జూన్ 21:** నీట్ పేపర్ లీకేజీపై దేశవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తూ, విద్యార్థుల భవిష్యత్ గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో బాధ్యతతో వ్యవహరించలేకపోయింది. కాంగ్రెస్ పార్టీ చేసిన ర్యాలీ వల్ల ట్రాఫిక్‌లో ఇరుక్కుని ముగ్గురు విద్యార్థినులు నీట్ పరీక్ష రాయలేకపోయారు. రెండు నిమిషాలు ఆలస్యం కావడంతో వారిని పరీక్షకు అనుతించలేదు. దీంతో విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఈ ఘటన ఆదివారం కర్ణాటక రాజధాని బెంగళూరులో జరిగింది. బెంగళూరులోని ఆర్సీ గవర్నమెంట్ కాలేజీలో ఆదివారం నీట్ పరీక్ష జరిగింది. ఈ పరీక్ష కోసం ముగ్గురు అభ్యర్థులు వెళ్తుండగా బెంగళూరు నగరంలో ట్రాఫిక్ జామ్ తలెత్తింది.

### వీణా పినరయి విజయన్‌కు ఇడి నోటీసులు

**తిరువనంతపురం, జూన్ 21:** కేరళ మాజీ సీఎం పినరయి విజయన్‌కు ఈడీ షాకిచ్చింది. ఆయన కూతురు టీ వీణాకు మనీ లాండరింగ్ కేసులో సమన్లు జారీ చేసింది. సీఎంఆర్ఎల్ అనే మైనింగ్ కంపెనీతోపాటు ఆమె ఐటీ కంపెనీకి సంబంధించి మనీ లాండరింగ్ జరిగిందనే ఆరోపణలపై ఈడీ నోటీసులు ఇచ్చింది. ఈనెల 29న వీణా తమ ఎదుట వ్యక్తిగతంగా హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది. వీణాకు కేంద్ర దర్యాప్తు సంస్థ ఈడీ నోటీసులు ఇవ్వడం ఇది రెండోసారి. గతంలోనే ఒకసారి నోటీసులు ఇచ్చి విచారణ జరిపింది. ఈనెల 17న ఆమెను



కోచిలోని ఈడీ ఆఫీసులో అధికారులు విచారించారు. దాదాపు తొమ్మిదిగంటలకుపైగా ఆమె ను విచారించారు. ఆమెపై పీఎంఎల్ఏ యాక్ట్ కింద నమోదైన కేసుపై ఈవిచారణ సాగుతోంది.

# ట్రంప్ వట్టి అబద్ధాలకోరు..

**రోమ్, జూన్ 21:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఆయన మిత్రురాలి నుంచే ఊహించని రాజకీయ ఎదురుదెబ్బ తగిలింది. యూరప్‌లో ట్రంప్‌కు అత్యంత సన్నిహితురాలిగా, ఆయన విధానాలకు మద్దతుదారుగా పేరు పొందిన ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనీ, ఇప్పుడు ఆయనపై తీవ్ర స్వరంతో విరుచుకుపడ్డారు. ట్రంప్ ఒక అబద్ధాల కోరని, మిత్రులను కాదని శత్రువులకు వంత పాడతారని ఆమె తీవ్రంగా విమర్శించారు. అంతేగాక నవంబర్ మధ్యంతర ఎన్నికలు సమీపిస్తున్న వేళ, పడిపోతున్న తన పాప్యులారిటీని చూసుకోవాలంటూ ట్రంప్‌కు చురకలు అంటించారు. జీ7 దేశాల నేతల్లో మరెవరూ చేయని సాహసాన్ని మెలోనీ చేయడం ఇప్పుడు అంతర్జాతీయ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇటీవల జరిగిన జీ7 శిఖరాగ్ర సమావేశం ఎంతో ఉత్సాహభరితంగా ముగిసిందని ట్రంప్ ప్రకటించిన కొద్ది గంటల్లోనే ఈ అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఈ సమావేశంలో ఇరాన్‌తో శాంతి ఒప్పందంపై ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై పలువురు నేతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసినా, చివరికి అంతా సర్దుకుపోయారు. కానీ, సమావేశం ముగిసిన వెంటనే మెలోనీ నేరుగా ట్రంప్‌ను లక్ష్యంగా చేసుకోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ పరిణామాల నేపథ్యంలో, మయామిలో జరగాల్సిన యూఎస్‌ఇటలీ బిజినెస్ ఫోరమ్‌ను ఇటలీ విదేశాంగశాఖ రద్దు చేసింది. ఈ ఫోరమ్‌లోనే అమెరికా ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఖిపాక్స్ సిలికాఖీ అనే కీలక ఖనిజాల ఒప్పందంపై ఇటలీ అధికారికంగా సంతకం చేయాల్సి ఉంది. తాజా విభేదాలతో ఈ ఒప్పందం భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. నిజానికి 2025లో ట్రంప్ తిరిగి అధ్యక్ష బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి యూరప్‌లోని చాలా మంది నేతలు ఆయనతో నేరుగా ఘర్షణకు దిగడం నష్టదాయకమని భావిస్తూ వచ్చారు. గతంలో ట్రంప్ మెలోనీ అందాన్ని పొగిడినప్పుడు, దానిపై విమర్శలు వచ్చినా ఆమె మౌనంగానే ఉన్నారు. కానీ ఇప్పుడు ఆమె వైఖరి పూర్తిగా మారింది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్, యూకే ప్రధాని కీర్ స్టార్మర్, జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ వంటి నేతలు ట్రంప్‌తో విభేదించినా, సర్దుకుపోయే ధోరణినే ప్రదర్శించారు. కానీ, మెలోనీ మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరించారు. వచ్చే ఏడాది ఇటలీలో జరగనున్న ఎన్నికలే మెలోనీ వ్యూహం మార్చుకోవడానికి కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు.



### అమెరికా అధ్యక్షుడిపై ఇటలీ ప్రధాని ధ్వజం

## యోగాసనాలలో ఏనుగులు

**కోల్‌కతా, జూన్ 21:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పశ్చిమ బెంగాల్‌లోని జల్దపార నేషనల్ పార్కులో ప్రకృతి ఒడిలో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. పచ్చని అడవి



మధ్య, నదీ తీరాన అటవీ శాఖ సిబ్బంది ఉత్సాహంగా యోగాసనాలు వేశారు. ఈ ప్రదర్శనలో సిబ్బందితో పాటు మావటిల సమక్షంలో ఏనుగులు కూడా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

### రెండుకోట్ల సభ్యత్వ రికార్డు నమోదు చేసిన విజయ్ టివికె..



**చెన్నై,జూన్ 21:** తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కజగం (టీవీకే) పార్టీ సభ్యత్వ నమోదులో రెండు కోట్ల మైలురాయిని అధిగమించింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి, అధికార పగ్గాలు చేపట్టిన కొద్ది వారాల్లోనే ఈ ఘనతను సొంతం చేసుకోవడం పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. ఈ మేరకు పార్టీ వర్గాలు శనివారం అధికారికంగా ప్రకటన విడుదల చేశాయి. మై టీవీకే మొబైల్ యాప్ ద్వారా చేపట్టిన డిజిటల్ ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌కు విశేష స్పందన లభించడంతో సభ్యుల సంఖ్య భారీగా పెరిగినట్లు పార్టీ వెల్లడించింది. ఇటీవల ముగిసిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నిల్లో టీవీకే 108 స్థానాలను కైవసం చేసుకుని అతిపెద్ద పక్షంగా ఆవిర్భవించిన సంగతి తెలిసిందే.

# టిఎంసి రూ.440 కోట్ల బ్యాంకు ఖాతాల స్తంభన

**కోల్‌కత్తా,జూన్ 21:** పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో పెను సంచలనం రేకెత్తిస్తూ అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీకి చెందిన మూడు బ్యాంకు ఖాతాలను అధికారులు స్తంభింపజేశారు. సుమారు రూ.440కోట్ల నిధులున్న ఈ ఖాతాలపై వేటుపడటం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. పార్టీలో కొంతకాలంగా కొనసాగుతున్న అంతర్గత విభేదాల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. తిరుగుబాటు నేత రిత్నబ్రత బెనర్జీ వర్గానికి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు బిధానగర్ సైబర్ క్రైమ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఈ చర్యలు ప్రారంభమయ్యాయి. పార్టీ ఖాతాల్లో జమ అయిన నిధుల మూలాలపై సమగ్ర విచారణ జరపాలని, అందులో కట్‌మనీ, బలవంతపు వసూళ్లు, ప్రజాధనం దుర్వినియోగం వంటి అక్రమాలు ఉన్నాయని వారు ఆరోపించారు. ఈ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న పోలీసులు కోల్‌కతాలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సెంట్రల్ ప్లాజా బ్రాంచ్‌లో ఉన్న పార్టీ ఖాతాల నుంచి నగదు ఉపసంహరణ (డెబిట్ ఆపరేషన్స్) నిలి పివేయాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. ఇటీవలి ఎన్నికల అనంతరం టీఎంసీలో విభేదాలు పొడచూపిన విషయం విదితమే. ఈ క్రమంలోనే పార్టీ మాజీ కోశాధికారి అరూప్ బిస్వాస్ జూన్ 12న బ్యాంకు యాజమాన్యానికి లేఖ రాస్తూ పార్టీలో అంతర్గత వివాదాలు ఉన్నందున లావాదేవీలను నిలిపివేయాలని అభ్యర్థించారు. తిరుగు బాటు ఎమ్మెల్యేల ఫిర్యాదుతో ఈ వ్యవహారంలోకి పోలీసులు ప్రవేశించి కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. ఈ పరిణామాలను టీఎంసీ అధికారిక వర్గాలు తీవ్రంగా ఖండిస్తూ, ఇదంతా రాజకీయ ప్రేరేపితమని ఆరోపిస్తున్నాయి. తమ పార్టీ ఆర్థిక లావాదేవీలన్నీ పారదర్శకంగానే ఉన్నాయని, ఈ వ్యవహారాన్ని చట్టపరంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశాయి. మరోవైపు, అరూప్ బిస్వాస్‌కు పార్టీ ఇప్పటికే షోకాజ్ నోటీసు జారీ చేసింది. పార్టీ నిధులపై పూర్తిస్థాయి దర్యాప్తు జరగాల్సిందేనని తిరుగుబాటు వర్గం పట్టుబడుతోంది.



### ప్రముఖ కవి నారాయణన్ కురుప్ కన్నుమూత

**తిరువనంతపురం, జూన్ 21:** ప్రముఖ మలయాళ కవి, సాహితీ విమర్శకులు, పద్మశ్రీ పురస్కార గ్రహీత పి. నారాయణ కురుప్ (92) కన్నుమూశారు. తిరువనంతపురంలోని పెరూర్కడ లోని తన నివాసంలో ఆయన నిన్న అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల మలయాళ సాహితీ లోకం తీవ్ర దిగ్భ్రాంతిని, విషాదాన్ని వ్యక్తం చేస్తోంది. 1934 సెప్టెంబర్ 5న అప్పటి ట్రావెన్‌కోర్ సంస్థానంలోని హరిపాడులో జన్మించిన నారాయణ కురుప్, కవిగా, విమర్శకుడిగా మలయాళ సాహిత్యంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా సాహితీ సేవ చేసిన ఆయన, సంప్రదాయ మరియు ఆధునిక సాహిత్య ప్రక్రియలపై చెరగని ముద్ర వేశారు.



22-6Pg6exHMNWJQE_22-6Pg6exHMNWJQE.qxd 21/Jun/26 11:51 PM Page 1





## నిత్య యోగా.. నిండు నూరేళ్లు ఆయుష్షు

### ● ఆసనాలు వేసిన మంత్రి డోలా బివి స్వామి, కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ హర్షవర్ధన్, జెసి కల్పనా కుమారి

**ఒంగోలు, జూన్ 21 ప్రభాతవార్త:** సంపూర్ణ ఆరోగ్యానికి అనుదినం యోగా సాధన ఉత్తమ మార్గమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి చెప్పారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఒంగోలుని పోలీసు పరేడ్ గ్రౌండ్లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ, జిల్లా కలెక్టర్ పి.రాజబాబు, ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారిలతో కలిసి ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజయవాడలో పాల్గొన్న కార్యక్రమానికి సమాంతరంగా ఉదయం 6గంటల నుంచి 6.45 గంటల వరకు జరిగిన యోగా సాధన కార్యక్రమంలో వీరు ఉత్సాహంగా ఆసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో 2000 మంది వరకు మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హ్యాపీ, హెల్తీ సమాజం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృసి చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా యోగాంధ్ర కార్యక్రమానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ యోగా సాధనను తమ జీవితంలో భాగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ యోగా సాధనపై ప్రజలకు విస్తృతఅవగాహన కల్పించేలా చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా మూడు లక్షల అరవై మూడు వేల మందికి పైగా ప్రజలు దీని కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు ఆయన తెలిపారు. అంతకుమించి యోగాసనాలు కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నట్లు కలెక్టర్ చెప్పారు. గత 15 రోజులుగా జిల్లా వ్యాప్తంగా 4428 వేదికలలో యోగాభ్యసన కార్యక్రమాలను నిర్వహించామన్నారు. వయసుతో సంబంధం లేకుండా ప్రజలు ఇందులో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ యోగాసనాలను కొనసాగించడం ద్వారా పరిపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చన్నారు. ఎస్పీ మాట్లాడుతూ యోగాను జీవన విదానంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. దీని ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం పొంది సానుకూల దృక్పథంతో జీవించవచ్చు అన్నారు. నూకసాని బాలాజీ మాట్లాడుతూ ఆరోగ్యకర జీవన శైలికి యోగా సాధన ఎంతో ముఖ్యమన్నారు. చిన్ననాటి నుంచే ప్రతి ఒక్కరూ యోగా సాధన అలవాటు చేసుకోవాలని సూచించారు. గత రెండు వారాలుగా యోగాసనాలతో శిక్షణ ఇచ్చిన గురువులను ఈ కార్యక్రమంలో సత్కరించారు. కాగా ఈ నెల 26వ తేదీన అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని నషా ముక్త్ భారత్ ఇతి వృత్తంతో రూపొందించిన పోస్టర్లను ఈ కార్యక్రమంలో ఆవిష్కరించారు. మాదకద్రవ్యాలను స్వీకరించబోమని ప్రజలతో ఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు. ఈ యోగాసనాల కార్యక్రమంలో డీఆర్వో మాధురి, జిల్లా పర్యాటక అధికారి తేళ్ల రవికుమార్, యోగాంధ్ర నోడల్ ఆఫీసర్ భీమ్ నాథ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# 'యోగాంధ్ర'కు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు




వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు అవార్డును సిఎం చంద్రబాబు చేతుల మీదుగా అందుకుంటున్న మంత్రి సత్యకుమార్

**విజయవాడ, జూన్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో ఆదివారం నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమానికి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు లభించింది. విజయవాడ ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ క్రీడా మైదానంలో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌కు సిఎం చంద్రబాబు నాయుడు సర్టిఫికెట్ అందించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మీడియాతో మాట్లాడుతూ కృష్ణానది తీరాన నిర్వహించిన చారిత్రాత్మక యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం కావడంలో అధికార యంత్రాంగం, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగుల పాత్ర అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమం కోసం శ్రమించిన వైద్యారోగశాఖ, ఆయుష్, ఇతర అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో మొత్తం యంత్రాంగం సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిందని మంత్రి పేర్కొన్నారు. ముందస్తు ప్రణాళిక, కట్టుదిట్టమైన ఏర్పాట్లు, శాఖల మధ్య సమర్థవంతమైన సమన్వయం వల్లే కార్యక్రమం ఘన విజయం సాధించిందని పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వహణలో అధికారులు, ఉద్యోగులు చూపిన నిబద్ధత, క్రమశిక్షణ, సేవాభావం ప్రశంసనీయమని అన్నారు. ఇదే సమయంలో జిల్లాలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమాలు విజయవంతం అయ్యాయని చెప్పారు. కోటి ఏడు లక్షల మంది ఏకకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి యోగాసనాలు వేయటం అద్భుత విషయం అన్నారు. 2025లో మాదిరిగానే 2026లోనూ యోగాంధ్ర కార్యక్రమాల నిర్వహణలో ఎపి స్టేట్ స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఇది తనను ఎంతగానో ఆనందాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, ఆయుష్ డైరెక్టర్ గోపాలకృష్ణ, డైరెక్టర్ ఆఫ్ సెకండర్ హెల్త్ చక్రధర్ బాబు పాల్గొన్నారు.



## యోగా ఒక జీవన విధానం

**శ్రీకాళహస్తి, జూన్ 21 ప్రభాతవార్త:** యోగా ఒక వ్యాయామం మాత్రమే కాదని ఇది జీవన విధానమని శుకబ్రహ్మాశ్రమ పీఠాధిపతి విద్యా స్వరూపానందగిరి స్వామి అన్నారు. ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆశ్రమ ప్రాంగణంలో భారీ ఎత్తున మహోత్సవాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాలకు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్‌కుమార్, బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రప్ప, న్యాయవాదులు రాజేశ్వరరావు, గరికపాటి రమేష్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా యోగా సాధకులనుద్దేశించి పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి మాట్లాడుతూ 'యోగ:కర్మసు కౌశలమ్' అనే శ్లోకం భగవద్గీతలో పేర్కొనబడిందన్నారు. యోగం అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని శరీరానికి మనస్సుకు మధ్య సమన్వయాన్ని కల్పించే సంపూర్ణ జీవన విధానం అన్నారు. ప్రతి రోజూ కొద్ది నిముషాల పాటు యోగసాధన చేస్తే ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతాయన్నారు. ఈ రోజుల్లో మారుతున్న జీవనశైలి, ఒత్తిడి, ఆనారోగ్య సమస్యల నుంచి బయటపడేందుకు యోగం ఒక అద్భుతమైన సాధన మార్గం అన్నారు. అందుకే ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవితంలో యోగాన్ని భాగం చేసుకోవాలని స్వామి పిలుపు నిచ్చారు.

# యోగ ఫర్ హెల్దీ ఏజింగ్

### పోలీసు ప్రధాన కార్యాలయంలో యోగాంధ్ర



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో యోగా కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది

**విజయవాడ, జూన్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆదివారం యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖకు సంబంధించిన పలువురు ఉన్నతాధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలీస్ ప్రధాన కార్యాలయ జంక్షన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై ఉదయం 6.30 గంటలకు యోగా సాధన ప్రారంభమైంది. యోగా నిపుణుల పర్యవేక్షణలో గంటపాటు వివిధ యోగాసనాలు, ప్రాణాయామాలు నిర్వహించారు. శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందించుకోవడంతో పాటు విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించేందుకు యోగా ఎంతగానో దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఐజి అడ్మిన్ అమ్మిరెడ్డి, కృష్ణకాంత్‌తో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. యోగా ఆరోగ్యకరమైన జీవనశైలికి పునాది వంటిదని, ప్రతి ఒక్కరూ దానిని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని వారు సూచించారు.

ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని యోగ ఫర్ హెల్తీ ఏజింగ్ (ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా) అనే అంశంతో నిర్వహిస్తున్నారు. వయస్సు పెరిగే కొద్దీ ఆరోగ్య సమస్యలను తగ్గించుకోవడంలో, శారీరకమానసిక సామర్థ్యాలను మెరుగుపరచుకోవడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా అధికారులు వివరించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా పోలీసు కార్యాలయాలు, శిక్షణా కేంద్రాలు, పరేడ్ మైదానాలు, ఇతర పోలీసు సంస్థల్లోనూ యోగా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. వేలాది మంది పోలీసు అధికారులు, సిబ్బంది, హోంగార్డులు పాల్గొని యోగా ప్రాముఖ్యతను చాటారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఉత్తమ సాధనమని అధికారులు పేర్కొన్నారు.

## ఈగల్ సేవలకు సిఎం చంద్రబాబు ప్రశంసలు




**విజయవాడ, జూన్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విజయవాడలోని ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగాంధ్ర' కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్, మంత్రి లోకేష్ పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా బ్రాహ్మకుమారిస్ ఆధ్వర్యంలో వ్యసనముక్త భారత అభియాన్ ప్రచార వాహనం జెండా ఊపి ప్రారంభించారు. తదుపరి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈగిల్ 1972 పోస్టర్లను ఘనంగా ఆవిష్కరించారు. ఈగల్ ఆంధ్రప్రదేశ్ విభాగం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజా భద్రత, అవగాహన కార్యక్రమాల గురించి ఈగల్ ఐజి రవికృష్ణ ముఖ్యమంత్రికి వివరించారు. ఈగల్ సంస్థ చేపడుతున్న ప్రజోపయోగ కార్యక్రమాలు, సేవలను తెలుసుకున్న ముఖ్యమంత్రి, ఐజి రవికృష్ణని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు సేవా కార్యక్రమాలను విస్తరించాలని సూచిస్తూ ఈగల్ బృందాన్ని ప్రోత్సహించారు.

ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా, విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు, పలువురు శాసనసభ్యులు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈగల్ ఎస్పీ బి. స్వరూపా రాణి, ఈగల్ హెడ్‌క్వార్టర్స్ డిఎస్పీ రీ. సింగయ్య, విజయవాడ ఈగల్ ఇన్‌స్పెక్టర్ ఎం. రవీంద్రతో పాటు ఈగల్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.



## శిద్దాకు అమెరికన్ వర్సిటీ డాక్టరేట్

**ఒంగోలు, జూన్ 21 ప్రభాతవార్త:** ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆధ్యాత్మిక బంధువు,మాజీ మంత్రి శిద్దా రాఘవ రావుకి అమెరికాకు చెందిన ప్రఖ్యాత టాప్ లెవెల్ విద్యా సంస్థ మేరీ ల్యాండ్ యూనివర్సిటీ, గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ప్రపంచ వ్యాప్తంగా సమాజానికి ఉత్తమ సేవలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ, వ్యాపార నిర్వహణ, తదితర అంశాలపై విశేష సేవలు అందజేసినందుకు శిద్దా రాఘవ రావు కు ఈ గౌరవ పురస్కారం దక్కింది. విభిన్న రంగాలలో ఆయన చేసిన సేవలను గుర్తించిన మేరీ ల్యాండ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సోఫియా నుబాని, చాన్సలర్ డా జాన్ ఎన్.కలరస్ సంయుక్తంగా రాఘవరావుకి డాక్టరెట్‌ను ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం ఒంగోలు రైస్ మిలర్స్ అసోసియేషన్ హాల్‌లో జరిగిన లయన్స్ క్లబ్ నిర్వహించిన ఒక కార్యక్రమంలో డాక్టరేట్ బిరుదు అందుకున్న శిద్దా రాఘవరావుని అభినందిస్తూ సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ తనకి డాక్టరేట్ ప్రకటించిన యూనివర్సిటీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియచేస్తూ, తన జీవిత ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు, ఆటు పోట్లను ఎదుర్కొన్నానన్నారు. లయన్స్ క్లబ్ ద్వారానే తనకు విశేష గుర్తింపు వచ్చిందన్నారు. మానవ సేవే మాధవ సేవా అని, ప్రతిఫలం ఆశించకుండా నిస్వార్థంగా చేసే సేవలు మనకు గుర్తింపు తెస్తాయన్నారు. లయన్స్ క్లబ్‌లో తన ప్రస్థానంలో తనకు చేదోడుగా వున్న సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ డాక్టరేట్ తనకు సామాజిక బాధ్యతను మరింత పెంచిది అని, అందరి సహకారంతో ఇంకా మరిన్ని సేవలు అందించడానికి తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానన్నారు. డాక్టరెట్ అందుకున్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావును పలువురు ప్రముఖులు అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పి.ఎమ్.జె ఎఫ్.ఎమ్.ఉపేంద్ర,లయన్ అంబటి సుధాకర్ రెడ్డి, చీమకుర్తి లయన్స్ క్లబ్ సభ్యులు డా.జవహర్, లయన్ డి శాంతి, లయన్ హరి ప్రసాద రావు, లయన్ ఆర్.లక్ష్మీనారాయణ, లయన్ డా.వై.గాంధీ, లయన్ పి.విజయ కుమార్ రెడ్డి, లయన్ నామినేని మెహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పాస్ పోర్ట్ వెరిఫికేషన్‌లో ఎపి భేష్

### పోలీసుల పనితీరుకు అత్యున్నత పురస్కారం



**విజయవాడ, జూన్ 21 ప్రభాతవార్త ప్రతినిధి:** పాస్‌పోర్ట్ దరఖాస్తుల పోలీసు ధ్రువీకరణలో దేశవ్యాప్తంగా అత్యుత్తమ పనితీరు కనబర్చినందుకు ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖకు ప్రతిష్ఠాత్మక ఇన్‌స్టిట్యూషనల్ పెర్ఫార్మెన్స్ అవార్డు ఫర్ స్టేట్ పోలీస్ లభించింది. ఈ అవార్డును కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ న్యూఢిల్లీలోని సుష్మా స్వరాజ్ భవన్‌లో నిర్వహించిన పాస్‌పోర్ట్ సేవా దివస్–2026 కార్యక్రమంలో ప్రదానం చేశారు. డిజిపి హరీష్‌కుమార్ గుప్తా తరఫున ఇంటెలిజెన్స్ విభాగం ఎస్పీ రమాదేవి ఈ పురస్కారాన్ని అందుకున్నారు. డిజిపి హరీష్‌కుమార్ గుప్తా నేతృత్వంలో వరుసగా రెండో ఏడాది ఈ గౌరవాన్ని రాష్ట్ర పోలీసు శాఖ దక్కించుకోవడం విశేషం. కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా పాస్ పోర్టు వెరిఫికేషన్‌లో రాష్ట్ర పోలీసు శాఖల పనితీరును సమీక్షించి ఈ అవార్డును ప్రకటించింది.

ఎపి పోలీసు శాఖ 2025–26 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా 6,32,931 పాస్‌పోర్ట్ దరఖాస్తుల పోలీసు వెరిఫికేషన్ సమర్థవంతంగా పూర్తి చేయడం, నిర్దేశిత గడువులో వేగవంతమైన ధ్రువీకరణ సేవలు అందించడం, పౌరులకు పారదర్శకమైన సేవలు కల్పించడం వంటి అంశాల ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించింది.

ఈ సందర్భంగా డిజిపి హరీష్‌కుమార్ గుప్తా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజా సేవలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వ విధానాల ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందన్నారు. పాస్‌పోర్ట్ దరఖాస్తుల పోలీసు ధ్రువీకరణ ప్రక్రియను అత్యంత స్వల్ప కాలంలో, ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తున్నామని డిజిపి వివరించారు. ఆధునిక సాంకేతికత వినియోగం, సమర్థవంతమైన పర్యవేక్షణ, జిల్లా స్థాయి పోలీసు యంత్రాంగం సమన్వయంతో పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేశామని పేర్కొన్నారు. కాగా, గత 2024- 25 ఆర్థిక సంవత్సరంలోనూ పాస్‌పోర్ట్ వెరిఫికేషన్‌లో అత్యుత్తమ పనితీరు కనబర్చినందుకు ఎపి పోలీసు శాఖ అవార్డును అందుకుంది. దీంతో వరుసగా రెండో ఏడాది జాతీయ స్థాయి గుర్తింపు దక్కడం రాష్ట్ర పోలీసు శాఖకు మరో మైలు రాయిగా నిలిచింది. ఈ విజయానికి కృషి చేసిన అదనపు డిజి (ఇంటెలిజెన్స్) మహేష్ చంద్ర లడ్డా, జిల్లా ఎస్పీలు, నగర పోలీసు కమిషనర్లు, స్పెషల్ బ్రాంచ్ అధికారులు, సిబ్బంది సమిష్టి కృషి వల్లే ఈ ఘనత సాధ్యమైందని డిజిపి హరీష్ కుమార్ గుప్తా పేర్కొన్నారు. ప్రజా సేవల్లో ఇదే స్ఫూర్తితో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.

### జాతీయ రహదారిలో ఘోర రోడ్డు ప్రమాదం

## ఇరువురు యువకులు మృతి



**కొరిశపాడు(అద్దంకి), జూన్ 21 ప్రభాతవార్త:** జాతీయ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం జరగగా ఇరువురు యువకులు మరణించిన సంఘటన ఆదివారం నాడు జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడలో ఆలయ దర్శనానికి కందుకూరు పట్టణానికి చెందిన శ్రీరామచక్రి, ఓగూరు గ్రామానికి చెందిన చిట్టాల గోపి బయలుదేరారు. మార్గమధ్యంలో మేదరమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారిపై సాయంత్రం ద్విచక్ర వాహనంపై వెళుతున్న వీరు ముందున్న గుర్తు తెలియని లారీని వెనుక నుండి ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. ఈ ప్రమాదంలో శ్రీరామచక్ర (22) సంవత్సరాలు ఘటనాస్థలిలోనే మరణించారు. తీవ్ర గాయాలైన చిట్టాల గోపి వయసు (26) అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. మేదరమెట్ల ఎస్సై షేక్ మొహమ్మద్ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులకు మెమొంటో అందిస్తున్న ఇఓ

## ఆర్యవైశ్య మహాసభ నేత రాహుకేతు పూజలు

**శ్రీకాళహస్తి, జూన్ 21 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఇల్లూరి లక్ష్మయ్య కుటుంబ సభ్యులతో హాజరై మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలను జరిపించుకున్నారు. వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఇఓ వెంకటేశు పర్యవేక్షణలో ప్రోటోకాల్ ఎఇఓ లోకేష్‌బాబు, ఎపిఆర్ఓ రవిలు వేదపండితులతో స్వాగతం పలికారు. రాహుకేతుదోష నివారణ పూజల అనంతరం వారికి స్వామి అమ్మవార్ల ఆలయాల్లో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాలను ఆలయ ఇఓ వవెంకటేశు, ధర్మకర్తల మండలి సభ్యుడు వాకచర్ల గురప్పశెట్టిలు అందించారు.

# జులై 15 లోగా అన్నదాన, ప్రసాదభవనాలు ప్రారంభించాలి



హైకోర్టు జడ్జికి దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జూన్ 21 ప్రభాతవార్త:** దుర్గమ్మ ఆలయంలో నూతనంగా నిర్మిస్తున్న అన్నదాన, ప్రసాద భవనాలు జులై 15లోగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని దేవదాయ శాఖ కమీషనర్ కె.రామచంద్ర మోహన్ ఆదేశించారు. ఆషాఢ ఉత్సవాల నాటికి భక్తులకు ఈ కొత్త భవనాలు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మీడియాతో మాటాడుతూ భక్తులకు సేవలందించడమే పరమావధిగా భక్తులకు అంతర్జాతీయ స్థాయి మౌలికవసతుల కల్పనపై రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ధృఢ సంకల్పంతో పనిచేస్తోందని అన్నారు. ఆశీర్వచన మండపం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. క్యూకాంప్లెక్ కోసం స్థల సేకరణ వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆయనతో పాటు చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఇఓ వికె శీనా నాయక్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

**భారతీయ సంప్రదాయంలో దేవాలయ సంస్కృతిలో యోగా ఒక భాగం:** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన ఎండోమెంట్ కమీషనర్ మాట్లాడుతూ భారతీయ సంప్రదాయంలో దేవాలయ సంస్కృతిలో యోగా ఒక భాగమన్నారు. దుర్గమ్మ ఆలయంలో 15 రోజులపాటు విజయవంతంగా యోగా శిక్షణ కార్యక్రమం జరిగిందని చైర్మన్ బొర్రా రాధాకృష్ణ అన్నారు. వేలాది మంది భక్తులు, ఆలయాధికారులు, సిబ్బంది పాల్గొన్నారన్నారు. ప్రతి ఒక్కరు నిత్యజీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని ఇఓ వికె శీనా నాయక్ అన్నారు.

కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఆలయ ధర్మకర్తలు, అధికారులు, అర్చకులు, సెక్యూరిటీ, పారిశుద్ధ్య సిబ్బంతో పాటు వేలాదిమంది భక్తులు యోగాసనాలు, ప్రాణాయామం చేశారు. యోగ శిక్షణ గురువు గర్రె రాజేష్‌ను ఈ సందర్భంగా సత్కరించారు.

**నిత్యాన్నదాన పథకానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి తిరుచానూరుకు చెందిన కె శ్రీరామమూర్తి రు.1లక్ష విరాళం ఆదివారం అందించారు. గుడివాడకు చెందిన ఎం.గాయత్రీలోక్షి చైతన్య రు.1,00,116ల విరాళం అందించారు. దాతలకు దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం వారికి దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**ఇఓ క్షేత్రస్థాయి పరిశీలన:** ఆదివారం ఇఓ వికె శీనా నాయక్ ఆలయంలో క్షేత్రస్థాయిలో పర్యటించి క్యూలైన్లు, తదితరాలను పరిశీలించారు. భక్తులతో ముచ్చటించారు. భక్తులు సంతృప్తివ్యక్తం చేశారు.

**దుర్గమ్మ సేవలో హైకోర్టు న్యాయమూర్తి:** దుర్గమ్మని ఆదివారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణరావు సతీసమేతంగా దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

## వెన్నుపోటు గురించి మాట్లాడే అర్హత వైసిపికి లేదు: పృథ్వీరాజ్

**సత్యవేడు, జూన్ 21 ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని ఐదేళ్ళ పాటు విధ్వంసం చేసి,యువత భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టిన వైసిపి నేడు ప్రజల కోసం పోరాటం చేస్తున్నట్లు నటించడం హాస్యాస్పదంగా ఉందని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చిట్టేటి పృథ్వీరాజ్ ఎద్దేవా చేశారు. టిడిపి కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో వైసిపికి ప్రజలు ఇచ్చిన తీర్పును ఇప్పటికీ జీర్ణించుకోలేని జగన్ అండ్ కో అసత్య ప్రచారాలతో రాజకీయ మనుగడ కోసం తంటాలు పడుతున్నారని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు అహంకారం, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆవేదన... ఇదే వైసిపి రాజకీయాల అసలు రూపం అని ఘాటుగా విమర్శించారు. నిరుద్యోగుల గురించి మాట్లాడే ముందు, వైసిపి పాలనలో ఒక్క పరిశ్రమ కూడా ఎందుకురాలేదో సమాధానం చెప్పాలని, వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రాన్ని ఎందుకు వదిలివెళ్లాయో చెప్పాలని నిలదీశారు. ఉద్యోగ ఉపాధి కల్పనలో ఘోరంగా విఫలమైన వైసిపి నేడు యువతకు మద్దతు దారులమని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజల సంక్షేమం పేరుతో రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి అభివృద్ధిని పూర్తిగా పక్కనపెట్టిన వైసిపి పాలన ఫలితంగా ఆంధ్రప్రదేశ్ తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొందన్నారు. ఆ పరిస్థితులను సరిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంటే, ఓటమి బాధతో వైసిపి నేతలు ప్రతి అంశాన్ని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతోంది. కానీ వైసిపి నాయకులు మాత్రం తమ పాలనలో చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు నిరసనల పేరుతో చేస్తున్న డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, యువతకు ఉద్యోగాలు, రైతులకు భరోసా, మహిళలకు సాధికారత కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సంక్షేమం, అభివృద్ధి అనే రెండు చక్రాలతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం పని చేస్తోందని కుండబద్ధలు కొట్టారు. ప్రజలను మోసం చేసిన వారిని ప్రజలు ఇప్పటికే తిరస్కరించారని, మళ్లీ అదే నాటకాలను నమ్మే పరిస్థితి రాష్ట్రంలో లేదని తేల్చి చెప్పారు.

## నరసాపురంలో మహిళ దారుణహత్య

**నరసాపురం, జూన్ 21 ప్రభాతవార్త:** ఎంతో ప్రశాంతంగా ఉంటున్న నరసాపురం పట్టణం ఆదివారం ఉదయం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. దినచర్య మొదలవుతున్న సమయంలో నడిరోడ్డుపై హత్య అందరిని భయాందోళనకు గురిచేసింది. అమ్మాయిని హత్య చేశారు అనే వార్త దావానలంలా వ్యాపించడంతో ఏ కాలేజీ స్టూడెంట్ నో ప్రేమోన్మాది పీక కోసి ఉంటాడని అందరూ ఆందోళనగా టివిలు ఆన్ చేసి న్యూస్‌ని చూశారు. కానీ ఓ వివాహితను బాగా పరిచయం ఉన్న వ్యక్తి తెలివిగా కారులో వెంబడించి అతి దారుణంగా కత్తితో పొడిచి చంపాడని సమాచారం రావడంతో విస్తుపోయారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలంలోని సఖినేటిపల్లి లంక గ్రామానికి చెందిన జాలెం టీనా రోజాను అదే గ్రామానికి చెందిన మార్గాన రమేష్‌బాబు అతి కిరాతకంగా పొడిచి చంపాడు. ఆదివారం ఉదయం 7–8 గంటల మధ్య ఈ దారుణం చోటుచేసుకుంది. నరసాపురం– పాలకొల్లు రోడ్డులోని పెట్రోల్ బంక్ సమీపంలో హంతకుడు ఆమెను దారుణంగా పొడిచాడు. రైలు దిగి సఖినేటిపల్లి గ్రామానికి చెందిన అంగర సురేష్‌బాబు కారులో రోజా బయలు దేరింది. ఆమెతో పరిచయం ఉన్న ఎం.రమేష్ బాబు కూడా కొంత దూరం పోయాక కారు ఎక్కాడు. మార్గ మధ్యలో ఇరువురికి ఘర్షణ జరిగిందని ఈ సందర్భంగా హంతకుడు ఆమెను విచక్షణారహితంగా పొడిచినట్లు పోలీసులు తెలిపారు. అడ్డుకున్న కారు డ్రైవ్ చేస్తున్న సురేష్ బాబును కూడా అతను తీవ్రంగా గాయపరిచాడు. రోజాను హుటాహుటిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లిన ప్రయోజనం లేకపోయింది. ఆసుపత్రికి వచ్చేసరికి ఆమె చనిపోయినట్లు డాక్టర్లు నిర్ధారించారు. రోజా భర్త గల్ఫ్‌లో ఉంటున్నాడు. ఆమెకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. సూళ్లూరుపేటలో ఏఎన్ఎంగా రోజా శిక్షణ పొందుతున్నట్లు తెలిపారు. మార్గాన రమేష్ బాబుకు రోజాకు మధ్యలో ఉన్న తగవలు అందుకు సంబంధించిన పరిచయాలపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. రోజా మృతదేహం వద్ద కుటుంబ సభ్యులు తీవ్రంగా రోధించడం అందరినీ కలచి వేసింది. రోజాను హత్య చేసిన తరువాత హంతకుడు పొలాల్లోంచి పారిపోయినట్లు సమాచారం. హంతకుడిన పట్టుకునేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని డిఎస్పీ ఎం.సుధాకర్ రావు తెలిపారు.

22-6Pg7exHMNWJQE_22-6Pg7exHMNWJQE.qxd 22/Jun/26 12:39 AM Page 1



# నీట్ విద్యార్థుల కోసం ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో ఆగిన ప్రధాని మోడీ

## పరీక్ష సమయం దాటిన తర్వాతే నివాసానికి పయనం



**న్యూఢిల్లీ, జూన్ 21:** ప్రధాని నరేంద్ర మోడీ విద్యార్థుల పట్ల తనకున్న ప్రత్యేక శ్రద్ధను మరోసారి చాటుకున్నారు. నీట్ యూజీ 2026 రీఎగ్జామ్ రాసే విద్యార్థులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో, ఆయన ఢిల్లీ విమానాశ్రయంలోనే దాదాపు గంటసేపు వేచి ఉన్నారు. ఈ సంఘటన ఆయన మానవతా దృక్పథాన్ని తెలియజేస్తోందని పలువురు ప్రశంసిస్తున్నారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా కోల్‌కతాలో జరిగిన ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోడీ, ఆదివారం మధ్యాహ్నం 1:15 గంటలకు ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయన ఢిల్లీ ఎయిర్ పోర్ట్‌కు చేరుకునేసరికి మధ్యాహ్నం 1.15 గంటలైంది. ఆయన వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోవచ్చు. ప్రధాని కాబట్టి, ఎయిర్‌పోర్ట్ నుంచి త్వరగా బయటకు వచ్చి, తన అధికారిక నివాసానికి వెళ్లొచ్చు. ఇందుకోసం ట్రాఫిక్ కూడా క్లియర్ చేస్తారు.

ఆయన ప్రయాణానికి ఎటువంటి ఆంక్షలు ఉండవు. అయినప్పటికీ మోదీ అక్కడే ఉండిపోయారు. అది కూడా 45 నిమిషాలు. 1.15 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు మోదీ ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లోనే ఉన్నారు. 2.00 గంటల తర్వాతే అక్కడి నుంచి బయల్దేరి తన అధికారిక నివాసానికి వెళ్లారు. ప్రధాని అలా 45 నిమిషాలపాటు ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లోనే ఉండిపోవడానికి కారణం నీట్ పరీక్ష. ఆదివారం మధ్యాహ్నం దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష జరిగిన సంగతి తెలిసిందే. ఢిల్లీలో కూడా చాలా సెంటర్లలో ఈ పరీక్ష జరుగుతోంది. అసలే ఇది చాలా ముఖ్యమైన పరీక్ష. పైగా ఒక్క నిమిషం ఆలస్యమైనా లోపలికి అనుమతించరు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రధాని మోదీ ఎయిర్‌పోర్ట్ నుంచి 1.15 గంటలకు బయటకు వస్తే.. తనకోసం ట్రాఫిక్ ఆపడం, సెక్యూరిటీ వంటి వాటి వల్ల ఇతరులకు ఇబ్బంది కలగవచ్చు. అందులో పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు కూడా ఉండొచ్చు. తను వెళ్లడం వల్ల నీట్ అభ్యర్థులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ప్రధాని ఎయిర్‌పోర్ట్‌లోనే ఉండిపోయారు. పరీక్ష ప్రారంభమైన 2.00 గంటల తర్వాత మోదీ ఎయిర్‌పోర్ట్ నుంచి తన నివాసానికి వెళ్లిపోయారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదని మోడీ ఆలోచించి నిర్ణయం తీసుకోవడం మంచి పరిణామంగా పలువురు చెబుతున్నారు.

# డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం

## యువత దృష్టి అభివృద్ధి, సంక్షేమంపై పడాలి..

### దేశ భవితను నిర్ణయించే శక్తి వారిదే

### తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య, 'వార్త' సిఎండి డా.గిరీష్‌కుమార్‌సంఘీ పిలుపు



సమావేశంలో ప్రతిజ్ఞ చేస్తున్న తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య, 'వార్త' సిఎండి డా.గిరీష్‌కుమార్ సంఘీ. చిత్రంలో ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, నరేంద్రకుమార్‌గోయల్, రామ్‌నివాస్ బన్సల్ తదితరులు

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 21, ప్రభాతవార్త:** మానవజాతి మనుగడకు అత్యంత ప్రమాదకరంగా మారిన, యువతను పట్టిపీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై ఉండాలని 'వార్త' జాతీయ తెలుగు దినపత్రిక సిఎండి, రాజ్యసభ మాజీ సభ్యుడు డా. గిరీష్ కుమార్ సంఘీ, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్‌శాండిల్య పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తును నిర్ణయించే కీలకశక్తి నేటి యువతరానిదేనని, మాదక ద్రవ్యాలపై దృష్టిని మళ్లించకుండా దేశభక్తి, జ్ఞానం, అభి వృద్ధి, సంక్షేమంపై శ్రద్ధ చూపించాలని వారు సూచించారు. తెలంగాణ అగర్వాల్ సమాజ్ ఆధ్వర్యంలో ఆదివారం బిర్లా ఆడిటోరియంలో 'డ్రగ్స్‌ఫ్రీ- యంగ్ ఇండియా' లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం, ఈగల్ ఫోర్స్ సహకారంతో 'శపథ్' పేరుతో యువతకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు ముఖ్యఅతిధులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారితోపాటు పాల్గొన ౖ రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ సలహాదారు వి.హనుమంతరావు, ఈగల్స్ ఫోర్స్ డిప్యూటీ డైరెక్టర్ కృష్ణమూర్తిగుప్తా, 'శపథ్' నిర్వహణ కమిటీ అధ్య క్షుడు రామ్‌నివాస్‌బన్సల్ ప్రాజెక్టు డైరెక్టర్ దేవేంద్రశాస్త్రి, శపథ్ పబ్లిక్ రిలేషన్స్ డైరెక్టర్ సునీల్ అగర్వాల్, సలహాదారులు రాజీవ్‌అగర్వాల్, విశాల్ కేడియా, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ అనిల్‌సింగ్, ప్యాట్రన్లు నరేంద్రగోయల్, పిసిసి మైనారిటీ లింగ్విస్టిక్ సెల్ అధ్యక్షుడు రాజేష్‌అగర్వాల్, యువత డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రోజురోజుకు పెరిగిపోతున్న డ్రగ్స్ వినియోగం ఆందోళనకరంగా ఉందని, దీన్ని రూపు మాపేందుకు అన్నివర్గాల ప్రజలు కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 4కోట్ల మంది జనాభాలో గుట్కా, సిగరెట్లు, మద్యం మినహాయించి కేవలం డ్రగ్స్‌కు బానిసలైన వారే 50 లక్షల మంది ఉన్నారని సందీప్ శాండిల్య ఆవేదన వ్యక్తం చేశారు. యాంటీనార్కోటిక్స్ బ్యూరోలో కేవలం వందమంది సిబ్బంది మాత్రమే ఉన్నారని, ఇంతపెద్ద మొత్తంలో ఉన్న వ్యసన పరులను పర్యవేక్షించడం కేవలం పోలీసుల వల్లే సాధ్యం కాదన్నారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా తల్లిదండ్రులు, స్నేహితులు కూడా బాధ్యత తీసుకోవాలన్నారు. వి. హనుమంతరావు మాట్లాడుతూ కేన్సర్ కంటే ప్రమాదకరంగా మారిన డ్రగ్స్ భూతాన్ని తరిమికొట్టడానికి పోలీస్ శాఖ సరిపోదని, యావత్ సమాజం బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.

# నేటితో ముగియనున్న టెట్-2026 పరీక్షలు

## 16 జిల్లాల్లో 61 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్)-2026 పరీక్షలు నేటి(సోమవారం)తో ముగియనున్నాయి. ఈ నెల 16 నుంచి ప్రారంభమైన పరీక్షలు గత నాలుగు రోజులుగా కొనసాగుతున్నాయి. నేటితో టిజి టెట్-2026 పరీక్షలు ముగియనున్నాయి. పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1,53,752 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో పేపర్-1కి 50,113 రాగా, పేపర్-2కి 1,03,639 వచ్చాయి. పరీక్షల నిర్వహణ కోసం 16 జిల్లాల్లో 61 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తున్నారు. పరీక్షలను 5 రోజులపాటు 10 సెషన్‌లలో నిర్వ హించారు. పరీక్షలను రెండు సెషన్‌లలో నిర్వహిస్తున్నారు. ఉదయం సెషన్‌ను 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్‌ను 2 గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 1,53,752 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తు చేసుకున్న వారిలో ఇన్‌సర్వీస్ టీచర్ల నుంచి 28,149 దరఖాస్తులు వచ్చాయి. 5 దరఖాస్తులు ట్రాన్స్‌జెండర్ల నుంచి వచ్చాయి.

# లోక్‌అదాలత్ ద్వారా సైబర్ బాధితులకు రూ.45.21 కోట్లు అందజేత

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా శనివారం నిర్వహించిన మెగా లోక్ అదాలత్‌లో భాగంగా రాష్ట్రంలో సైబర్ నేరాల వల్ల డబ్బులు పోగొట్టుకున్న బాధితులకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో చేయూతనందించింది. మొత్తం మీద రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో 6303 బాధితులకు 45.21 కోట్ల రూపాయలను సైబర్ సెక్యూరిటీ బ్యూరో అందజేసినట్లు ఈ విభాగం డైరక్టర్ శిఖా గోయల్ మీడియాకు తెలిపారు. ఇందులో సైబరాబాద్‌కు సంబంధించి 2232 మంది బాధితులకు 21.91 కోట్ల రూపాయలు, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ప్రధాన కార్యాలయం లో నమోదైన కేసులకు సంబంధించి 77 మంది బాధితులకు 6.83 కోట్ల రూపాయలు, మల్కాజిగిరి కమిషనరేట్‌లో 779 మంది బాధితులకు 4.04 కోట్ల రూపాయలు, హైదరాబాద్ పరిధిలో 755 మంది బాధితులకు 3.22 కోట్ల రూపాయలు, సంగారెడ్డి జిల్లాలో 107 మంది బాధితు లకు 1.69 కోట్ల రూపాయలు అందజేసినట్లు శిఖా గోయల్ తెలిపారు. రాష్ట్రంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటయ్యాక ఇప్పటి వరకు 59, 953 మంది బాధితులకు 445.41 కోట్ల రూపాయలను అందజేసినట్లు ఆమె తెలిపారు. ఇందులో 2023లో 8.36 కోట్ల రూపాయలు, 2024లో 183.9 కోట్ల రూపాయలు, 2025లో 182.9 కోట్ల రూపాయలు, 2026లో ఇప్పటి వరకు 70.07 కోట్ల రూపాయలు అందజేసిన ట్లు శిఖా గోయల్ తెలిపారు.

సైబర్ నేరాల పట్ల అన్నివర్గాల వారు నిరంతరం అప్రమత్తంగా వుండాలని ఆమె కోరారు. అపరిచితులు చేసే ఫో న్‌లకు స్పందించవద్దని, ఓటిపిలను పట్టించుకోవద్దని ఆమె కోరారు. ఒకవేళ బాధితులుగా మారితే వెంటనే 1930కి ఫోన్ చేయాలని ఆమె కో రారు.



# ఎలక్ట్రిక్ బస్సులో మంటలు

## తప్పిన ఘోరప్రమాదం.. 42 మంది సురక్షితం

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా నుంచి హైదరాబాద్ వెళ్తున్న సూపర్‌లగ్జరీ బస్సులో అకస్మాత్‌గా మంటలు, దట్టమైన పొగ వ్యాపించిన ఘటన కరీంనర్ కార్పొరేషన్ అలుగునూర్ కాకతీయ కెనాల్ రాజీవ్ రహదారిపై ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. ప్రయాణికులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్-2 డిపోకు చెందిన సూపర్‌లగ్జరీ ఎలక్ట్రిక్ బస్సు ఉద యం కరీంనగర్ బస్టాండ్ నుంచి హైదరాబాద్‌కు ప్రయాణికులతో బయలు దేరింది. నాలుగు కిలోమీటర్ల మేరకు ప్రయాణం చేసిన తరవాత అలుగునూర్ శివారులోని కాకతీయ కేనాల్ వద్దకు రాగానే బస్సులో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. దట్టమైన పొగ రావడంతో ప్రయాణికులు భయాందోళనకు గుర య్యారు. అప్రమత్తమైన డ్రైవర్ వెంటనే ప్రయాణికులను కిందికి దింపి వేయడంతో ప్రాణాపాయం తప్పింది. మంటలు క్షణాల్లో బస్సు మొత్తం వ్యా పించడంతో డ్రైవర్, కండక్టర్లు ఉన్నతాధికారులకు, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే బస్సు మంటల్లో చిక్కుకొని పూర్తిగా దగ్ధమయింది. బస్సులో ఆకస్మాత్తుగా మంటలు ఎలా వ్యాపించాయో తెలియాల్సి ఉంది.

# ప్రముఖ సినీనిర్మాత, రాజకీయ నేత గొట్టిముక్కల పద్మారావు కన్నుమూత

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), జూన్ 21, ప్రభాతవార్త :** ప్రముఖ సినీ నిర్మాత కూకట్‌పల్లికి చెందిన సీనియర్ నేత గొట్టిముక్కల పద్మారావు అనారోగ్యంతో మృతి చెందారు. కూకట్‌పల్లిలోని వివేకానందనగర్‌లో గల వారి నివాసంలో ఆదివారం తెల్లవారుజామున 5 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు. పెద్ద కూతురు గగనం అనే సినిమాకు దర్శ కత్వం వహించారు. పద్మారావు మృతి పట్ల సినీప్రముఖులతోపాటు రాజకీయ ప్రముఖులు సైతం సంతాపం వ్యక్తం చేశారు. పద్మారావు 1954 నవంబర్ 8న జన్మించారు. పద్మప్రియ ఆర్ట్స్ బ్యానర్‌పై ఆయన పలు తెలుగు సినిమాలు నిర్మించి సత్తాను చాటారు. సినిమాలతోపాటు రాజకీయాలపై మక్కువ పెంచుకున్న పద్మారావు యువకుడిగా ఉన్నప్పుడు 1970లో తెలంగాణ తొలి ఉద్యమంలో పాల్గొని జైలుకు కూడా వెళ్లారు. మలిదశ ఉద్యమంలో కూడా కూకట్‌పల్లిలో తనదైన పాత్రతో కీలకంగా వ్యవహరిం చారు. ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు కూకట్‌పల్లి వెంకటరావునగర్ కాలనీలో గల స్మశాన వాటికలో గొట్టిముక్కల పద్మారావు అంతిమయాత్ర అనంతరం అంత్యక్రియలు జరిగాయి.



గొట్టిముక్కల పద్మారావు (ఫైల్)

# టిజి-20 లీగ్ క్రికెట్‌కు ప్రభుత్వ సహకారం

## డిప్యూటీసిఎం భట్టి విక్రమార్క



ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న టిజి- 20 క్రికెట్ లీగ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క తదితరులు

**హైదరాబాద్ (ఉప్పల్), జూన్ 21, ప్రభాతవార్త :** గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు టీజీ 20 క్రికెట్ లీగ్ మంచి కార్యక్రమమని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ప్రభుత్వం నుంచి దీనికి పూర్తి సహకారం ఉంటుందని ఆయన చెప్పారు. ఆదివారం ఉప్పల్ స్టేడియంలో టీజీ -20 లీగ్ ఆరంభ వేడుకలకు భట్టి విక్రమార్క, ప్రముఖ సినీనటుడు, లీగ్ బ్రాండ్ అంబాసిడర్ విజయ్ దేవరకొండ ముఖ్య అతిధులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ నైపుణ్యం కలిగిన గ్రామీణ యువకులకు ఇదొక మంచి అవకాశమని, ప్రతి ఒక్కరూ క్రీడాస్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు. క్రీడలకు సీఎం రేవంత్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. ప్రపంచస్థాయి స్పోర్ట్స్ వర్సిటీని తీసుకురాబోతున్నామని ఆయన స్పష్టం చేశారు. సినీ నటుడు విజయ్ దేవరకొండ మాట్లాడుతూ టీజీ - 20 లీగ్ భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. గతంలో అంతర్జాతీయ క్రికెట్‌లో హైదరాబాద్ నుంచి తక్కువ మంది ఉండేవాళ్లని, హైదరాబాద్ నుంచి వెళ్లిన వీవీఎస్ లక్ష్మణ్‌ను చూసి గర్వపడేవాళ్లమని పేర్కొన్నారు. నగరంలో ఇలాంటి లీగ్ జరగడం వల్ల ఎంతో మందికి అవకాశాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగ్ మ్యాచ్‌లో పాల్గొనే అన్ని జట్ల కెప్టెన్లు ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సంగీత దర్శకుడు తమన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వివిధ జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

### అట్టహాసంగా టిజి 20 లీగ్ ప్రారంభోత్సవం

హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో టీజీ 20 లీగ్ అట్టహాసంగా ప్రారంభం అయ్యింది. రాత్రి 7.15 గం.కు పాలమూరు,ఖమ్మం జట్ల మధ్య తొలి మ్యాచ్ జరిగింది. ఈనెల 23న పాలమూరు స్ట్రైకర్స్‌తో హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ తొలి మ్యాచ్ ఆడనున్నారు. టీజీ 20 లీగ్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆదివారం సాయంత్రం ఉప్పల్ స్టేడియంలో సంగీత దర్శకుడు తమన్ ప్రత్యేక ప్రదర్శన, లేజర్ షో నిర్వహించారు. టీజీ20 బ్రాండ్ అంబాసిడర్ విజయ్ దేవరకొండ లాంఛనంగా ప్రారంభించారు. మ్యాచ్ కోసం 150మంది పోలీసులతో భద్రత కల్పించారు. అదనంగా 30 ట్రాఫిక్ పోలీసులను కేటాయించారు. ఇవాల్టి నుంచి జులై 12 వరకు టీజీ 20 క్రికెట్ లీగ్ మ్యాచ్‌లు ఉప్పల్‌లో జరగనున్నాయి. టీజీ 20 లీగ్ తొలి సీజన్లో లో ఎనిమిది జట్లు పోటీపడుతున్నాయి. మ్యాచ్ చూసేందుకు రూ.49 టిక్కెట్ ధర నిర్ణయించారు.

### టిజి లీగ్ బరిలో ఎనిమిది జట్లు

టీజీ - టి 20 లీగ్ బరిలో మొత్తం ఎనిమిది జట్లు నిలిచాయి. హైదరాబాద్ చాంపియన్స్, కరీంనగర్ డైమండ్స్, ఖమ్మం ఏసెస్, పాలమూరు స్ట్రైకర్స్, మెదక్ ఫాల్కన్స్, వరంగల్ వారియర్స్. రంగారెడ్డి రైజర్స్, నల్గొండ నైట్స్ టీమ్‌లు తమ అదృష్టాన్ని పరీక్షి ంచుకోనున్నాయి. ఈ టీమ్‌లకు కెప్టెన్‌లుగా అభిరదజ్ రెడ్డి, తన్మయ్ అగర్వాల్, సీవీ మిలింద్, ప్రజయ్ రెడ్డి, రవితేజ, అమన్ రావు, తనయ్ త్యాగరాజన్, రాహుల్ బుద్ధి వ్యవరిస్తారు. ముందుగా బిడ్ ద్వారా ఎనిమిది మంది ఫ్రాంచైజీ లను ఎంపిక చేయగా, ఆ తర్వాత వేలం ద్వారా టీమ్ ఆట గాళ్లను ఎంచుకున్నాయి. ఒక్కో టీమ్‌లో 20 మంది ఆటగాళ్ల చొప్పున మొత్తం 160 మంది ప్లేయర్లకు

# నీట్ యుజి-2026 స్టేట్ కంట్రోల్‌రూమ్‌ను పరిశీలించిన మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఆదివారం నీట్ యుజీ-2026 రీఎగ్జామ్ జరిగింది. ఈ నేపథ్యంలో నీట్ యుజి- 2026 స్టేట్ కంట్రోల్ రూమ్‌ను వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. హైదరాబాదులోని ఇంటర్మీడియట్ డైరెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నీట్ యుజి- 2026 పరీక్ష కేంద్రాలతో అనుసంధానం చేసిన సిసి టీవీ సర్వైలెన్స్ కమాండ్ కంట్రోల్ రూమ్‌ను వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్ చొంగ్తుతో కలిసి పరిశీలించారు. నీట్ పరీక్షను సమర్థవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కార్యాల యంలో ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) సంయుక్త ఆధ్వర్యంలో అధికారులు పరీక్షా కేంద్రాలకు అనుసంధానం చేసిన నీట్ యుజి స్టేట్ కంట్రోల్ రూమ్‌ను మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. నీట్ పరీక్ష కోసం తీసుకున్న ఏర్పాట్లపై స్టేట్ కంట్రోల్ రూమ్ ఇంచార్జి అధికారులు రాష్ట్ర డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ నరేంద్ర కుమార్, కేంద్ర విద్యా శాఖ డైరెక్టర్ రవీందర్, డిఐజీ నాయక్‌తో చర్చించారు. నీట్ రీఎగ్జామ్ ఫెయిర్‌గా పారదర్శకంగా జరగాలని ఆదేశించారు. పరీక్ష విజయవంతంపై అధికారులు తీసుకున్న జాగ్రత్తలపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ... రాష్ట్రంలో 24 జిల్లాలలో 208 పరీక్ష కేంద్రాలలో 73058 మంది విద్యార్థులు నీట్ యుజి- 2026 పరీక్ష కోసం హాజరయ్యారని మంత్రి వెల్లడించారు. నీట్ పరీక్ష కేంద్రాలతో అనుసంధానం చేసిన సీసీటీవీలతో స్టేట్ కంట్రోల్ రూమ్ ద్వారా పరీక్ష కేంద్రాలను నిరంతరం అధికారులు మానిటరింగ్ చేస్తున్నా రన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా చేసిన ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు.

# ఒకే కుటుంబంపై మృత్యువు పంజా

## మాదారం ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

### మరొకరికి తీవ్రగాయాలు

**ములకలపల్లి, జూన్ 21, ప్రభాతవార్త :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండల పరిధిలోని మాదారం గ్రామ శివారు అడవి ప్రాంతంలో ఆదివారం మధ్యాహ్నం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కారు అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, మరో మహిళ తీవ్రంగా గాయపడింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాచలం పట్టణంలోని వెంకటేశ్వర కాలనీకి చెందిన దూడల సాయి ప్రకాష్ తన కుటుంబ సభ్యులతో కలిసి ములకలపల్లిలోని బంధువుల ఇంటికి వచ్చారు. బంధువులను కలుసుకున్న అనంతరం తిరిగి భద్రాచలం వెళ్తుండగా ఈ విషాద ఘటన జరిగింది. మాదారం అడవి ప్రాంతంలో కారు అతివేగంగా వెళ్తూ అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న పెద్ద చెట్టును బలంగా ఢీకొట్టింది. ప్రమాదం తీవ్రతకు కారు నడుపుతున్న దూడల సాయి ప్రకాష్(26), ఆయన భార్య దూడల సంధ్య,(24) కుమారుడు దూడల మోక్షి త్ (2) తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో సాయి ప్రకాష్ తల్లి దూడల జ్యోతి తీవ్రంగా గాయపడగా, స్థానికులు వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

# జనసేనపై ఏదైనా మాట్లాడేటప్పుడు ఆలోచించి స్పందించాలి

## జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలకు పార్టీ తెలంగాణ ఇన్‌ఛార్జి శంకర్‌గౌడ్

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** తమ పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ గురించి మాట్లాడేటప్పుడు ఆలోచించి మాట్లాడాలని మాజీ మంత్రి జగదీష్ రెడ్డికి తెలంగాణ జనసేన ఇన్‌చార్జ్ నేమూరి శంకర్ గౌడ్ సూచించారు. ఇటువంటి మాటలు మాట్లాడితే తాము ఊరుకునేది లేదని ఖబడ్దార్ అని హెచ్చరించారు. తమది జాతీయ పార్టీ అని ఇద్దరు లోక్‌సభ సభ్యులు, ఒక రాజ్యసభ సభ్యుడితోపాటు 21 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలు ఉన్నారని తెలిపారు. ఐటెం సాంగ్ అనే మాటలు మాట్లాడేటపుడు ఆలోచించుకొని మాట్లాడాలన్నారు. మీరు మాజీమంత్రి అని రాబోయే ఎన్నికల్లో సైతం మీరు గెలిచే పరిస్థితి లేదన్నారు. తెలంగాణలోని యువత, రైతులు తమ పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. తమ పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను చూసి మీరు భయపడుతున్నారు కాబట్టే ఆయన గురించి మాట్లాడుతున్నారని అన్నారు.

# సింగరేణిలో పకడ్బందీగా బొగ్గు రవాణా

## ప్రతి టన్ను బొగ్గుపై పటిష్ట పర్యవేక్షణ.. సంస్థ సిఎండి బుద్ధప్రకాష్

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త :** సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి, నిల్వలు, రవాణా, విక్రయాలకు సంబంధించిన అన్ని ప్రక్రియలు అత్యంత పారదర్శకంగా, ఆధునిక సాంకేతిక వ్యవస్థల పర్యవేక్షణలో జరుగుతున్నాయని సంస్థ సిఎండి డాక్టర్ బుద్ధ ప్రకాష్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటనలో సింగరేణిలో అమలులో ఉన్న బొగ్గు రవాణా, భద్రతా వ్యవస్థలు, సాంకేతిక పర్యవేక్షణ విధానాలు పగడ్బందీగా జరుగుతున్నాయనానరు. గనుల్లో బొగ్గు ఉత్పత్తి అయిన క్షణం నుంచి వినియోగదారుడి వద్దకు చేరే వరకు ప్రతి దశ డిజిటల్‌గా నమోదవుతోందని చెప్పారు. బొగ్గులో సుమారు 85 శాతం రైల్వే మార్గం ద్వారా, మిగిలిన 15 శాతం రోడ్డు మార్గం ద్వారా సరఫరా చేస్తున్నట్లు వివరించారు. బొగ్గు కేటాయింపులు సిస్టమ్స్, అప్లికేషన్స్, ప్రొడక్ట్స్ ఇన్ డేటా ప్రాసెసింగ్ (ఎస్ఏపి) ఆధారిత సమగ్ర వ్యవస్థ ద్వారా జరుగుతున్నాయని తేల్చిచెప్పారు. వినియోగదారుడు, గని, పరిమాణం, సరఫరా తేదీ తదితర వివరాలు ముందుగానే డిజిటల్‌గా నమోదవుతాయన్నారు. ప్రతి టన్ను బొగ్గుకు సంబంధించిన సమాచారం కోల్ నెట్, ఎస్ఏపి, ఇతర ఆన్‌లైన్ వ్యవస్థల ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉంటుందని వెల్లడించారు. రోడ్డు మార్గంలో బొగ్గు రవాణా చేసే ప్రతి వాహనం ఎలక్ట్రానిక్ వెయిబ్రిడ్జ్‌ల వద్ద తూకం వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ ఆధారిత బూమ్ బ్యారియర్లు, జీపీఎస్, జీపీఆర్ఎస్ ట్రాకింగ్, జియోఫెన్సింగ్ వ్యవస్థల ద్వారా వాహనాల కదలికలపై రియల్ టైమ్ లో పర్యవేక్షణ కొనసాగుతోందని స్పష్టం చేశారు. రైల్వే మార్గంలో కూడా ప్రతి వ్యాగన్ లోడింగ్, డిస్పాచ్ వివరాలు డిజిటల్‌గా నమోదవుతున్నాయని సింగరేణి ప్లానింగ్ విభాగం ఉన్నతాధికారులు పేర్కొన్నారు. గనులు, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లులు, వెయిబ్రిడ్జ్‌లు, రైల్వే సైడింగ్‌లు, స్టాక్ యార్డులు, ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్ల వద్ద సీసీ కెమెరాలు, రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ (ఆర్ఎఫ్ఐడీ) వ్యవస్థలు, చెక్‌పోస్టులు, ఫ్లయింగ్ స్క్వాడ్లు, భద్రతా సిబ్బంది 24 గంటలూ పర్యవేక్షణ నిర్వహిస్తున్నట్లు బొగ్గు రవాణా విభాగం ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. అలాగే ఆకస్మిక తనిఖీలు, ప్రత్యేక గస్తీలు నిరంతరం కొనసాగుతున్నాయన్నారు. ఇంత పకడ్బందీగా ఆర్ఎఫ్ఐడీ, జిపిఎస్, సిసిటివి, కోల్ నెట్, ఎలక్ట్రానిక్ వెయిబ్రిడ్జ్‌లు, సింగరేణి సెక్యూరిటీ, ఫ్లయింగ్ స్క్వాడ్లు, హోలోగ్రామ్ చలానాలు, టాస్క్‌ఫోర్స్ పర్యవేక్షణ వంటి బహుళస్థాయి భద్రతా వ్యవస్థల మధ్య జరుగుతున్న ఉత్పత్తి, రవాణా ప్రక్రియలో బొగ్గు చోరీకి గురికావడం, కనిపించకపోవడం వంటి ప్రచారం అవాస్తవమని సింగరేణి యాజమాన్యం పేర్కొంది.

# మామిడి రైతులకు ఇ రేడియేషన్ కేంద్రం

## రూ.24 కోట్ల వ్యయంతో ఏర్పాటు

### టెంక పురుగు సమస్యకు కేంద్ర, ఉద్యాన శాఖ చెక్

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మామిడి సాగు చేసే రైతులకు ఎదురైన ప్రధాన సమస్యల్లో ఒకటైన టెంక పురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. రాష్ట్ర ఉద్యానశాఖ, కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా మల్కాజ్‌గిరి జిల్లా శామీర్‌పేటలో అత్యాధునిక ఇరేడియేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రాజెక్టుకు సుమారు రూ.24 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఈ కేంద్రం పని ప్రారంభమైతే మామిడి పండ్ల ఎగుమతులు మరింత సులభమవడంతో పాటు, రైతుల ఆదాయం కూడా పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. కాగా మామిడి సాగు రైతులు ప్రతి సీజన్‌లో ఎదుర్కొంటున్న టెంక పురుగు సమస్య వల్ల పండ్ల నాణ్యత దెబ్బతిని, ఎగుమతి మార్కెట్లలో తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారు. తెలంగాణలో సగటున సంవత్సరానికి 3 లక్షల టన్నుల మామిడి ఉత్పత్తి అవుతుంది. అయితే దాదాపు 20 శాతం పండ్లు ఈ పురుగు బారిన పడుతున్నాయి. దీంతో రైతులు ఆశించిన ధరలు రాకపోగా, పండ్లు కుళ్లిపోయి పెద్ద మొత్తంలో నష్టపోతున్నారు. ఈ సమస్య జపాన్ వంటి దేశాలకు ఎగుమతులను కూడా ప్రభావితం చేసింది.



# జెఇఇ తెలంగాణ టాపర్ వివన్ ఎస్.మహేశ్వరిని సత్కరించిన కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 21:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం జెఇఇ టాపర్ వివన్ ఎస్. మహేశ్వరిని సత్కరించారు. వివన్ జెఇఇ మెయిన్ పరీక్షలో 100 పర్సంటైల్ సాధించడంతోపాటు, జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్షలో ఆల్ ఇండియా 61వ ర్యాంకు (ఏఐఆర్ 61) సొంతం చేసుకున్నాడు. జెఇఇ పరీక్షల్లో తెలంగాణ స్టేట్ టాపర్‌గా నిలిచి అసాధారణ విజయం సాధించిన వివన్‌ను కేటీఆర్ ప్రత్యేకంగా అభినందించి, ఘనంగా సత్కరించారు. వివన్ మాట్లాడుతూ, 'విజయం అంటే కేవలం ఫలితాలు మాత్రమే కాదని, క్రమశిక్షణ, నిలకడ, పరిమితులకు మించి ఆలోచించడం అని కెటిఆర్ సార్ మాటలు నాకు గుర్తుచేశాయి' అని అన్నారు.

22-06pg10_22-06pg10.qxd 22/Jun/26 12:07 AM Page 1






# విధ్వంసంతో జవాబిచ్చిన వైభవ్

## ట్రై సిరీస్ యువ భారత్ కైవసం

**దంబుల్లా, జూన్ 21:** ఏ జట్ల ముక్కోణపు వన్డే టోర్నీలో భారత్ యువ జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్లో శ్రీలంక-ఎ జట్టును చిత్తు చేసింది. తిలక్ వర్మ నేతృత్వంలోని యువ భారత్ ఏకంగా 66 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించి ట్రోఫీ అందుకుంది.

378 పరుగుల భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక-ఏ బ్యాటింగ్‌లో విఫలమైంది. ఆరంభంలోనే యష్ ఠాకూర్.. లంకేయుల టాప్ ఆర్డర్‌ను దెబ్బతీశాడు. ఓపెనర్లు నిరోషన్(25), అవిష్క ఫెర్నాండో(3), నువిందు ఫెర్నాండో(21)ను అవుట్ చేయడంతో శ్రీలంక-ఏ 75 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఈ తరుణంలో సమరవిక్రమ (44 బంతుల్లో 52), సహన్ అరచ్చిగే(39),వనుజ సహన్(69 బంతుల్లో 62), విజయకాంత్(39) నిలకడగా రాణించడంతో శ్రీలంక-ఏ స్కోరు 300 పరుగులు దాటింది.రన్ రేట్ ఒత్తిడి పెరగడంతో శ్రీలంక వరుస క్రమంలో వికెట్లు కోల్పోయింది. చివరకు 47.1 ఓవర్లలో 311 పరుగులకు ఆలౌటైంది. స్పిన్నర్ విప్రజ్ నిగమ్ కూడా 3 వికెట్లతో చెలరేగి శ్రీలంక జట్టు పతనాన్ని శాసించాడు. యువ భారత్ బౌలర్లలో యష్ ఠాకూర్, విప్రజ్ నిగమ్ చెరో మూడు వికెట్లు, అనుకుల్ రాయ్ 2 వికెట్లు పడగొట్టారు.

అంతకుముందు టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత్-ఏ జట్టుకు 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ(29 బంతుల్లో 94; 10 ఫోర్లు, 8 సిక్స్‌లు) కళ్ళు చెదిరే స్టార్టింగ్ ఇచ్చాడు. లంక బౌలింగ్‌ను చీల్చి చెండాడుతూ ప్రియాన్ష్ ఆర్య(39)తో కలిసి తొలి వికెట్‌కు 9 ఓవర్లలోనే 132 పరుగులు అందించి పటిష్ట పునాది వేశాడు. అయితే నాలుగు పరుగుల తేడాతో వైభవ్, ప్రియాన్ష్ ఆర్య అవుటవడంతో కాస్త తడబడింది.

**తిలక్ కెప్టెన్ ఇన్నింగ్స్..ఆఖర్లో అనుకుల్ మెరుపులు**

ఈ దశలో రుతురాజ్ గైక్వాడ్(51 బంతుల్లో 40), కెప్టెన్ తిలక్ వర్మ(90 బంతుల్లో 67) ఇన్నింగ్స్‌ను నిలబెట్టే బాధ్యత తీసుకున్నారు. మరో వికెట్ కోల్పోకుండా భారత్ స్కోరును 200 మార్కు దాటించాడు. రుతురాజ్ అవుటైనా కుమార్ కుషాగ్ర(36)తో కలిసి తిలక్ వర్మ నాలుగో వికెట్‌కు 63 రన్స్ జోడించారు. అర్ధసెంచరీ చేసిన తిలక్, కుషాగ్ర వెంటవెంటనే అవుటైనా స్లాగ్ ఓవర్లలో బ్యాటింగ్‌కు వచ్చిన అనుకుల్ రాయ్ కేవలం 15 బంతుల్లోనే 39 రన్స్‌తో మెరుపులు మెరిపించడంతో భారత్ భారీ స్కోరు సాధించింది. నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 377 పరుగుల భారీ స్కోరు చేసింది.

*వైభవ్ సునామీ ఎలా ఉంటుందో.. ఎలా గాయ్ గత్తర్ చేస్తుందో ప్రతి టోర్నీల్లోనూ కనబడుతూనే ఉంది. ఐపీఎల్‌లోనూ మహామహా అనుకున్న బౌలర్లను నిలబెట్టి సిక్స్‌ల వర్షం కురిపించాడు. అయినా ఇంకా అతన్ని పిల్లా బచ్చాగాడిగానే తలపోశారు లంకేయులు.తెలియక అపుడు కవ్వించి ఇపుడు దెబ్బతిన్నారు. వైభవ్ కూడా తనకు కోపమొస్తే ఆ విధ్వంసం ఎంతలా ఉంటుందో లంక ఆటగాళ్లకు బ్యాట్‌తో రుచి చూపించాడు. పూనకం వచ్చినట్లు వైభవ్ వచ్చిన బంతిని వచ్చినట్లే బాదేస్తుంటే లంక బౌలర్లు చేష్టలుడిగిపోయారు. తొలి బంతితో మొదలైన విధ్వంసం 28వ బంతి వరకూ కొనసాగింది.ఆడుతోంది వన్డేనా టీ20 అన్న భ్రమలో లంకేయులను ముంచితేల్చాడు.*

**దంబుల్లా, జూన్ 21:** భారత్-ఎకు తొలిసారి ఎంపికై ఆడుతున్న వైభవ్.. ఈ ముక్కోణపు ఏ సిరీస్‌లో పెద్దగా ఆడిందేమీ లేదు.లీగ్ స్టేజ్‌లో శ్రీలంకపై 14, 21 పరుగులు.. ఆఫ్ఘానిస్తాన్‌పై 44, 38 పరుగులు... ఇక సూపర్ ఓవర్‌లో వైభవ్ వైఫల్యం చూశాక.... అతన్ని లంకేయులు గెలిచారు. దీంతో వైభవ్ కూడా వారిపైకి దూసుకెళ్లడం.. ఇది అనవసర రాద్ధాంతానికి దారితీసింది. తనపై వచ్చిన విమర్శలకు, అనవసరంగా గెలికిన లంక ఆటగాళ్లకు ఒక్క ఇన్నింగ్స్‌తో వైభవ్ దిమ్మతిరిగిపోయే సమాధానమిచ్చాడు. ఎందుకురా అనవసరంగా పెట్టుకున్నాం వీడితో అనేంతలా వైభవ్ రెచ్చిపోయాడు.క్రీజులోకి వచ్చింది మొదలు బాదడమే పనిగా పెట్టుకున్న వైభవ్... తాను ఎదుర్కొన్న తొలి బంతినే బౌండరీగా మలిచాడు. 28 బంతుల వరకు విధ్వంసాన్ని కొనసాగించాడు.

**4,4,4,6,6,0,6,4,4,6,6**

ఈ 11 బంతుల్లో వచ్చిన పరుగులు చూస్తే వైభవ్ విధ్వంసం ఎంతలా కొనసాగిందో ఊహించుకోవచ్చు. తాను ఎదుర్కొన్న 11 బంతుల్లో ఒకే ఒక డాట్ బాల్. మిగతా అన్ని బంతులు ఫోర్లు, సిక్సర్లే. 5 ఫోర్లు, మరో అయిదు సిక్స్‌లతో లిస్ట్-ఏ క్రికెట్‌లో ఫాస్టెస్ట్ ఫిఫ్టీ రికార్డును తన పేరిట లిఖించాడు. వైభవ్ ఆ తర్వాత సెంచరీ వైపు పరిగెత్తాడు. చూస్తుండగానే 90ల్లోకి వచ్చిన వైభవ్ 29 బంతుల్లో 10 ఫోర్లు, 8 సిక్సర్ల సాయంతో 94 పరుగులు చేసి ఔటయ్యాడు. వైభవ్ కాస్త కొంచెం ఓపిక వహించి ఉండుంటే లిస్ట్-ఏ క్రికెట్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డు కూడా ఖాతాలో చేరేది. అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో ఏబీ డివిలియర్స్ 16 బంతుల్లో ఫాస్టెస్ట్ ఫిఫ్టీ, 31 బంతుల్లో ఫాస్టెస్ట్ సెంచరీ సాధించాడు. ఆ విధంగా చూస్తే ఏబీ ఫాస్టెస్ట్ ఫిఫ్టీ గాల్లో కలిసింది.

వైభవ్ దెబ్బకు లంక పేసర్ షిరాజ్, సముదిత జడుసుకున్నారు. షిరాజ్ ఓవర్లో 4, 6, 6, 6, 4తో 26 రన్స్... సముదిత ఓవర్లో 4, 1, 4, 6, 6, 4తో 25 రన్స్ సాధించాడు. వైభవ్ విధ్వంసంతో భారత్ స్కోరు మూడో ఓవర్లోనే 50 మార్కు, ఆరో ఓవర్లో వంద మార్కు దాటింది. వైభవ్ అవుటయ్యేటప్పటికి భారత్ స్కోరు 8.5 ఓవర్లలో 132 రన్స్. వన్డేను సైతం టీ20లా వైభవ్ దుమ్మురేపుతుంటే మరో ఎండ్‌లో ప్రియాన్ష్ ఆర్యా ప్రేక్షకుడిగా చూస్తుండిపోయాడు. మొత్తం మీద తృటిలో ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డు మిస్‌చేసుకున్న వైభవ్ తనను అనవసరంగా గెలికి తప్పు చేసిన లంక ఆటగాళ్లకు బ్యాటింగ్ పవర్ రుచి చూపించడంతో పాటు ప్రతీకారం తీర్చుకున్నాడు. మెన్ ఇన్ బ్లూ సీనియర్ టీమ్ ఎంట్రీకి తనకున్న అర్హతేమిటో చాటిచెప్పాడు.

# భారత్ గెలుపును లాక్కెళ్లిన కాప్




**మాంచెస్టర్, జూన్ 21:** మహిళా టీ20 ప్రపంచ కప్‌లో భారత్‌కు తొలి ఓటమి ఎదురైంది. టీమిండియా గెలుపు ఆశలకు మరిజాన్నే కాప్(45 బంతుల్లో 81; 7 ఫోర్లు, 4సిక్స్‌లు) గండి కొట్టింది. ఒంటరిపోరాటంతో సౌతాఫ్రికాకు మరో అయిదు బంతులుండగానే 6వికెట్ల విజయాన్ని అందించింది. భారత్ విమెన్స్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 158 రన్స్ చేయగా, సౌతాఫ్రికా 19.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి గెలుపందుకుంది.

తొలి రెండు మ్యాచ్‌ల్లో పాకిస్థాన్, న్యూజిలాండ్‌లపై నెగ్గిన భారత్ విమెన్ టీమ్... ఈ మ్యాచ్‌లోనూ బ్యాటింగ్‌లో రాణించింది. స్మృతి మంధాన(17), షఫాలీ వర్మ(31) తొలి వికెట్‌కు 30 పరుగులు అందించారు. ఆతర్వాత తడబడింది. 83 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌సింగ్ 24 రన్స్,దీప్తి శర్మ 29 రన్స్,రిచా ఘోష్ 15 రన్స్‌తో రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 158 రన్స్ చేయగలిగింది.

159 రన్స్ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికా 25 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి తడబడింది. కడప బిడ్డ శ్రీచరణి ఖాతాలో ఈ రెండు వికెట్లు చేరాయి. అయితే తాజ్‌మిన్ బ్రిట్స్(40), మరిజాన్నే(81) నిలకడగా ఆడుతూ మూడో వికెట్‌కు 97 పరుగులు సాధించి పటిష్ట పరిచారు. చివర్లో ఓ రెండు వికెట్లు వేగంగా కోల్పయినా మరో ఎండ్‌లో మరిజాన్నే బౌండరీ, సిక్స్‌తో మ్యాచ్ ముగించింది. భారత విమెన్ బౌలర్లలో శ్రీచరణి మూడు వికెట్లు తీసింది.



# ట్రోఫీతో మెరిసిన ఉమెన్ హాకీ

**ఆక్లాండ్, జూన్ 21:** ఎఫ్ఐహెచ్ హాకీ విమెన్స్ నేషన్స్ కప్‌లో అజేయ జైత్రయాత్ర కొనసాగించిన భారత అమ్మాయిలు ట్రోఫీతో మెరిశారు. ఫైనల్లో అతిథ్య న్యూజిలాండ్ జట్టును 2-0 గోల్స్ తేడాతో చిత్తుచేసింది. ట్రోఫీ అందుకోవడంతో పాటు ఈ అద్భుత విజయంతో వచ్చే సీజన్ ఎఫ్ఐహెచ్ హాకీ విమెన్స్ ప్రో లీగ్‌కు అర్హత సాధించింది. గ్రూప్ స్టేజ్‌లో అమెరికాపై 3-2తో, జపాన్‌పై 2-1తో, ఉరుగ్వేపై 3-2తో ఓడించిన భారత్ విమెన్స్.. సెమీఫైనల్లో చిలీపై 6-0 గోల్స్‌తో చిత్తు చేసింది. ఫైనల్లో న్యూజిలాండ్‌ను ఓడించి, రెండోసారి ఈ ప్రతిష్టాత్మక నేషన్స్ కప్‌ను అందుకుంది. ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అజేయంగా నిలిచిన హాకీ మహిళల జట్టును ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసించారు.

**ఆరంభం నుంచే ఆధిక్యం**

ఫైనల్ మ్యాచ్ ప్రారంభమైన కొద్ది నిమిషాలకే భారత్ మ్యాచ్‌పై పట్టు సాధించింది. ఆట 4వ నిమిషంలోనే నవ్‌నీత్ కౌర్ అద్భుతమైన ఫీల్డ్ గోల్ తో భారత్‌కు 1-0 ఆధిక్యాన్ని అందించింది. ఆ తర్వాత 15వ నిమిషంలో సునేలితా టొప్పో మరో గోల్ చేయడంతో భారత్ ఆధిక్యం 2-0కు చేరుకుంది.సొంత ప్రేక్షకుల మధ్య ఆడిన న్యూజిలాండ్ జట్టు పుంజుకోవడానికి ప్రయత్నించినప్పటికీ, ఇండియన్ డిఫెండర్లు ప్రత్యర్థికి గోల్ చేసేందుకు అవకాశమివ్వలేదు.న్యూజిలాండ్ గోల్స్ అవకాశాలకు భారత గోల్‌కీపర్ అడ్డుగా నిలిచింది.

**ఆ ఇద్దరికి అవార్డులు**

ఫైనల్లో ఆల్‌రౌండ్ పర్ఫామెన్స్‌తో అదరగొట్టిన భారత ప్లేయర్ లాల్‌రెమ్‌సియామి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గెలుచుకుంది. మరోవైపు, 6 గోల్స్‌తో భారత స్టార్ స్ట్రైకర్ దీపిక...అమెరికా ఫార్వర్డ్ యాష్లే సెస్సాతో కలిసి టోర్నీ జాయింట్ హైయెస్ట్ స్కోరర్‌గా నిలిచింది.

# ఇంగ్లండ్‌తో సిరీస్‌కు కోహ్లీ ఇన్, యశస్వీ ఔట్

**ముంబై, జూన్ 21:** ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌కు 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. అఫ్గాన్‌తో వన్డేలకు గాయం కారణంగా దూరమైన స్టార్ విరాట్ కోహ్లీ తిరిగి జట్టులోకి వచ్చాడు. అతడితో పాటు ఏస్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా కూడా పునరాగమనం చేశాడు. విరాట్ కోహ్లీని ఎంపిక చేసినప్పటికీ సిరీస్ ఆరంభానికి ముందు తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకోవాల్సి ఉంటుంది. ఇక అఫ్గాన్‌తో ఆఖరి వన్డేలో సెంచరీతో సత్తాచాటిన యువ ఓపెనర్ యశస్వి జైశ్వాల్‌కు మాత్రం చోటు దక్కలేదు. తన చివరి మూడు వన్డేలలో రెండు శతకాలు సాధించినప్పటికీ జైస్వాల్‌ను సెలక్టర్లు పక్కన పెట్టారు. మూడు వన్డేల సిరీస్ జూలై 14 నుంచి ప్రారంభం కానుంది. తొలి వన్డే 14న ఎడ్జ్‌బాస్టన్‌లో, ఎండో వన్డే 16న కార్డిఫ్‌లో, మూడో వన్డే 19న లార్డ్స్‌లో జరగనుంది.

**భారత జట్టు:** శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), కేఎల్ రాహుల్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, గుర్నూర్ బ్రార్



**తెలంగాణ టి20 లీగ్ అట్టహాసంగా ప్రారంభమైంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మహ్మద్ సిరాజ్, బ్రాండ్ అంబాసిడర్ విజయ్ దేవరకొండ హాజరయ్యారు. మ్యూజిక్ దర్శకుడు తమన్ ప్రత్యేక ప్రదర్శన టోర్నీ ఆరంభ వేడుకల్లో హైలైట్‌గా నిలిచింది. 8 జట్లు, 21 రోజుల పాటు 32 మ్యాచ్‌లు ఆడనున్నాయి. తొలి మ్యాచ్‌లో పాలమూరు స్ట్రయికర్స్‌పై అన్విత ఖమ్మం ఏసెస్ గెలుపొందింది.**

# టాప్ తొమ్మిది కంపెనీల మార్కెట్ క్యాప్




# రూ.2.15 లక్షల కోట్లు పెరుగుదల

**న్యూఢిల్లీ, జూన్ 21:** ప్రపంచ మార్కెట్లలో రిస్క్ సెంటిమెంట్ మెరుగుపడటంతో గత వారం దేశంలోని టాప్10 అత్యంత విలువైన కంపెనీలలో తొమ్మిది సంస్థల సంయుక్త మార్కెట్ విలువ రూ.2.15 లక్షల కోట్లకు పైగా పెరిగింది. ఇందులో భారతి ఎయిర్‌టెల్ అత్యధిక లాభం పొందిన సంస్థగా నిలిచింది.భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గడం, ముడి చమురు ధరలు క్షీణించడం, అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల వాతావరణం నెలకొనడం వల్ల భారత ఈక్విటీ మార్కెట్లు కోలుకున్నాయని మార్కెట్ నిపుణులుఅంచనావేసారు.ఆన్‌లైన్ ట్రేడింగ్, వెల్త్ టెక్ సంస్థ ఎన్‌రిచ్ మనీ సీఈఓ పొన్‌ముడి ఆర్ మాట్లాడుతూ, చర్చలు ఇంకా కొనసాగుతున్నప్పటికీ భౌగోళిక రాజకీయ అనిశ్చితి తగ్గడం మార్కెట్ సెంటిమెంట్‌ను గణనీయంగా మెరుగుపరిచిందని పేర్కొన్నారు.

టాప్10 కంపెనీల్లో భారతి ఎయిర్‌టెల్ మార్కెట్ విలువ అత్యధికంగా రూ.52,432.67 కోట్లు పెరిగి రూ.11.63 లక్షల కోట్లకు చేరుకుంది.ఎల్ఐసీ మార్కెట్ విలువ రూ.51,675.23 కోట్లు పెరిగి రూ.5.57 లక్షల కోట్లకు చేరుకుంది.బజాజ్ ఫైనాన్స్ విలువ రూ.26,553.71కోట్లు పెరిగి రూ.5.99 లక్షల కోట్లకు చేరుకోగా, రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ విలువ రూ.22,464.02 కోట్లు పెరిగి రూ.17.72 లక్షల కోట్లకు చేరింది.అలాగే లార్సెన్ అండ్ టుబ్రో (ఎల్ అండ్ టీ) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.21,929.12 కోట్లు పెరిగి రూ.5.79 లక్షల కోట్లకు చేరగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) విలువ రూ.16,753.57 కోట్లు పెరిగి రూ.9.55 లక్షల కోట్లకు చేరింది.హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మార్కెట్ విలువ రూ.11,948.72 కోట్లు పెరిగి రూ.12.01 లక్షల కోట్లకు చేరగా, హిందుస్థాన్ యూనిలీవర్ విలువ రూ.6,661.10 కోట్లు పెరిగి రూ.5.16 లక్షల కోట్లకు చేరింది.

ఐసీఐసీఐ బ్యాంక్ మార్కెట్ విలువ రూ.4,724.22 కోట్లు పెరిగి రూ.9.66 లక్షల కోట్లకు చేరుకుంది.అయితే, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) మార్కెట్ విలువ మాత్రం రూ.12,699.49 కోట్లు తగ్గి రూ.7.69 లక్షల కోట్లకు పడిపోయింది.

# బలంగా తెలంగాణ ఆర్థిక పునాది

## తగ్గుతున్న అప్పుల భారం ప్రపంచ బ్యాంకు నివేదిక

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త**

తెలంగాణలో ఆర్థిక స్థిరత్వం ఎంతో మెరుగ్గా ఉందని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్‌పాలసీ(ఎన్ఐపీఎఫ్‌పీ) ప్రపంచ బ్యాంకు నివేదిక తెలిపింది. రుణాలు, హామీలు, ఇతర భారాలు ఆందోళనకరంగా ఉన్నా, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణకు బలమైన ఆర్థిక సామర్థ్యం ఉందని స్పష్టం చేసింది.ప్రపంచ బ్యాంకుతో కలిసి గత ఏడాది అక్టోబరులో జరిపిన 3వ రాష్ట్రాల ఫోరమ్‌చర్చల ఆధారంగా ఎన్ఐపీఎఫ్‌పీ తాజా నివేదికను విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం రాష్ట్రాలు ఆర్థికంగా బలంగా, అభివృద్ధి దృక్పథంతో, ఆర్థికంగా స్థిరత్వంతో ఉంటేనే అనుకున్న లక్ష్యాలను సాధించగలమని స్పష్టం చేసింది. బడ్జెట్‌లో పేర్కొన్న అంచనాల కన్నా మించి తెలంగాణ ప్రభుత్వం అధికంగా అప్పులు చేసిందని పేర్కొంది. అయితే, గత మూడేళ్లుగా ఈ అప్పులు తగ్గిపోతుండటం మంచి పరిణామంగా వ్యాఖ్యానించింది. తెలంగాణను తీవ్ర ఒత్తిడి కలిగిన రాష్ట్రాల క్యాటగిరీలో చేర్చలేమని, కానీ రుణానికి సంబంధించిన ముప్పులు తెలంగాణకు కూడా తీవ్రంగా ఉన్నాయని వివరించింది. తెలంగాణలో సామాజిక దృక్పథంతో బడ్జెట్ వ్యూహాలను రూపొందిస్తున్నారని, మౌలిక సదుపాయాల ఆధారిత అభివృద్ధి వ్యూహాలపై కాకుండా సంక్షేమం,ఆరోగ్యం, విద్య, సామాజికాభివృద్ధిపై దృష్టి సారించారని నివేదిక పేర్కొంది. రెవెన్యూ సమీకరణ,ఆరోగ్యకరమైన ఆర్థిక చర్యల మూలంగా తెలంగాణ స్థూలంగా ఆర్థిక ఆరోగ్య సూచికలో అగ్ర స్థానంలో చేరిందని తెలిపింది. ఇందుకు బలమైన పన్ను వసూళ్లు, ఆదాయాన్ని సేకరించగలిగిన మెరుగైన సామర్థ్యం, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆర్థిక పునాది బలంగా ఉండడం కారణమని విశ్లేషించింది. ఆర్థిక స్థిరత్వం తెలంగాణలో మెరుగ్గా ఉన్నప్పటికీ, బలంగా లేదని తేల్చింది. రాష్ట్రంలో ఆర్థిక ఆర్థిక స్థిరత్వం 61.9 శాతంగా ఉందని వివరించింది. దీంతో తెలంగాణను దిగువన ఉన్న రాష్ట్రాల జాబితాలో కాకుండా మధ్యశ్రేణి రాష్ట్రాల్లో చేర్చవచ్చని పేర్కొంది. తెలంగాణలో కూడా రెవెన్యూ వసూళ్ల కంటే హామీల భారం కూడా అధికంగా ఉందని, ఇది జీఎస్‌డీపీలో 15 శాతం మేరకు ఉంటుందని వెల్లడించింది. అలాగే రాష్ట్ర ఆర్థిక లోటు జీఎస్‌డీపీలో 3.4 శాతంగా ఉందని పేర్కొంది. తెలంగాణకు ఆర్థిక సౌలభ్యం ఎక్కువే అని, ఖర్చును భరించేందుకు అప్పులు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది.


# కిసాన్ క్రెడిట్‌కార్డు రుణాల్లో ఆర్బీఐ మార్పులు

**ముంబయి,జూన్ 21:** దేశంలోని రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం ద్వారా సకాలంలో, ఈజీగా రుణాలు అందించడమే లక్ష్యంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. లోన్ల మంజూరు, రుణాల తిరిగి చెల్లిపుల కాల పరిమితిలో దేశవ్యాప్తంగా ఒకే విధమైన పారదర్శకత తీసుకురావడానికి పంట కాలాల నిర్వచనాన్ని ఆర్‌బీఐ ప్రామాణీకరించింది. కొత్త రూల్స్ 2027, జనవరి 1వ తేదీ నుంచే అమలులోకి వస్తాయని స్పష్టం చేసింది.బ్యాంకుల ఆదాయ గుర్తింపు, ఆస్తుల వర్గీకరణ రూల్స్‌కి అనుగుణంగా పంట కాలాన్ని రిజర్వ్‌బ్యాంక్ నిర్దేశించింది. స్వల్ప కాలిక పంటల కాలాన్ని గరిష్ఠంగా 12 నెలలుగా, దీర్ఘకాలిక పంట కాలాన్ని గరిష్ఠంగా 18 నెలలుగా ఖరారు చేసింది.

వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాలకు ఒక వ్యక్తి తీసుకునే రూ.2 లక్షల లోపు లోన్లకు బ్యాంకులు ఎటువంటి మార్జిన్ మనీ,అదనపు ష్యూరిటీ అడగకూడదు. హామీ లేని లోన్ల పరిమితిలోపు, రైతులు స్వచ్ఛందంగా బంగారం లేదా వెండిని తాకట్టు పెట్టి లోన్ తీసుకుంటే దానిని కొలెటర్ ఫ్రీ రూల్స్ ఉల్లంఘనగా పరిగణించరు. దేశంలోని రైతులకు పెట్టుబడి కష్టాలు తీర్చడం కోసం కేంద్ర ప్రభుత్వం 1998లో ప్రవేశపెట్టిన అద్భుతమైన పథకమే ఈ కిసాన్ క్రెడిట్ కార్డు.రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసేందుకు, సాగు ఖర్చుల కోసం వడ్డీ వ్యాపారుల దగ్గరకు వెళ్లి మోసపోకుండా, బ్యాంకుల ద్వారా చాల తక్కువ వడ్డీకే రుణాలుఅందించడం ఈ కార్డు ఉద్దేశం. సాధారణంగా బ్యాంకులు ఇచ్చే రుణాలతో పోలిస్తే కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా ఇచ్చే రుణాలపై వడ్డీ చాలాతక్కువగా ఉంటుంది. కేసీసీ కింద లభించే రుణాలపై బేసిక్ వడ్డీ రేటు 7 శాతంగా ఉంటుంది. ఒక వేళ రైతు తీసుకున్న లోన్ రూ.3 లక్షల వరకు ఏడాదిలోపు కరెక్ట్ గా తిరిగి చెల్లిస్తే కేంద్ర ప్రభుత్వం అదనంగా 3 శాతం వడ్డీ సబ్సిడీ ఇస్తుంది. అంటే క్రమం తప్పకుండా రుణాలు చెల్లించే రైతులకు కేవలం 4 శాతం వడ్డీకే ఈ రణం లభిస్తుంది. రూ.1.60 లక్షల వరకు ఎలాంటి షురిటీ అవసరం లేదు. కొన్ని బ్యాంకుల్లో దీనిని రూ.3 లక్షల వరకు కూడా పొడిగించారు. ఈ కార్డు కాల పరిమితి 5 సంవత్సరాల వరకు ఉంటుంది, రైతు క్రెడిట్ హిస్టరీ బాగుంటే ప్రతి ఏటా లోన్ లిమిట్ 10 శాతం పెంచుకుంటూ వెళ్తారు.




# వారంలో మూడు కంపెనీల ఐపిఒలు




**ముంబయి,జూన్ 21:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గడంతో పబ్లిక్ ఇష్యూల సందడిషురూ అయింది. మెయిన్ బోర్డు కేటగిరీ నుంచి ఈవారం 3 కంపెనీలు ఐపీఓల ద్వారా నిధులు సమీకరించేందుకు సిద్ధమవుతున్నాయి. వాటర్ వేస్ లీజర్ టూరిజం (కార్డెలియా క్రూయిజెస్),జైపూర్‌కు చెందిన జువెలరీ కంపెనీ అద్వైత్ జువెల్స్, ఐటీ సొల్యూషన్స్ కంపెనీ సీఎస్ఎం టెక్నాలజీస్ కంపెనీలు ఐపీఓకు వస్తున్నాయి. ప్యాకింగ్ సొల్యూషన్స్ అందించే న్యాక్ ప్యాకేజింగ్ వచ్చే వారమే ప్రైస్ బ్యాండ్ నిర్ణయించనున్నాయి. వాటర్ వేస్ లీజర్ టూరిజం కంపెనీ పబ్లిక్ ఇష్యూలో భాగంగా రూ.585 కోట్లు సమీకరించనుంది. ధరల శ్రేణిని రూ.769 నుంచి రూ.808గా నిర్ణయించారు. ఈనెల 23 నుంచి 25 వరకు సబ్‌స్క్రిప్షన్ అందుబాటులో ఉండనుంది. పూర్తిగా షేర్లను ఫ్రెష్ ఇష్యూ ద్వారా జారీ చేయనున్నారు. అద్వైత్ జువెల్స్ కంపెనీ ఐపీఓ ద్వారా రూ.165.16 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈనెల23వ తేదీన సబ్‌స్క్రిప్షన్ మొదలయి 25వ తేదీ ముగుస్తుంది. ధరల శ్రేణిని రూ.130 నుంచి రూ.138గా కంపెనీ నిర్ణయించింది. ఫ్రెష్ ఇష్యూ ద్వారా 1.20 కోట్ల ఈక్విటీ షేర్లను కంపెనీ జారీచేస్తోంది. అప్పులు తీర్చేందుకు, నిర్వహణ ఖర్చులకు ఈ డబ్బులు వినియోగించనుంది. ఐటీ సేవల సంస్థ సీఎస్ఎం టెక్నాలజీస్ రూ.146 కోట్లను ప్రాథమిక మార్కెట్ నుంచి సమీకరించనుంది. ఒక్కో షేరు ధర రూ.107 నుంచి రూ.113గా నిర్ణయించారు. ఈనెల 24వ తేదీ న ఈ సబ్‌స్క్రిప్షన్ మొదలై 27వరకు కొనసాగనుంది. ఇది కూడా పూర్తి ఫ్రెష్ షేర్లను జారీ చేయనుంది. క్విక్ కామర్స్ కంపెనీ జెప్టో ఐపీఓ ద్వారా రూ.10 వేల కోట్లు సమీకరించనుంది. ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్ రూ.13 వేల కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ, రిలయన్స్ జియో సంస్థలు ముసాయిదా పత్రాలను సమర్పించాయి.

# టాటా మోటార్స్‌కు కమర్షియల్ ఈవీల ఆర్డర్




**న్యూఢిల్లీ:** దేశీయ ఆటో మొబైల్ దిగ్గజం టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ వాణిజ్య వాహనాలవిభాగంలో మరో రికార్డు సాధించింది.సరుకు రవాణా, లాజిస్టిక్స్,ప్రయాణికుల రవాణా విభాగాలకు చెందిన వివిధ సంస్థల నుంచి కంపెనీకి 3,400కుపైగా ఎలక్ట్రిక్ కమర్షియల్ వాహనాల ఆర్డర్లు లభించినట్లు ఆదివారం ప్రకటించింది.ఈ ఆర్డర్లలో సుమారు 2,000చిన్న వాణిజ్య వాహనాలతోపాటు పికప్ వాహనాలు,900 ట్రక్కులు, 500 బస్సులు ఉన్నాయి. ఈ వాహనాలను ఈ కామర్స్, లాజిస్టిక్స్,ఎఫ్ఎంసీజీ,వినియోగ వస్తువుల పంపిణీ, నగర అంతర్గత రవాణా సేవలతో పాటు సిమెంట్, ఉక్కు, గనుల పరిశ్రమలు, విమానాశ్రయ కార్యకలాపాల్లో వినియోగించనున్నారు.ఈభారీ ఆర్డర్‌బుక్ ఎలక్ట్రిక్ వాణిజ్య వాహనాలపై వినియోగదారుల విశ్వాసం పెరుగుతున్నట్లు సూచిస్తోందని తెలిపింది.దేశంలో అతిపెద్ద కమర్షియల్ వెహికల్ తయారీ సంస్థ అయిన టాటామోటార్స్,విస్తృత ఎలక్ట్రిక్ వాహనాల శ్రేణితో పాటు ఛార్జింగ్ మౌలిక సదుపాయాలు,ఫైనాన్సింగ్ పరిష్కారాలు, ఫ్లీట్ మేనేజ్‌మెంట్ సేవలు మరియు వాహనాల నిరంతర వినియోగాన్ని నిర్ధారించే కార్యక్రమాల ద్వారా ఈ మార్పుకు మద్దతు అందిస్తున్నట్లు తెలిపింది.గత ఏడాదిలో కంపెనీ ఏస్ ప్రో ఈవీ, ఏస్ ఈవీ, ఇంట్రా ఈవీ వంటి కొత్త మోడళ్లను ప్రవేశపెట్టి సరుకు రవాణా విభాగాన్ని బలోపేతం చేసింది.అల్ట్రా ఈవీ శ్రేణి, ప్రైమా ఈవీ 55టీ ట్రాక్టర్, ప్రైమా ఈవీ 28టీ టిప్పర్ వంటి మధ్యస్థ, భారీ వాణిజ్య వాహనాలను కూడా మార్కెట్లోకి తీసుకొచ్చింది. ప్రయాణికుల రవాణావిభాగంలో స్టార్‌బస్ ఈవీ మరియు అల్ట్రా ఈవీ బస్సులు కంపెనీ పోర్ట్‌ఫోలియోలో ఉన్నాయి. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని మరింత విస్తరించేందుకు టాటా మోటార్స్ 14కు పైగా ఛార్జింగ్ పాయింట్ ఆపరేటర్లతో భాగస్వామ్యం కుదుర్చుకుంది.

# ఆస్ట్రియాకు 22.6టన్నుల కోడిగుడ్ల పొడి ఎగుమతి

**న్యూఢిల్లీ:** ఎగుమతుల్లో ప్రత్యేకించి శుద్ధి చేసిన ఆహార ఉత్పత్తుల ఎగుమతుల రంగంలో కొత్త అధ్యాయానికి భారత్ నాందిపలికింది. దేశ చరిత్రలో తొలిసారిగా ఎండిన కోడిగుడ్ల పొడి (డ్రైడ్ హోల్ ఎగ్‌పౌడర్) వాణిజ్యపరంగా ఆస్ట్రియాకు ఎగుమతి అయ్యింది. ఒడిశాలోని బాలాంగిర్ జిల్లా నుంచి 22.6 మెట్రిక్ టన్నుల సరుకును యూరప్‌కు పంపడం ద్వారా భారత్ మరో కీలక మైలురాయిని అధిగమించింది.

ఒడిశాకు చెందిన ఓవో ఫార్మ్ ప్రైవేట్ లిమిటెడ్ ఉత్పత్తి చేసిన ఈ సరుకును వర్చువల్ విధానంలో అధికారులు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అపెడా చైర్మన్ అభిషేక్ దేవ్, ఒడిశా మత్స్య మరియు పశుసంవర్ధక శాఖ కమిషనర్ కమ్ సెక్రటరీ ప్రేమ్‌చంద్, బాలాంగిర్ కలెక్టర్ గౌరవ్‌శివాజీ ఇసల్వార్ తదితరులు పాల్గొన్నారు. కోడిగుడ్లను పాశ్చరైజేషన్, స్ప్రేడ్రైయింగ్ పద్ధతుల్లో పొడిగా మార్చడం ద్వారా అవి ఎక్కువ కాలం నిల్వ ఉంటాయి. బేకరీ, కాన్ఫెక్షనరీ, నూడుల్స్ వంటి ఆహార తయారీ పరిశ్రమల్లో ఈ పొడికి విశేష డిమాండ్ ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో భారతీయ శుద్ధి చేసిన పౌల్ట్రీ ఉత్పత్తులకు పెరుగుతున్న ఆదరణకు ఈ పరిణామం నిదర్శనంగా నిలుస్తోంది.

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలోని అపెడా ఈ ఎగుమతి ప్రక్రియకు పూర్తి స్థాయి సహకారం అందించింది.

తాజా విజయంతో యూరప్ మార్కెట్‌లో భారతీయ ఉత్పత్తులకు మరింత గుర్తింపు లభించడమే కాకుండా, ఒడిశాలోని వ్యవసాయాధారిత శుద్ధి రంగంలో (ఆగ్రోప్రాసెసింగ్) పెట్టుబడులకు మార్గం సుగమం అవుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14